SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

# గనులు మరియు భూగర్భ శాఖ పై
# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్
# పనితీరు తనిఖీ నివేదిక

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**పరిశ్రమలు మరియు వాణిజ్య (గనులు) శాఖ**

**2025 సంవత్సరంలో 1వ నివేదిక**

**(పనితీరు తనిఖీ నివేదిక-సివిల్)**

# గనులు మరియు భూగర్భ శాఖ పై

# పనితీరు తనిఖీ నివేదిక



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమలు మరియు వాణిజ్య (గనులు) శాఖ

2025 సంవత్సరంలో 1వ నివేదిక

# విషయసూచిక


| విషయం | పేరా | పేజీ |
|---|---|---|
| ముందుమాట | | v |
| కార్య సంగ్రహం | | vii |
| అధ్యాయం I | | |
| పరిచయం | | |
| ఖనిజ వనరుల పరిచయం | 1.1 | 1 |
| ఖనిజ వనరుల పరిపాలన, నిర్వహణ కోసం కార్యాచరణ | 1.2 | 2 |
| గనుల తవ్వకాల ప్రక్రియ | 1.3 | 3 |
| గనుల తవ్వకాలలో పాలు పంచుకొను విభాగాల పాత్ర | 1.4 | 3 |
| సంస్థాగత ఏర్పాటు | 1.5 | 4 |
| రెవెన్యూ రాబడుల సరళి | 1.6 | 5 |
| ఆడిట్ లక్ష్యాలు | 1.7 | 6 |
| ఆడిట్ ప్రమాణాలు | 1.8 | 6 |
| ఆడిట్ పరిధి మరియు విధానం | 1.9 | 6 |
| ప్రజా పద్దుల కమిటీ సిఫార్సులను పాటించడం | 1.10 | 7 |
| ఆడిట్ పరిమితులు | 1.11 | 8 |
| కృతజ్ఞతలు | 1.12 | 8 |
| అధ్యాయం II | | |
| ఖనిజాన్వేషణ మరియు గనుల తవ్వకపు లీజుల మంజూరు | | |
| ఖనిజాల అన్వేషణ | 2.1 | 9 |
| రాష్ట్ర ఖనిజ విధానం రూపకల్పన | 2.1.1 | 10 |
| తప్పు మైనింగ్ వనరులు లేదా నిల్వలతో మైనింగ్ ప్రణాళికల ఆమోదం | 2.1.2 | 11 |
| అన్వేషణ నిధుల వసూలు, చెల్లింపు, వినియోగ ప్రక్రియ | 2.1.3 | 13 |
| మైనింగ్ లీజుల మంజూరు | 2.2 | 15 |
| లీజుల మంజూరు కోసం సమర్థవంతమైన సమాచార నిర్వహణ, యంత్రాంగం లేకపోవడం | 2.2.1 | 16 |
| అస్తిత్వంలో ఉన్న పనిచేయని లీజులు | 2.3 | 19 |
| పనిచేయని లీజులకు సంబంధించిన సమాచారంలో స్థిరత్వం లేకపోవడం | 2.3.1 | 19 |
| పనిచేయని లీజుల రద్దు ప్రక్రియకు అసమగ్రంగా ఉన్న వ్యవస్థ | 2.3.2 | 20 |
| లీజుల పునరుద్ధరణ | 2.4 | 20 |
| పునరుద్ధరణ దరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ చేపట్టడానికి సమర్థవంతమైన యంత్రాంగం, సమాచారం లేకపోవడం | 2.4.1 | 21 |
| అనర్హమైన పెద్ద తరహా ఖనిజాల మైనింగ్ లీజుల కొనసాగింపు | 2.4.2 | 22 |
| లీజు ఒప్పందాలను నమోదు చేయకపోవడం | 2.4.3 | 25 |

| విషయం | పేరా | పేజీ |
|---|---|---|
| అధ్యాయం III | | |
| ఖనిజాల తవ్వకం మరియు అనుబంధ రాబడి | | |
| ఖనిజాల తవ్వకపు వ్యవస్థ, ప్రక్రియ | 3.1 | 28 |
| ఈ-పర్మిట్ వ్యవస్థ అమలు | 3.1.1 | 28 |
| ఈ-పర్మిట్ వ్యవస్థలో లోపాలు | 3.1.2 | 29 |
| సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండకపోవడం | 3.1.3 | 31 |
| ప్రభుత్వ పనుల కోసం ఖనిజాల తవ్వకం | 3.1.4 | 33 |
| ధరను తప్పుగా తీసుకోవడం వల్ల తక్కువగా విధించిన జరిమానా | 3.1.5 | 35 |
| విలువకట్టని డీఎమ్ఎఫ్ మరియు మెరిట్ | 3.1.6 | 36 |
| అనధికార తవ్వకాలపై జరిమానా విధింపు | 3.1.7 | 36 |
| ఇతర ఆదాయ వనరులు | 3.2 | 37 |
| ఖనిజ ఆదాయ మదింపు, డిమాండ్, సేకరణ, బకాయిల రికార్డుల నిర్వహణ | 3.2.1 | 38 |
| తక్కువగా వసూలు చేసిన తప్పనిసరి అద్దె, వడ్డీ | 3.2.2 | 38 |
| పూచీకత్తు ధరావతుల తక్కువ సేకరణ, జప్తు చేయకపోవడం | 3.2.3 | 41 |
| మంజూరు చేయబడిన లీజులకు వార్షిక పరిహారంపై నిర్ణయం | 3.2.4 | 42 |
| అధ్యాయం IV | | |
| అనధికారిక మైనింగ్ కార్యకలాపాలను గుర్తించడం మరియు నివారించడం | | |
| ఖనిజాలు, వాటి లీజుల తనిఖీ | 4.1 | 45 |
| శాఖ ద్వారా తనిఖీల నిర్వహణ | 4.1.1 | 46 |
| జిల్లా మరియు రాష్ట్ర స్థాయి కార్య దళం పనితీరు | 4.1.2 | 46 |
| నియంత్రణ సంస్థల నిర్దేశాలను అమలు చేయకపోవడం | 4.1.3 | 47 |
| సరైన వివరణ లేకుండా జరిమానాల సవరణ | 4.2 | 49 |
| సాంకేతికత ఉపయోగం ద్వారా శాఖ పనితీరును బలోపేతం చేయడం | 4.3 | 50 |
| మానవశక్తి లభ్యత | 4.3.1 | 51 |
| అక్రమ మైనింగ్ కార్యకలాపాల నివారణకు సాంకేతికత ఉపయోగం | 4.3.2 | 51 |
| సందర్భ పరిశీలన | 4.4 | 55 |
| నమూనా మండలాల్లోని లీజుల నుండి సేకరించిన సున్నపురాయి అంచనా | 4.4.1 | 57 |
| అనుబంధాలు | | 61–78 |
| పదకోశం | | 79–80 |

# అనుబంధాలు


| అనుబంధం సంఖ్య | విషయం | సంబంధించిన | |
|---|---|---|---|
| | | పేరా | పేజీ |
| I | యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా సాధ్యమయ్యే ఇతర ఖనిజ నిల్వల పరిశీలన | 2.1.2 | 61 |
| II | గనుల తవ్వకాల ప్రణాళిక ప్రకారం పరిమాణం యొక్క గణనను చూపే పట్టిక | 2.1.2 | 62 |
| III (ఎ) | ఖనిజాన్వేషణ పరిశోధన మరియు ఇన్నోవేషన్ ట్రస్ట్ నిధి యొక్క తక్కువ సేకరణను చూపే పట్టిక | 2.1.3 (ఎ) | 62 |
| III (బి) | ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ నుండి ఖనిజాన్వేషణ పరిశోధన మరియు ఇన్నోవేషన్ ట్రస్ట్‌కు నిధి సేకరించకపోవడాన్ని చూపే పట్టిక | 2.1.3 (బి) | 63 |
| IV | ఖనిజాన్వేషణ పరిశోధన మరియు ఇన్నోవేషన్ ట్రస్ట్ నిధి క్రింద రాబడులు మరియు ఖర్చులను చూపే పట్టిక | 2.1.3 (సి) | 63 |
| V | వివిధ పర్యావరణ అనుమతులకై అనుమతి మంజూరు అధికారాన్ని చూపే పట్టిక | 2.2 | 63 |
| VI (ఎ) | లీజు మంజూరు కోసం ఖనిజ రాయితీ దరఖాస్తుల సమాచారాన్ని చూపే పట్టిక | 2.2.1 (ఎ) | 64 |
| VI (బి) | ఖనిజ రాయితీ దరఖాస్తు యొక్క అపరిష్కృత స్థితిపై సంవత్సరాల వారీగా విశ్లేషణను చూపే పట్టిక | 2.2.1 (ఎ) (i) | 64 |
| VI (సి) | డీడీఎమ్‌జీ మరియు డీఎమ్‌జీ ద్వారా మంజూరు చేసిన అంగీకార లేఖ/పర్యావరణ అనుమతులు జారీ స్థితిని చూపే పట్టిక | 2.2.1 (ఎ) (iv) | 64 |
| VII | పనిచేయని లీజులను రద్దు చేయడంలో నిష్క్రియను చూపే పట్టిక | 2.3.2 | 65 |
| VIII | దరఖాస్తుల పునరుద్ధరణకు సంబంధించిన సమాచారాన్ని చూపే పట్టిక | 2.4.1 (ఎ) | 65 |
| IX | అనర్హమైన లీజులను చూపే పట్టిక | 2.4.2 | 66 |
| X (ఎ) | పెద్ద తరహా ఖనిజ మైనింగ్ లీజుల కోసం నమోదు కాని లీజు పత్రాల వివరాలను చూపే పట్టిక | 2.4.3 | 66 |
| X (బి) | చిన్న తరహా ఖనిజ లీజుల కోసం నమోదు కాని లీజు పత్రాల వివరాలను చూపే పట్టిక | 2.4.3 | 66 |
| XI | సీనరేజి రుసుము మరియు అనుబంధ రాబడి యొక్క తక్కువ విధింపు చూపే పట్టిక | 3.1.2 (బి) | 67 |
| XII (ఎ) | ఎన్ఎమ్ఈటీ సేకరణ చేయలేదని చూపే పట్టిక | 3.1.2 (సి) | 67 |
| XII (బి) | మెరిట్ ఫండ్ సేకరణ చేయలేదని చూపే పట్టిక | 3.1.2 (సి) | 67 |
| XIII (ఎ) | ఐదు హెక్టార్ల కంటే తక్కువ లీజు ప్రాంతానికి పర్యావరణ అనుమతి లేకుండా ఖనిజాల తవ్వకం | 3.1.3 (ఎ) | 68 |
| XIII (బి) | ఐదు హెక్టార్ల కంటే ఎక్కువ లీజు ప్రాంతానికి పర్యావరణ అనుమతి లేకుండా ఖనిజాల తవ్వకం | 3.1.3 (ఎ) | 68 |
| XIV | పర్యావరణ సమ్మతిలో అనుమతించిన పరిమాణానికి మించి ఖనిజాలను తవ్వడం వల్ల రావలసిన ఆదాయాన్ని కోల్పోవడం | 3.1.3 (బి) | 69 |
| XV | డీఎమ్ఎఫ్ మరియు మెరిట్ విధించబడని ప్రభుత్వ పనులను చూపే పట్టిక | 3.1.4 (బి) | 69 |
| XVI (ఎ) | ధరను తప్పుగా తీసుకోవడం వల్ల తక్కువగా విధించిన సీనరేజి రుసుము మరియు జరిమానాని చూపే పట్టిక | 3.1.5 | 70 |
| XVI (బి) | ఎల్ఎస్ఎస్ నల్ల ఖనిజం జరిమానాపై తక్కువ సీనరేజి రుసుము విధింపు కారణంగా డీఎమ్ఎఫ్, మెరిట్ మరియు పరిగణన మొత్తం పై తక్కువ రుసుము విధింపు | 3.1.5 | 70 |
| XVII | డీఎమ్ఎఫ్ మరియు మెరిట్ లను విధించలేదని చూపే పట్టిక | 3.1.6 | 71 |
| XVIII (ఎ) | నిబంధనలను తప్పుగా వర్తింపజేయడం వల్ల సీనరేజి రుసుముపై డీఎమ్ఎఫ్ మరియు మెరిట్ విధించకపోవడం | 3.1.7 (ఎ) | 71 |
| XVIII (బి) | ధర మరియు నిబంధనలను తప్పుగా స్వీకరించడం వల్ల తక్కువ జరిమానా విధింపు | 3.1.7 (బి) | 71 |

| అనుబంధం సంఖ్య | విషయం | సంబంధించిన | |
|---|---|---|---|
| | | పేరా | పేజీ |
| XVIII (సి) | ధర మరియు నిబంధనలను తప్పుగా స్వీకరించడం వలన జరిమానాపై డీఎమ్ఎఫ్ మరియు మెరిట్ తక్కువ విధింపు | 3.1.7 (బి) | 72 |
| XIX | సుద్దగడ్డ (వైట్ షెల్) ను పెద్ద తరహా ఖనిజంగా పరిగణించడం వల్ల ఆదాయ నష్టాన్ని చూపే పట్టిక | 3.2.2 (ఎ) | 72 |
| XX | పెద్ద తరహా ఖనిజానికి సంబంధించి తప్పనిసరి అద్దె తక్కువ విధింపును చూపే పట్టిక | 3.2.2 (బి) | 73 |
| XXI | పూచీకత్తు ధరావతు యొక్క తక్కువ సేకరణను చూపే పట్టిక | 3.2.3 (ఎ) | 73 |
| XXII | పూచీకత్తు ధరావతు జప్తు చేయలేదని చూపే పట్టిక | 3.2.3 (బి) | 73 |
| XXIII | వార్షిక పరిహార రుసుము విధించబడని భూమి విస్తీర్ణాన్ని చూపే పట్టిక | 3.2.4 | 74 |
| XXIV | గనులు మరియు భూగర్భ శాఖ నిర్వహించిన తనిఖీలను చూపే పట్టిక | 4.1.1 | 74 |
| XXV | ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా రద్దు ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా లీజుల కొనసాగింపును చూపే పట్టిక | 4.1.3 (ఎ) | 75 |
| XXVI | డీజీఎమ్ఎస్ లీజులను నిలిపివేయుటకు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి అనుమతుల జారీని చూపే పట్టిక | 4.1.3 (బి) | 75 |
| XXVII | జరిమానా ఉత్తర్వులపై సరైన వివరణ లేకుండా ప్రభుత్వం జారీ చేసిన సవరణ ఉత్తర్వులను చూపే పట్టిక | 4.2 | 76 |
| XXVIII | హెచ్చరికలపై ఏడీఎమ్‌జీ కర్నూలు తీసుకున్న చర్యలు | 4.3.2 (సి) | 76 |
| XXIX (ఎ) | సేకరించిన పరిమాణంలో వైవిధ్యాన్ని చూపే పట్టిక | 4.4.1 (ఎ) | 77 |
| XXIX (బి) | ఐఐఎస్‌సీ బెంగుళూరు లెక్కించిన పరిమాణం ఆధారంగా జరిమానా గణన | 4.4.1 (ఎ) | 78 |

# ముందుమాట

*భారత రాజ్యాంగంలోని 151వ అధికరణం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించే నిమిత్తం 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారిచే ఈ నివేదిక రూపొందించడమైనది.*

*భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారిచే ఈ నివేదికలో 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో 'గనులు మరియు భూగర్భ శాఖ' పై నిర్వహించిన పనితీరు ఆడిట్ ఫలితాలను పొందుపరచడమైనది.*

*ఈ నివేదిక 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో పరీక్ష ఆడిట్‌లో గమనించిన, అలాగే మునుపటి సంవత్సరాలలో గుర్తించబడినా కానీ ఆడిట్ నివేదికలలో భాగం కానివి; 2021-22 తర్వాత కాలానికి సంబంధించిన విషయాలు అవసరమైన చోట చేర్చబడ్డాయి.*

*భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ నిర్వహించబడింది.*

*పనితీరు ఆడిట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పరిశ్రమలు మరియు వాణిజ్య (గనులు) శాఖ అధికారులు మరియు సిబ్బంది అందించిన సహాయ సహకారానికి ఆడిట్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.*

*ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.*

# కార్య సంగ్రహం

ఖనిజాలు అనేవి పరిమితంగా ఉండి పునరుద్ధరించడానికి వీలులేని విలువైన సహజ వనరులు. వినియోగం, దీర్ఘకాలిక జాతీయ లక్ష్యాలు, అంతర్జాతీయ ఆర్థిక స్థితిగతులు వంటి దృక్కోణాలు ద్వారా నిర్దేశించబడతాయి. ఖనిజాలు ముఖ్య ఆదాయ వనరులలో ఒకటిగా ఉండి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వృద్ధికి ప్రధానంగా దోహదపడతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ రకాల శిలలు, పారిశ్రామిక ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది మరియు దీనిని రత్న-గర్భ అని పిలుస్తారు.

రాష్ట్రంలో మైనింగ్ రంగం యొక్క మొత్తం అభివృద్ధి, రాష్ట్ర ఖజానాకు ఖనిజాదాయాన్ని సేకరించడం కోసం పురోభివృద్ధి, నియంత్రణ విధులు రెండింటినీ, గనులు మరియు భూగర్భ శాఖ నిర్వహిస్తుంది. ఖనిజాల ఉత్పత్తిలో నిఘా, పర్యవేక్షణ, ప్రాంతాల సర్వే, సరిహద్దులు, ఖనిజాదాయ సేకరణ, ఖనిజ పరిశోధన, అన్వేషణలు, ఖనిజ సమాచార వ్యాప్తిని శాఖ పర్యవేక్షిస్తుంది.

గనులు మరియు భూగర్భ శాఖ నిర్వాహణ యొక్క పనితీరు ఆడిట్ రాష్ట్రంలో ఖనిజాదాయం, గనుల రంగం యొక్క మొత్తం అభివృద్ధిని లెక్కించడంలో ప్రభావాన్ని అంచనా వేయడానికి నిర్వహించబడింది. అన్వేషణ కార్యకలాపాలకు కేటాయించిన నిధుల వినియోగం, ఖనిజ లీజుల మంజూరు/పునరుద్దరణ కోసం వ్యవస్థలు, విధానాల లభ్యత; ఖనిజాల వెలికితీత ఆమోదించబడిన పరిమితులలో జరిగేటట్లు చూసేందుకు, అనుబంధ ఆదాయాల నిర్వహణకు యంత్రాంగం; అనధికార మైనింగ్ కార్యకలాపాలను నిరోధించడానికి/గుర్తించడానికి వ్యవస్థల లభ్యత వంటివి ఆడిట్ లక్ష్యాలుగా ఉన్నాయి.

ఆడిట్ పరిధిలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ (గనులు), గనులు మరియు భూగర్భ శాఖ సంచాలకులు, మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన నాలుగు జిల్లాల (కృష్ణా, కర్నూలు, కడప మరియు విశాఖపట్నం) ఇతర ఉపవిభాగాలు ఉన్నాయి. భారతీయ ఖనిజ సంస్థ (ఐబీఎమ్), గనుల భద్రతా మహాసంచాలకుల (డీజీఎమ్ఎస్) కార్యాలయం, రాష్ట్ర పర్యావరణ ప్రభావ మూల్యాంకనా సంస్థ (ఎస్ఈఐఏఏ), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలి నుండి అవసరమైన సమాచారాన్ని పొందబడినది. ఎంపిక చేసిన మండలాల్లో (కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్ల మరియు కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట) సున్నపురాయి లీజుల పరిశీలన కోసం బెంగళూరులోని భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్సీ) వారి సలహాలను తీసుకోవడమైనది.

పనితీరు ఆడిట్ యొక్క ప్రధాన ఫలితాలు క్రింద ఇవ్వబడ్డాయి:

## ఎ. ఖనిజాన్వేషణ మరియు గనుల తవ్వకపు లీజుల మంజూరు

మైనింగ్ కార్యకలాపాలు, సుస్థిర మైనింగ్ పద్దతుల కోసం మెరుగైన నిబంధనలతో జాతీయ ఖనిజ విధానానికి అనుగుణంగా రాష్ట్ర ఖనిజ విధానాన్ని (ఎస్ఎమ్పీ) మార్గసూచీని ఇంకా రూపొందించలేదు. రాష్ట్ర ఖనిజ విధానం లేకపోవడం వల్ల రాష్ట్రం ఖనిజ వనరుల లభ్యతను సంపూర్ణంగా గుర్తించి, సమర్ధవంతంగా వినియోగించుకోలేపోతున్నది. ***ఖనిజ సంపదను ఉత్తమంగా వినియోగించుకోవడానికి, సుస్థిరమైన మైనింగ్ కార్యకలాపాలకు/పద్ధతులను నిర్ధారించడానికి మెరుగైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ విధానాన్ని రూపొందించాలని సిఫార్సు చేయబడింది.***

ఐక్యరాజ్యసమితి చేసిన ఖనిజ నిల్వల వర్గీకరణ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోకుండా మైనింగ్ ప్రణాళికలు ఆమోదించడం వల్ల ఖనిజ నిల్వలు పెంచి చూపబడి, మైనింగ్ లీజుల కాలపరిమితి పెంచబడింది. భావి మైనర్లు సమర్పించిన మైనింగ్ ప్రణాళికల పరిశీలన సరిగ్గా జరగకపోవడం, వాటిని ఆమోదించే శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల మైనింగ్ లీజుల కాలపరిమితి ఎక్కువగా అంచనా వేయడానికి దారితీసింది. ***భావి మైనర్లు ఎక్కువగా చూపిన ఖనిజ నిల్వల అంచనాలను నివారించడానికి, రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో సాధికారక అధికారులచే మూల్యాంకనం చేసిన తర్వాత మాత్రమే మైనింగ్ ప్రణాళికలు ఆమోదించబడేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సిఫార్సు చేయడమైనది.***

ఖనిజాన్వేషణా నిధికి సంబంధించి నిర్దేశిత ఆదాయాన్ని పొందలేదు, ఖనిజాన్వేషణకు అందుబాటులో ఉన్న మేరకు నిధులను వినియోగించలేదు. ***సరైన సుంకం విధింపు, వసూలు, సీనరేజి రుసుములో రెండు శాతంను నిర్దేశిత మెరిట్ నిధికి జమ చేయటానికి, జమ చేసిన నిధిని ఖనిజాన్వేషణ కోసం ఉత్తమంగా వినియోగించడానికి సమర్థవంతమైన యంత్రాంగాన్ని రూపొందించాలని సిఫార్సు చేయడమైనది.***

ఖనిజ రాయితీ దరఖాస్తు స్వీకరణ నుండి మైనింగ్ లీజు మంజూరు వరకు ప్రస్తుతం ఉన్న విధానం పారదర్శకంగా లేదు. వచ్చిన దరఖాస్తులు అవసరమైన అనుమతులతో సకాలంలో పరిష్కరింపబడకుండా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వివిధ దశలు/స్థాయిలలో ఆమోదం కోసం నిలిచిపోయాయి. సంబంధిత కీలక రికార్డులు/డేటా కూడా నిర్వహించబడలేదు. ఖనిజ రాయితీ దరఖాస్తులు స్వీకరణ ఆమోదాల డేటా సమన్వయం ఏ స్థాయిలోనూ జరగనందున వివిధ స్థాయిల్లోని ఆమోదాల మధ్య సయోధ్య కొరవడింది. మైనింగ్ లీజు ప్రక్రియను పర్యవేక్షించడానికి, మంజూరులో జాప్యాన్ని తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (జీఓఏపీ) ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర సమన్వయ, సాధికార సంస్థ క్రియాశీలకంగా లేదు. ***లీజు మంజూరులో జాప్యాన్ని నివారించడానికి ఖనిజ రాయితీ దరఖాస్తులను సకాలంలో మంజూరు చేయడం కోసం వివిధ శాఖల పర్యవేక్షణ, సమన్వయం కోసం రాష్ట్ర సమన్వయ, సాధికార సంస్థని క్రియాత్మకం చేయాలని సిఫార్సు చేయడమైనది.***

పనిచేయని లీజుల డేటా నిర్వహణలో స్థిరత్వం లోపించింది. పనిచేయని లీజులపై సత్వర, సకాలంలో చర్యలు ప్రారంభించబడలేదు. పనిచేయని లీజులపై శాఖ నిష్క్రియాత్మక చర్య ఫలితంగా మైనింగ్ లీజులు రాబడి కోసం భావి మైనర్లకు కేటాయించకుండా నిష్క్రియంగా ఉండిపోయాయి. నిర్ణీత సమయంలో లీజులు తిరిగి పునరుద్ధరించని కారణంగా లీజు కాలానికి మించి ఖనిజాల వెలికితీత కోసం మైనర్లు చట్టవిరుద్ధంగా లీజులను కలిగి ఉండటానికి అనుమతించినట్లైంది. అందువల్ల, గనులు మరియు భూగర్భ శాఖ లీజుల పునరుద్ధరణ, పనిచేయని మైనింగ్ లీజుల పర్యవేక్షణ కొరకు సమర్థవంతమైన వ్యవస్థ కలిగి లేదు. ***లీజు కాలానికి మించి అనధికారిక మైనింగ్ కార్యకలాపాలను నివారించడానికి గనులు మరియు భూగర్భ శాఖ సత్వరమే పనిచేయని లీజులను సమీక్షించి, మైనింగ్ ప్రాంతాలను పునఃప్రారంభించాలని, లీజు వ్యవధిలోపు లీజులను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్దేశించాలని సిఫార్సు చేయడమైనది.***

ఖనిజాల కోసం లీజు మంజూరు/పునరుద్ధరణ తేదీ నుండి నిర్ణీత వ్యవధిలోపు లీజు ఒప్పందాలు జరగాలి. అయినప్పటికీ, మైనింగ్ లీజు ఒప్పందాలు జరగలేదు, కొన్ని లీజులు నమోదు చేయబడలేదు. దీని వలన భారతీయ రిజిస్ట్రేషన్, స్టాంప్ చట్టం ప్రకారం ఖజానాకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము ఆదాయాన్ని కోల్పోయింది. ***ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని కోల్పోకుండా ఉండేందుకు అన్ని మైనింగ్ లీజు ఒప్పందాలు జరిగి, స్టాంప్ చట్టం కింద నమోదు చేయబడి ఉండేలా సిఫార్సు చేయడమైనది.***

## బి. ఖనిజాల తవ్వకం మరియు అనుబంధ రాబడి

పర్యావరణ నిరభ్యంతర పత్రం (ఈసీ) లేకుండా లేదా అందులో పేర్కొన్న పరిమాణం కంటే ఎక్కువ తవ్వకాలు జరిపిన ఖనిజాలను చట్టవిరుద్ధమైనవనీ, అక్రమ పరిమాణానికి సంబంధించిన వ్యయాన్ని తిరిగి పొందాలని గౌరవ సుప్రీంకోర్టు పేర్కొంది. గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలను శాఖ పాటించలేదు. లీజుదారులకు పర్యావరణ నిరభ్యంతర పత్రం లేకుండా, అనుమతించిన పరిమాణానికి మించి ఖనిజాలను తవ్వడానికి అనుమతించింది. అక్రమ తవ్వకాలు జరిపిన లీజుదారుల నుంచి పరిమాణంకు తగిన సొమ్మును వసూలు చేయలేదు. ***చట్టవిరుద్ధమైన మైనింగ్‌ను నిరోధించడానికి, గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, ఆమోదించబడిన పరిమితికి మించి ఖనిజాల తవ్వకాలను నిరోధించడానికి సమర్థవంతమైన సాంకేతికతను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సిఫార్సు చేయడమైనది.***

పూర్వపు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పనులకు అవసరమైన ఖనిజాలను ఇంజినీరింగ్ లేదా ఇతర విభాగాలు వెలికి తీయడానికి గనులు మరియు భూగర్భ శాఖ నుండి నిరభ్యంతర పత్రం అవసరం లేకుండా అనుమతించబడింది. ఫలితంగా, తవ్వకాలు జరిపిన ఖనిజాల స్వభావం, పరిమాణం, ఇతర వినియోగదారు శాఖల నుండి పొందవలసిన సీనరేజి రుసుము గురించి శాఖకు తెలియదు. ఇది ఖనిజాల అక్రమ తవ్వకాలకు అవకాశం కల్పించింది. ***అక్రమ తవ్వకాలను నివారించేందుకు, ప్రభుత్వ పనులలో వినియోగించే ఖనిజాలకు నిరభ్యంతర పత్రం లేకుండా తవ్వుకునే వీలున్న మునుపటి ఉత్తర్వులను, వినియోగించే ఖనిజాల ఖచ్చితమైన లెక్కలు చెప్పే విధంగా సవరించాలని సిఫార్సు చేయడమైనది.***

ఖనిజాదాయ అంచనాలు (ఎమ్ఆర్ఏలు), డిమాండ్, వసూలు, బకాయిలు (డీసీబీ) వంటి ముఖ్యమైన రికార్డులు, ఖనిజాల రకాలు, తొలగించబడిన పరిమాణాలు, వసూలు చేసిన రాబడి, బకాయిల్ని భౌతికంగా లేదా ఆన్‌లైన్లో సిద్ధం చేయడం జరగలేదు. తప్పనిసరి అద్దెను పెరిగిన ధరతో వసూలు చేయకపోవడం, పూచీకత్తు ధరావతు స్వల్పంగా వసూలు చేయడం లేదా జప్తు చేయకపోవడం, చిన్న తరహా ఖనిజాలను, పెద్దతరహా ఖనిజాలుగా తప్పుగా వర్గీకరించడం వల్ల శాఖ ఆదాయాన్ని కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ***ఖనిజాదాయ అంచనాలు (ఎమ్ఆర్ఏ), డిమాండ్, వసూలు, బకాయిలు (డీసీబీ), డిమాండ్ నోటీసులను రూపొందించడానికి, చట్ట నిబంధనలలో సూచించిన విధంగా సంబంధిత ఆదాయాలు విధించబడటం, తగిన విధంగా వసూలు చేయడం కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ సిస్టమ్‌లను రూపొందించడం లేదా ఇప్పటికే ఉన్న ఆన్‌లైన్ మినరల్ ఈ-పర్మిట్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ఖజానాకు ఏ విధమైన నష్టం రాకుండా చూడాలని సిఫార్సు చేయడమైనది.***

## సి. అనధికారిక మైనింగ్ కార్యకలాపాలను నివారించడం మరియు గుర్తించడం

ఒక సంవత్సరంలో మైనింగ్ లీజు ప్రాంతాల్లో ఉన్న లోపాలను గుర్తించడానికి అన్ని లీజులను అవసరమైన సంఖ్యలో తనిఖీలు నిర్వహించలేదు. ఖనిజాల అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి సమర్థవంతమైన నిఘా కోసం ఏర్పాటైన జిల్లాస్థాయి కార్య దళం క్రియాశీలకంగా లేదు. రాష్ట్రస్థాయి కార్య దళాన్ని ఏర్పాటు చేయలేదు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి, అక్రమ మైనింగ్ జరిగిన లీజుల రద్దు కోసం ఐబీఎమ్/డీజీఎమ్ఎస్ చేసిన సిఫార్సులపై శాఖ ఎలాంటి చర్య తీసుకోలేదు సరికదా అక్రమ మైనింగ్‌ను అనుమతించింది. ***ఖనిజాల అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టేందుకు సమర్థవంతమైన నిఘా కోసం జిల్లా/రాష్ట్ర స్థాయి కార్య దళాల్ని క్రియాశీలకం చేయడం ద్వారా మైనింగ్ లీజుల తనిఖీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై తక్షణ చర్యగా ఐబీఎమ్/డీజీఎమ్ఎస్ చేసిన సిఫార్సులను సమర్థవంతంగా అమలు చేయాలని సిఫార్సు చేయడమైనది.***

57 శాతం పెద్ద తరహా ఖనిజాల లీజులు, 66 శాతం చిన్న తరహా ఖనిజాల లీజుల కోసం డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డీజీపీఎస్) సర్వే పూర్తి కాలేదు. ఆడిట్ కాలావధిలో నమోదైన వాహనాల్లో, 38 శాతం వాహనాలు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)తో అనుసంధానించబడలేదు. జీపీఎస్‌తో అనుసంధానం లేని వాహనాలకు 40 శాతం పర్మిట్లు జారీ చేయబడ్డాయి. రాష్ట్ర స్థాయిలో అతి తక్కువ సంఖ్యలో క్లోజ్డ్-సర్క్యూట్ (సీసీ) కెమెరాల ఏర్పాటు చేయబడ్డాయి, ఇంకా, అవి క్రియాశీలంగా లేవు. ఇది అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అరికట్టడంలో శాఖ ప్రయత్నాలను స్పష్టంగా ప్రభావితం చేసింది. ***అన్ని మైనింగ్ లీజుల యొక్క డీజీపీఎస్ సర్వే పూర్తిచేయాలని, ప్రభావవంతమైన పర్యవేక్షణ కోసం, అక్రమ మైనింగ్ నిరోధించడం కోసం ఖనిజ రవాణాలో పాల్గొనే అన్ని వాహనాలు నమోదు చేయబడి, జీపీఎస్‌తో అనుసంధానించబడి ఉండాలని, అన్ని నిర్దేశిత ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయబడేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని సిఫార్సు చేయడమైనది.***

ఎంపిక చేసిన రెండు మండలాల్లోని 11 సున్నపురాయి లీజుల నిదర్శనాధ్యయనంలో, సాంకేతిక సలహాదారు ఐఐఎస్‌సీ లెక్కించిన తవ్విన ఖనిజ పరిమాణం, శాఖ వద్ద నమోదైన తవ్విన ఖనిజ పరిమాణంతో (15 నుండి 91 శాతం) వ్యత్యాసముంది. ఐదు లీజులకు సంబంధించి, శాఖ వద్ద నమోదైన తవ్విన ఖనిజ పరిమాణం, ఐఐఎస్‌సీ అంచనా వేసిన పరిమాణం కంటే ఎక్కువగా ఉంది. మిగిలిన ఆరు కేసుల్లో, ఐఐఎస్‌సీ అంచనా వేసిన పరిమాణం కంటే శాఖ వద్ద నమోదైన తవ్విన ఖనిజ పరిమాణం తక్కువగా ఉంది. అందువల్ల, అనుమతించిన దానికంటే ఆరు కేసుల్లో ఖనిజాల అదనపు వెలికితీత, వాస్తవానికి సేకరించిన దానికంటే అదనంగా ఖనిజాల నమోదు కూడా ఉంది. అధ్యయన ప్రాంతాలంతటా ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ఉన్న పెద్ద మొత్తంలో తవ్విన గని వ్యర్థ రాశుల్ని ఐఐఎస్‌సీ గుర్తించింది. చాలా గనులలో పర్యావరణ నిర్వహణ లేదనీ, అటవీకరణ కార్యకలాపాలు పేలవంగా ఉన్నట్లు గమనించబడింది. ***వెలికితీసిన ఖనిజాల వాస్తవ పరిమాణాన్ని అంచనా వేయడానికి, ఏ రకమైన అక్రమ మైనింగ్ కార్యకలాపాలనైనా గుర్తించడం కోసం, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా ప్రోత్సహించాలని సిఫార్సు చేయడమైనది.***

# అధ్యాయం I

## పరిచయం

పేజీలు 1 – 8



# అధ్యాయం I

## పరిచయం

### 1.1 ఖనిజ వనరుల పరిచయం

ఖనిజాలను స్థూలంగా పెద్ద తరహా మరియు చిన్న తరహా అనే రెండు వర్గాలుగా వర్గీకరించారు. చిన్న తరహా ఖనిజాలు అంటే[1] కట్టుబడి రాయి, కంకర, సాధారణ మట్టి, నిర్ణీత అవసరాలకు ఉపయోగించే ఇసుక కాకుండా సాధారణ ఇసుక మరియు కేంద్ర ప్రభుత్వం తమ అధికారిక పత్రికలో ప్రకటన ద్వారా చిన్న తరహా ఖనిజంగా ప్రకటించే ఇతర ఖనిజాలు, చిన్న తరహా ఖనిజాలు మినహా మిగిలినవి పెద్ద తరహా ఖనిజాలలో అన్ని ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సున్నపురాయి, ఇనుప ఖనిజం, ఇల్మనైట్ వంటి పెద్ద తరహా ఖనిజాలు, గ్రానైట్, కంకర, బరైటీస్ వంటి చిన్న తరహా ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్రం యొక్క వైవిధ్యభరితమైన భూభాగం వివిధ ఖనిజ ఆధారిత పరిశ్రమలకు అనువైన అనేక రకాల ఖనిజాలను కలిగి ఉంది. రాష్ట్రం 48 ఖనిజాలకు నిధిగా ఉంటూ, మరింత ప్రత్యేకంగా బంగారం, వజ్రం, బాక్సైట్, సముద్రపు ఇసుక, సున్నపురాయి, బొగ్గు, డోలమైట్, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్, ఇనుప ఖనిజం, గ్రానైట్ మరియు వివిధ భవన నిర్మాణ ఖనిజాలు మొదలైన వాటిని కలిగి ఉంది. రాష్ట్రంలోని ముఖ్యమైన ఖనిజాలను వాటి భౌగోళిక ప్రాంతాల వారీగా **చిత్రం.1లో** వివరించడమైనది.

చిత్రం 1: ఆంధ్రప్రదేశ్ ఖనిజ పటం




*మూలం: ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల వారి ఖనిజ నిక్షేపాల లభ్యత శాఖ వెబ్ సైట్ నుండి తీసుకోబడ్డాయి*

ఆంధ్రప్రదేశ్ వివిధ రకాలైన ఖనిజాలతో చాలా సమృద్ధిగా ఉంది. దేశం మొత్తంతో పోల్చినప్పుడు రాష్ట్రంలో (2021 మార్చి 31 నాటికి) అందుబాటులో ఉన్న ముఖ్యమైన చిన్న తరహా మరియు పెద్ద తరహా ఖనిజాల అంచనా పరిమాణం **పట్టిక** 1.1లో వివరించడమైనది.

[1] గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ ) చట్టం, 1957లోని సెక్షన్ 3 (ఈ)లో నిర్వచించబడింది

**పటం 1.1: ఆంధ్రప్రదేశ్ ఖనిజ ఆకృతి**

(*పరిమాణం మిలియన్ టన్నులలో*)

| క్రమ సంఖ్య | ఖనిజ రకం | ఖనిజం | భారతదేశంలో అంచనా వేయబడిన పరిమాణం | ఆంధ్రప్రదేశ్ లో అంచనా పరిమాణం | ఆంధ్రప్రదేశ్ వాటా (శాతంలో) |
|---|---|---|---|---|---|
| 1. | **చిన్న తరహా** | కంకర రాయి★ | 981.11 | 181.44 | 18.49 |
| 2. | | బరైటీస్ | 49.47 | 42.60 | 86.11 |
| 3. | | డోలమైట్ | 2,393.15 | 38.96 | 1.63 |
| 4. | **పెద్ద తరహా** | సున్నపురాయి | 87,388.75 | 831.23 | 0.95 |
| 5. | | ఇనుప ధాతువు | 6,835.70 | 22.11 | 0.32 |
| 6. | | మాంగనీస్ | 112.49 | 2.41 | 2.14 |

***మూలం**: 2020-2021 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గనులు & భూగర్భ శాఖ, సహజ వనరుల ఖాతాల (ఎన్ఆర్ఏ) సంకలనం చేయుట కొరకు సమర్పించిన సమాచారం ప్రకారం.*

***గమనిక**: 2021-22 సంవత్సరానికి సంబంధించిన ఎన్ఆర్ఏ నివేదిక ఇంకా ప్రచురించాల్సి ఉంది.*క్యూబిక్ మీటర్లలో పరిమాణం*

సున్నపురాయి పరిమాణం పరంగా, సహజ వనరుల ఖాతా సంకలనం కోసం గనులు మరియు భూగర్భ శాఖ సమర్పించిన సమాచారం, ఇంకా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారు ప్రచురించిన ఇండియన్ మినరల్స్ ఇయర్ బుక్ (ఎమ్‌వైబీ) 2022 లోని సమాచారం (2020 మార్చి నాటికి) మధ్య భారీ వ్యత్యాసం ఉంది. ఎమ్‌వైబీ 2022 ప్రకారం దేశంలోనూ, ఇంకా ఆంధ్రప్రదేశ్‌లోనూ సున్నపురాయి పరిమాణం వరుసగా 2,27,589.26 మిలియన్ టన్నులుగా మరియు 29,838.82 మిలియన్ టన్నులు ఉంది. సున్నపురాయి లభ్యత సమాచారంలోని వ్యత్యాసాన్ని పరిశోధించి, సరిచూడవలసిన అవసరం ఉంది.

ఇంకా, ప్రజా పరిధిలో అందుబాటులో ఉన్న రాష్ట్ర నిల్వల ఖనిజ పటం చివరిగా 2014లో నవీనీకరించడమైనది. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు అన్వేషణ మరియు మైనింగ్ కార్యకలాపాల ప్రణాళికా సమర్థత గురించి ఆందోళనలను పెంచుతుంది.

## 1.2 ఖనిజ వనరుల పరిపాలన, నిర్వహణ కోసం కార్యాచరణ

ఖనిజాల వెలికితీతను సూచించడానికి 'గనుల తవ్వకం' అనే పదాన్ని విస్తృతార్థంగా ఉపయోగిస్తారు. అదే విధంగా చిన్న తరహా ఖనిజాల కోసం 'క్వారీ' అనే పదం ప్రత్యేకంగా వెలికితీతను సూచించడానికి ఉపయోగిస్తారు. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లోని కేంద్ర, రాష్ట్ర జాబితా[2]ల కింద చేర్చబడిన అంశాల పరంగా ఖనిజ వనరుల నిర్వహణ అనేది భారత ప్రభుత్వం (జీఓఐ) మరియు రాష్ట్ర ప్రభుత్వం రెండింటి బాధ్యతగా ఉంది. తత్ఫలితంగా, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957 (ఎమ్ఎమ్‌డీఆర్ చట్టం) రూపొందించబడింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం అప్పగించబడిన (ఎమ్ఎమ్‌డీఆర్ చట్టం 1957లోని సెక్షన్ 15(1)) చిన్న తరహా ఖనిజాలు మినహా అన్ని ఖనిజాల కోసం ఖనిజాభివృద్ధిని నియంత్రించే అధికారాన్ని (గనులు, ఖనిజాల అభివృద్ధి మరియు నియంత్రణ చట్టంలోని సెక్షన్ 2) కేంద్రానికి ఇస్తుంది.

ఎమ్ఎమ్‌డీఆర్ చట్టం పెట్రోలియం మరియు సహజ వాయువు కాకుండా ఇతర అన్ని గనులపై నియంత్రణ, ఖనిజాల అభివృద్ధి కోసం చట్టపరమైన ఆకృతిని నిర్దేశిస్తుంది. ఈ చట్టాన్ని 2015లో ఒక అత్యవసరాదేశం (ఆర్డినెన్స్) ద్వారా భారత ప్రభుత్వం సవరించింది (2015 జనవరి). తదనంతరం, వివిధ చట్టాలు మరియు జాతీయ ఖనిజ విధానం, 2017కు అనుగుణంగా, ఖనిజ సంరక్షణ మరియు అభివృద్ధి (ఎమ్‌సీడీఆర్) నియమాలు, 2015, ఖనిజ (వేలం) నియమాలు, 2016, ఖనిజ రాయితీ నియమాలు, 2016 మొదలైనవి రూపొందించబడ్డాయి.

ఎమ్ఎమ్‌డీఆర్ 2015 సవరణ ఆదేశం (ఆర్డినెన్స్), ఈ క్రింది ముఖ్యమైన కార్యక్రమాలను తీసుకువచ్చింది:

- పెద్ద తరహా ఖనిజాల ఖనిజ రాయితీలను పారదర్శకత కోసం వేలం[3] ద్వారా మాత్రమే మంజూరు చేయాలి.

---

2 కేంద్ర జాబితా క్రమ సంఖ్య 54, రాష్ట్ర జాబితా క్రమ సంఖ్య 23

3 గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2015 సెక్షన్ 10 బీ మరియు 11

- గనుల తవ్వకపు కార్యాకలాపాల ద్వారా వచ్చిన చందాను ఉపయోగించడం ద్వారా గనుల తవ్వకం ప్రభావిత ప్రాంతాల సంక్షేమం కోసం జిల్లా ఖనిజ నిధి[4] (డీఎమ్ఎఫ్) ఏర్పాటు చేయాలి.
- దేశంలో ప్రాంతీయ, విస్తృత ఖనిజాన్వేషణ కోసం జాతీయ ఖనిజాన్వేషణ సంస్థ[5] (ఎన్ఎమ్ఈటీ)ను ఏర్పాటు చేయాలి.

ఎమ్ఎమ్డీఆర్ చట్టం, 1957లోని నిబంధనల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా, ఎప్పటికప్పుడు సవరించబడిన ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ (ఏపీఎమ్ఎమ్సీ) నియమాలు, 1966ని తయారు చేసింది.

## 1.3 గనుల తవ్వకాల ప్రక్రియ

ఖనిజాల తవ్వకం అనేది ఖనిజ నిక్షేపాన్ని గుర్తించడం నుంచి గనుల తవ్వకపు ప్రదేశం యొక్క పునరుద్ధరణ వరకూ గల పూర్తి ప్రక్రియను కలిగి ఉంటుంది. దిగువ వివరించిన విధంగా గనుల తవ్వకపు ప్రక్రియ విస్తృతంగా నాలుగు వర్గాలుగా విభజించబడింది:

| | |
|---|---|
| **అన్వేషణ**<br>*శోధించటాన్ని/గుర్తించడాన్ని అవసరమైన ఖనిజ నిక్షేపాన్ని ప్రాస్పెక్టింగ్ అంటారు. గుర్తింపు తర్వాత, నిక్షేపం యొక్క నాణ్యత, పరిధి, కూర్పు, స్థానం మరియు ఆర్థిక విలువను అంచనా వేయడానికి అన్వేషణ కార్యకలాపాలు ప్రారంభించబడతాయి.* | **అభివృద్ధి**<br>*వెలికితీత కోసం ఖనిజ నిక్షేపాన్ని చేరుకునే ప్రవేశ సౌలభ్యాన్ని సిద్ధం చేసే చర్య, ఇందులో గనుల తవ్వకం కోసం భూ, పర్యావరణ అనుమతులు, తవ్వకపు ప్రణాళిక[6], తవ్వకపు కార్యక్రమాలకు సమ్మతి కోసం వివిధ శాఖల అనుమతులుంటాయి.* |
| **మూసివేత లేదా పునరుద్ధరణ**<br>*ఇది ప్రజారోగ్యం మరియు భద్రతను పరిరక్షించడానికి, ప్రతికూల సామాజిక-ఆర్థిక ప్రభావాలను తగ్గించడానికి పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి గని ప్రదేశం పై ఉత్పాదక మరియు సుస్థిర వినియోగాన్ని అనుమతిస్తుంది. మైనింగ్ ప్రణాళిక ఆమోదం సమయంలో గని మూసివేత ప్రణాళిక (ప్రగతిశీల, వివరిగా) షరతుగా సమర్పించబడుతుంది.* | **సంగ్రహణ**<br>*భూమి యొక్క ఉపరితలం క్రింద నుండి ఖనిజ నిక్షేపాలను తవ్వి తీసే చర్య. సమాజంలో ఎక్కువ మందికి ఉపయోగపడేలా వెలికితీత ప్రక్రియ జాగరూకతతో, సమర్థవంతంగా ఉండాలి.* |

## 1.4 గనుల తవ్వకాలలో పాలు పంచుకొను విభాగాల పాత్ర

రాష్ట్ర ఖజానాకు ఖనిజాదాయాన్ని సంపాదించడమేగాక గనుల తవ్వకపు రంగాన్ని ప్రోత్సాహించి, నియంత్రించడం ద్వారా మొత్తంగా గనుల రంగాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను గనులు మరియు భూగర్భ శాఖకు అప్పగించబడింది. గనులు మరియు భూగర్భ సంచాలకులు చిన్న తరహా ఖనిజాల తవ్వకపు ప్రణాళికల ఆమోదం, ఖనిజాల ఉత్పత్తిపై నిఘా మరియు పర్యవేక్షణ, ప్రాంతాల సర్వే మరియు సరిహద్దుల గుర్తింపు, ఖనిజాదాయ వసూలు, ఖనిజ శోధన, అన్వేషణలు మరియు ఖనిజ సమాచార ప్రచురణను పర్యవేక్షిస్తుంది.

---

[4] గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2015 సెక్షన్ 9 (బి)

[5] గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2015 సెక్షన్ 9 (సి)

[6] గనుల తవ్వకపు ప్రణాళిక అనేది లీజుదారుని ప్రాంతం యొక్క ప్రణాళిక. ఇది ఖనిజం యొక్క స్వభావం మరియు పరిధి, గనుల తవ్వకపు కార్యకలాపాల కోసం స్థానం లేదా స్థానాలు, ఖనిజ వనరులు మరియు నిల్వలతో సహా ప్రాంతం యొక్క భూగర్భ శాఖ వివరాలు, ప్రతిపాదిత అన్వేషణ కార్యక్రమం యొక్క వివరాలు, తవ్వకాల పద్ధతి, వ్యర్థాలు మరియు ఖనిజాల తిరస్కరణల నిర్వహణ, ఖనిజాల వినియోగం మరియు ఖనిజాల శుద్ధీకరణ, ఐదేళ్లపాటు వార్షిక గనుల యొక్క తాత్కాలిక ప్రణాళిక మొదలైనవి.

రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికార పరిధిని బట్టి మైనింగ్ కార్యాకలాపాలకు ఉద్దేశించిన భూమి లీజుల కోసం నిరభ్యంతర పత్రాన్ని[7] (ఎన్ఓసీ) జారీ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) గనుల స్థాపన (సీఎఫ్ఈ) మరియు ఆపరేషన్ (సీఎఫ్ఓ) కోసం సమ్మతి జారీ చేస్తుంది. చిన్న తరహా ఖనిజాల మైనింగ్ లీజుకు రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధికారి (ఎస్ఈఐఏఏ)కి, ఇంకా పెద్ద తరహా ఖనిజాల కోసం కేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు పర్యావరణ సమ్మతిని మంజూరు చేసే అధికారం ఉంది. పెద్ద తరహా ఖనిజాల మైనింగ్ ప్రణాళికను ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబీఎమ్) ఆమోదిస్తుంది.

## 1.5 సంస్థాగత ఏర్పాటు

గనులు మరియు భూగర్భ శాఖ యొక్క సంస్థాగత ఏర్పాటు **పటం** 1.1లో చూపబడింది.

**పటం 1.1: గనులు మరియు భూగర్భ శాఖ యొక్క సంస్థాగత నిర్మాణం**




*మూలం: శాఖ అంతర్జాలం ప్రకారం*

ప్రభుత్వ స్థాయిలో, ప్రధాన కార్యదర్శి శాఖకు అధిపతిగా ఉంటారు మరియు కార్యాలయ స్థాయిలో సంచాలకులు, గనులు మరియు భూగర్భ శాఖ (డీఎమ్జీ), సంబంధిత మైనింగ్ చట్టాలు మరియు నియమాల నిర్వహణ మరియు అమలుకు బాధ్యత వహిస్తారు.

జిల్లా స్థాయిలో, గనులు మరియు భూగర్భ శాఖ ఉప సంచాలకులు (డీడీఎమ్జీ) జిల్లా పరిపాలానాధికారిగా మరియు జిల్లా ఖనిజ నిధి (డీఎమ్ఎఫ్)కి మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. డీడీఎమ్జీ గనుల తవ్వకాల ప్రణాళికను ఆమోదిస్తుంది మరియు చిన్న తరహా ఖనిజ రాయితీ దరఖాస్తుల[8] ప్రక్రియలను నిర్వహిస్తుంది. ఇంకా, జిల్లా పరిధిలోకి వచ్చే లీజుల ఖనిజదాయ అంచనాల ఆమోద అధికారం కలిగి ఉంటుంది.

గనులు మరియు భూగర్భ శాఖ సహాయక సంచాలకులు (ఏడీఎమ్జీ) కార్యాలయానికి అధిపతిగా ఉంటారు. గనుల తవ్వకం/క్వారీ లీజు దరఖాస్తుల ప్రతిపాదనల సమర్పణ, గనుల తవ్వకపు లీజుల కోసం దరఖాస్తు చేసిన ప్రాంతాల తనిఖీ మరియు ఖనిజ ఆధారిత పరిశ్రమల తనిఖీ చేస్తారు. స్మగ్లింగ్ మరియు అక్రమ మైనింగ్ మరియు ఖనిజాల అక్రమ రవాణా నిరోధించడం ఏడీఎమ్జీ యొక్క బాధ్యతలలో ఒకటి. అంచనాలను ఖరారు చేయడం, ఖనిజ ఆదాయ (రాయల్టీలు, సీనరేజి రుసుము మొదలైనవి) మరియు ఇతర డిమాండ్‌లు వసూలు చేయడం, బకాయిల సేకరణను కొనసాగించడం వంటి ఇతర బాధ్యతలు కలిగి ఉన్నారు.

7 జీఓఎమ్ఎస్ నెం.163, పరిశ్రమలు & వాణిజ్య (గనులు-II) శాఖ, తేదీ 16.11.2017

8 జిల్లా పరిధిలో గ్రానైట్, పాలరాయి, సాధారణ ఇసుక మరియు మినరల్ డీలర్ లైసెన్స్‌లు మినహా

సహాయ సంచాలకులు (ఏడీ) విజిలెన్స్, గనులు మరియు భూగర్భ శాఖ ఉప సంచాలకుల (జేడీఎమ్‌జీ) పర్యవేక్షణలో పని చేస్తూ, రెండు లేదా మూడు జిల్లాల అధికార పరిధిని కలిగి ఉన్న ప్రాంతీయ విజిలెన్స్/నిఘా బృందానికి అధిపతిగా వ్యవహరిస్తారు. ఏడీ (విజిలెన్స్) అక్రమ మైనింగ్ ప్రాంతాలను తనిఖీ చేస్తారు. ఖనిజాల రవాణా రాకపోకల తనిఖీ సమయంలో వాహనాలను స్వాధీనం చేసుకుంటారు.

## 1.6 రెవెన్యూ రాబడుల సరళి

2017-22 మధ్య కాలంలో గనులు మరియు భూగర్భ శాఖ ప్రకారం "ప్రధాన పద్దు - 0853 నాన్-ఫెర్రస్ మైనింగ్ మరియు మెటలర్జికల్ పరిశ్రమలు" క్రింద ఖనిజాదాయం యొక్క బడ్జెట్ అంచనాలు మరియు వాస్తవ రాబడులు **పట్టిక 1.2**లో చూపబడ్డాయి.

**పట్టిక 1.2: గనులు మరియు భూగర్భ శాఖ ప్రకారం బడ్జెట్ అంచనాలు, వాస్తవ రెవెన్యూ రాబడులు మరియు రాబడుల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | బడ్జెట్ అంచనా | రాష్ట్ర ఆర్థిక ఖాతాల ప్రకారం వాస్తవ రెవెన్యూ రాబడి | వ్యత్యాసం | తగ్గుదల శాతం | శాఖ వారీగా రెవెన్యూ రాబడి | శాఖ మరియు రాష్ట్ర ఆర్థిక ఖాతా ప్రకారం రాబడుల వ్యత్యాసం |
|---|---|---|---|---|---|---|
| | (ఎ) | (బి) | (సి)=(ఎ)-(బి) | (డి)=(సి)/(ఎ)X100 | (ఈ) | (ఎఫ్)=(ఈ)-(బి) |
| 2017-18 | 2,200.00 | 2,156.36 | 43.64 | 2 | 2,147.48 | (-)8.88 |
| 2018-19 | 2,500.00 | 2,210.53 | 289.47 | 12 | 2,463.48 | 252.95 |
| 2019-20 | 3,950.00 | 1,897.12 | 2,052.88 | 52 | 2,072.07 | 174.95 |
| 2020-21 | 3,550.00 | 2,256.36 | 1,293.64 | 36 | 2,029.84 | (-)226.52 |
| 2021-22 | 3,550.00 | 2,983.00 | 567.00 | 16 | 2,764.23 | (-)218.77 |
| మొత్తం | **15,750.00** | **11,503.37** | **4,246.63** | | **11,477.10** | **(-)26.27** |

*మూలం: శాఖ మరియు రాష్ట్ర ఆర్థిక ఖాతా ద్వారా అందించబడిన వివరాలు*

బడ్జెట్ అంచనాలకన్నా వసూలైన రాబడి రెండు నుండి 52 శాతం మధ్య గణనీయమైన తగ్గుదలలో ఉంది. రాబడి 2017-18లో ₹2,156.36 కోట్ల నుండి 2021-22లో ₹2,983.00 కోట్లకు పెరిగినప్పటికీ, 2019-20లో అంచనా వేసిన బడ్జెట్‌తో పోల్చినప్పుడు రాబడి యొక్క వసూలు చాలా తక్కువగా ఉంది.

ఇంకా, గనులు మరియు భూగర్భ శాఖ అందించిన సమాచారం ప్రకారం, 2017-22 మధ్య కాలానికి పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజాల కింద వచ్చిన వాస్తవ రాబడి **పటం 1.2**లో చూపడమైనది.

**పటం 1.2: పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజ రాబడులు**

**(₹ కోట్లలో)**




*మూలం: శాఖ అందించిన వివరాలు*

2018-19 తో పోలిస్తే 2019-22 మధ్య కాలంలో ఖనిజాదాయం భారీగా తగ్గగా పెద్ద తరహా ఖనిజాలతో పోల్చినప్పుడు చిన్న తరహా ఖనిజాల నుండి వచ్చే ఆదాయం పెరుగుతున్న సరళిలో ఉంది. ఎందుకంటే సున్నపురాయికి ప్రధాన వినియోగదారులైన సిమెంట్ పరిశ్రమలలో మందగమనం ఉన్నందున, ప్రపంచ మహమ్మారి (గ్లోబల్ పాండమిక్) వల్ల

కార్యకలాపాలు మందగించడం దీనికి కారణం. అందువల్ల, సున్నపురాయిని తక్కువగా వినియోగించడం పెద్ద తరహా ఖనిజాల కింద ఆదాయం తగ్గడానికి ఒక కారణం.

## 1.7 ఆడిట్ లక్ష్యాలు

ఈ క్రింది వాటిని అంచనా వేయడానికి పనితీరు ఆడిట్ నిర్వహించబడింది:

- అన్వేషణ కార్యాకలాపాలకు ఉద్దేశించిన నిధుల వినియోగం మరియు ఖనిజ లీజుల మంజూరు/పునరుద్ధరణ కోసం సమర్థవంతమైన వ్యవస్థలు, విధానాలు అమలులో ఉన్నాయా?
- ఖనిజాల వెలికితీత ఆమోదించబడిన పరిమితుల్లోనే ఉందని నిర్ధారించడానికి, సంబంధిత రాబడిని సరిగ్గా అంచనా వేయడం, సేకరించడం మరియు జమ చేయడం కోసం సమర్థవంతమైన యంత్రాంగాలు అమలులో ఉన్నాయా?
- అనధికార మైనింగ్ కార్యకలాపాలను నిరోధించడానికి, గుర్తించడానికి సమర్థవంతమైన యంత్రాంగాలు అమలులో ఉన్నాయా, వాటిని తగ్గించడానికి శాఖకు ఇవ్వబడిన అధికారాలు సమర్థవంతంగా అమలు చేయబడ్డాయా?

## 1.8 ఆడిట్ ప్రమాణాలు

పనితీరు ఆడిట్ క్రింది చట్టాలు/నిబంధనల నుండి ఆడిట్ ప్రమాణాలను రూపొందించింది:

- కాలానుగుణంగా సవరించబడిన గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957;
- ఖనిజాలు (అణు మరియు హైడ్రోకార్బన్స్ శక్తి ఖనిజాలు కాకుండా) రాయితీ నియమాలు, 1960 మరియు 2016;
- కాలానుగుణంగా సవరించబడిన ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ నియమాలు, 1966;
- పర్యావరణ ప్రభావ అంచనా అధికారిక ప్రకటన, 2006;
- ఆంధ్రప్రదేశ్ జిల్లా ఖనిజ నిధి, నియమాలు, 2016; ఖనిజ (వేలం) నియమాలు, 2015; ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ వేలం (ఏపీఎమ్ఎమ్ఏ), నియమాలు 2022;
- ఖనిజ పరిరక్షణ మరియు అభివృద్ధి నియమాలు, 1988 మరియు 2017;
- గ్రానైట్ పరిరక్షణ మరియు అభివృద్ధి నియమాలు, 1999;
- గనులు మరియు భూగర్భ శాఖ మాన్యువల్, ఆంధ్రప్రదేశ్, 1983;
- జాతీయ ఖనిజాన్వేషణ సంరక్షక సంస్థ నియమాలు, 2015;
- ఖనిజాన్వేషణ పరిశోధన మరియు ఆవిష్కరణ సంరక్షక సంస్థ, నియమాలు 2016;
- జాతీయ ఖనిజ విధానం, 2019;
- ఖనిజ (రుజువు మరియు విషయం) నియమాలు, 2015;
- లోహ యుక్త గనుల నిబంధనలు, 1961;
- ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వం జారీ చేసిన ఆజ్ఞలు/ప్రకటనలు మరియు వివిధ తీర్పులు;
- గనుల తనిఖీ కోసం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబీఎమ్) మాన్యువల్ 2017, ఐబీఎమ్ జారీ చేసిన అక్రమ మైనింగ్‌పై నివేదికలు;
- ఐక్యరాజ్యసమితి పనితీరు వర్గీకరణ ఆకృతి మార్గదర్శకాలు,2009;

## 1.9 ఆడిట్ పరిధి మరియు విధానం

2017-18 నుండి 2021-22 వరకు పైన పేర్కొన్న లక్ష్యాలపై దృష్టి పెట్టి 2022 జూన్ నుండి 2023 జనవరి వరకు పనితీరు తనిఖీ నిర్వహించబడింది.

ఎక్కువ సంఖ్యలో సున్నపురాయి లీజులు ఉన్న ప్రాంతాలు మరియు డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డీజీపీఎస్)[9] సర్వేను పూర్తి చేయడం ఆధారంగా 13 జిల్లాలలో[10] (డీడీఎమ్‌జీలు) రెండు (కృష్ణా మరియు కర్నూలు) ఎంపిక చేయబడ్డాయి. యాదృచ్ఛిక నమూనా పద్ధతిని ఉపయోగించి మరో రెండు జిల్లాలు (కడప మరియు విశాఖపట్నం) ఎంపిక చేయబడ్డాయి. మొత్తంగా, ప్రస్తుత ఆడిట్ సమయంలో 13 డీడీఎమ్‌జీలలో నాలుగు[11] మరియు 22 ఏడీఎమ్‌జీలలో ఎనిమిది[12] తనిఖీ చేయబడ్డాయి. 2017-22లో పెద్ద తరహా ఖనిజాల కింద ₹1,868.22 కోట్ల మొత్తం ఆదాయంలో సున్నపురాయి ₹1,780.88 కోట్ల (95 శాతం) అత్యధిక ఆదాయాన్ని అందించిన కారణంగా ఇది వివరణాత్మక పరిశీలన కోసం ఎంపిక చేయబడింది. ఇంకా, ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (గనులు), సంచాలకులు, గనులు, భూగర్భ శాఖ మరియు గనుల తవ్వకపు కార్యకలాపాలకు సంబంధించిన ఇతర సంస్థలు అనగా, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబీఎమ్), గనుల భద్రత సంచాలకుల (డీజీఎమ్ఎస్) కార్యాలయం, రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధికారి (ఎస్ఈఐఏఏ) మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) కూడా కవర్ చేయబడ్డాయి.

గనుల తవ్వకపు కార్యకలాపాలను పర్యవేక్షించడానికి మరియు చట్టాలకు అనుగుణంగా సమీక్షించడానికి గనుల తవ్వకపు లీజులకు సంబంధించిన రికార్డులు/ఫైళ్లను ఆడిట్ పరిశీలించింది. గనుల తవ్వకపు అనుమతుల కార్యాకలాపాలలో నిమగ్నమైన సంస్థలను కూడా సందర్శించి వారి నుండి సమాచారాన్ని పొంది అవసరమైన చోట ఆ సమాచారాన్ని నివేదికలో తగు విధంగా పొందుపరచబడ్డాయి.

ఆడిట్ సాంకేతిక దృక్కోణం నుండి రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించి మైనింగ్ లీజుల నుండి తవ్వితీసిన సున్నపురాయి ఖనిజ పరిమాణాన్ని అధ్యయనం చేయడానికి ఎనర్జీ అండ్ వెట్ ల్యాండ్స్ రీసెర్చ్ గ్రూప్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ, బెంగళూరు) ని సలహాదారుగా నియమించింది. ఇద్దరు ఏడీఎమ్‌జీల (నందిగామ మరియు బనగానపల్లె) పరిధిలోని జగ్గయ్యపేట మరియు కొలిమిగుండ్ల అనే రెండు మండలాల్లోని సగటున 180.85 హెక్టార్ల ఒక్కో సున్నపురాయి లీజు పరిధిని అధ్యయనం చేసింది. సలహాదారు, ఐఐఎస్‌సీ, బెంగుళూరు అధ్యయనం పై ఆడిట్ ఆధారపడి ఉందని, ఐఐఎస్‌సీ చేసిన అంచనా సుమారుగా ఉందని, అందువల్ల సేకరించిన ఖనిజాల ఖచ్చితమైన పరిమాణాన్ని అందించలేకపోయిందని, ఈ పద్ధతి ఆచరణాత్మకంగా లేదని శాఖ తన ఆందోళనను వ్యక్తం చేసింది. అక్రమ గనుల తవ్వకాల పరిస్థితిని అంచనా వేయడానికి సాంకేతిక నిపుణులచే రిమోట్ సెన్సింగ్ అధ్యయనాలు నిర్మాణాత్మక సాధనంగా నమ్మదగినవి అని ఆడిట్ ప్రతిస్పందించింది. ఈ సందర్భంలో, వెలికితీసిన ఖనిజ పరిమాణం సుమారుగా గనుల తవ్వకపు ప్రణాళికకు అనుగుణంగా ఉందో, లేదో పరిశీలించడానికి మరియు అక్రమ గనుల తవ్వకపు కార్యకలాపాలను గుర్తించడానికి వీలుగా సేకరించిన సున్నపురాయి ఖనిజాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం ఉపయోగపడింది.

2022 జూన్‌లో జరిగిన ప్రారంభ సదస్సులో ప్రభుత్వ స్థాయిలో పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (గనులు)తో ఆడిట్ లక్ష్యాలు, పరిధి మరియు పద్ధతి చర్చించబడింది. 2024 మార్చిలో ప్రభుత్వ స్థాయిలో ముగింపు సమావేశం జరిగింది, ఇందులో ప్రధాన ఆడిట్ ఫలితాలు చర్చించబడ్డాయి. ఈ నివేదికను ఖరారు చేసేటప్పుడు ప్రభుత్వం యొక్క లిఖితపూర్వక సమాధానాలు మరియు ముగింపు సమావేశంలో ఇచ్చిన ప్రతిస్పందనలను సముచితంగా పరిగణించబడ్డాయి.

## 1.10 ప్రజా పద్దుల కమిటీ సిఫార్సులను పాటించడం

2006-07 నుండి 2011-12 మధ్య కాలంలో గనుల సంచాలకుల కార్యాలయం & భూగర్భ శాఖ పనితీరుపై స్వతంత్ర పనితీరు తనిఖీ (పీఏ) నిర్వహించబడింది. ఆడిట్ నివేదిక[13]లో ప్రధానంగా ఖనిజ రాయితీల, పర్యావరణం మరియు అంతర్గత నియంత్రణకు సంబంధించిన సమస్యలు, మానవ వనరులు మరియు ఇతర సమస్యలపై నిర్వహణకు సంబంధించిన

9 ఇది మెరుగైన స్థాన ఖచ్చితత్వాన్ని అందించే గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్‌కు మెరుగుదల. ఈ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ఉపగ్రహం ద్వారా సూచించిన స్థానాలు మరియు తెలిసిన స్థిర స్థానాల మధ్య వ్యత్యాసాన్ని ప్రసారం చేయడానికి స్థిర, భూ-ఆధారిత రిఫరెన్స్ స్టేషన్‌ల నెట్‌వర్క్‌ను ఉపయోగిస్తుంది.

10 ఆంధ్రప్రదేశ్ జిల్లాల పునర్విభజన జరుగక మునుపు

11 కడప, కృష్ణా, కర్నూలు మరియు విశాఖపట్నం

12 ఏడీఎమ్‌జీ కర్నూలు & బనగానపల్లె, ఏడీఎమ్‌జీ కడప & యర్రగుంట్ల, ఏడీఎమ్‌జీ విజయవాడ & నందిగామ మరియు ఏడీఎమ్‌జీ విశాఖపట్నం & అనకాపల్లి

13 సీ&ఏజీ నివేదిక (రెవెన్యూ సెక్టార్/రంగం) 2014 నెం.2 తేదీ 06.09.2014 న సభలో ప్రవేశ పెట్టబడింది

ఆడిట్ ఫలితాలు కలిగి ఉన్నాయి. ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) 2015 మరియు 2016లో నివేదికలను పరిశీలించింది. పీఏసీ (2016 ఫిబ్రవరి) అందించిన కొన్ని సిఫార్సులు, (i) దరఖాస్తులు/ఖనిజ రాయితీలు 30 రోజుల కంటే ఎక్కువ కాలం బకాయిలో ఉంచకూడదు. (ii) గనుల తవ్వకపు ప్రణాళికల ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మైనింగ్ లీజులు మంజూరు చేయబడతాయని మరియు ఆమోదించబడిన మైనింగ్ ప్రణాళికల ప్రకారం మైనింగ్ కార్యకలాపాలు జరిగేలా చూసేందుకు ఒక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. (iii) ప్రభుత్వం నిర్దిష్ట ప్రయోజనాల కోసం కోరే అంశాన్ని పరిశీలించవచ్చు. రెవెన్యూ అధికారులు వివిధ ఖనిజ రాయితీలను జారీ చేసేటప్పుడు, పునరుద్ధరిస్తున్నప్పుడు మరియు తిరిగి మంజూరు చేసేటప్పుడు ఖనిజ రాయితీలు మంజూరు చేయవలసిన కాలవ్యవధిని సక్రమంగా పేర్కొనాలి. (iv) గనుల తవ్వకపు ప్రాంతాలల్లో అంతరాయాన్ని నిరోధించడానికి లీజులను నిర్ణయించడానికి నిర్ణీత వ్యవధిలో పనికిరాని లీజులను క్రమం తప్పకుండా సమీక్షించడానికి నిబంధనలను రూపొందించాలి.

దీనికి సంబంధించి గనులు మరియు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు (పరిపాలన) సమాధానమిస్తూ ప్రజా పద్దుల సంఘం సిఫారసులన్నింటినీ పాటించామని బదులిచ్చారు.

అయితే గతంలో గమనించిన అక్రమాలు ఇంకా కొనసాగుతున్నట్లు ప్రస్తుత తనిఖీలో వెల్లడైంది. అందువల్ల, ప్రజా పద్దుల సంఘం చేసిన సిఫార్సులపై ప్రభుత్వం/శాఖ ఎటువంటి దండనాత్మక/దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు.

## 1.11 ఆడిట్ పరిమితులు

శాఖ ప్రాథమిక రికార్డులు, రాయల్టీపై గణాంక సమాచారం, వసూలు చేసిన సీనరేజి రుసుము, ఖనిజ రాయితీ దరఖాస్తుల స్థితి, పునరుద్ధరణ దరఖాస్తుల ఆమోదంలో వివిధ దశలు, పని చేయని లీజుల పంపకం, జరిమానా విధించడం మరియు అక్రమ గనుల తవ్వకాల గురించి అందుకున్న సమాచారాల సంఖ్యను నిర్వహించలేదు. అక్రమ మైనింగ్ కోసం వివిధ స్థాయిలలో, వివిధ సందర్భాలలో ఆడిట్‌కు అందించిన సమాచారంలో అసమానతలు ఉన్నాయి.

ప్రాథమిక రికార్డులు మరియు గణాంక సమాచారం లేనందున, శాఖలో క్రమబద్ధమైన ప్రణాళిక యొక్క ప్రభావాన్ని నిర్ధారించడం సాధ్యం కాలేదు. ఆడిట్‌కు అందుబాటులో ఉన్న రికార్డుల మేరకు ఆడిట్ పరిశీలనలు జరిగాయి.

## 1.12 కృతజ్ఞతలు

అందుబాటులో ఉన్న సమాచారం/రికార్డులు మరియు ఈ పనితీరు ఆడిట్ కోసం అవసరమైన సమాచారాన్ని రూపొందించడంలో శాఖ యొక్క సహకారానికి ఆడిట్ కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఎనర్జీ అండ్ వెట్‌ల్యాండ్స్ రీసెర్చ్ గ్రూప్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు అందించిన సాంకేతిక సలహాలు/మద్దతుకి కూడా ఆడిట్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. ఈ నివేదికలో చేర్చబడిన రెండు మండలాల్లోని గనుల తవ్వకపు లీజుల నుండి తవ్వితీసిన సున్నపురాయి ఖనిజ పరిమాణాన్ని అంచనా వేయడానికి సంబంధించిన పరిశీలనల, ఇతర విషయాలలో, ఆడిట్ సలహాదారుని అధ్యయనంపై ఆధారపడింది.

# అధ్యాయం II

## ఖనిజాన్వేషణ
## మరియు గనుల తవ్వకపు లీజుల మంజూరు

పేజీలు 9 – 26



# అధ్యాయం II

## ఖనిజాన్వేషణ మరియు గనుల తవ్వకపు లీజుల మంజూరు

ఖనిజ సంపద యొక్క సరైన వినియోగం, మైనింగ్ రంగం యొక్క సుస్థిరాభివృద్ధి కోసం రాష్ట్ర ఖనిజ విధానాన్ని రూపొందించలేదు. ఐక్యరాజ్యసమితి నమూనా వర్గీకరణ మార్గదర్శకాలకు అనుగుణంగా లేని మైనింగ్ ప్రణాళికలు ఆమోదించబడ్డాయి. ఇది తప్పుగా అంచనా వేయబడిన పరిమాణాలను స్వీకరించడానికి దారితీసి మైనింగ్ జీవిత కాలాన్ని ఎక్కువగా అంచనా వేయడానికి దారితీసింది. ఖనిజాల అన్వేషణ కోసం ప్రత్యేకంగా కేటాయించిన నిధులు నిర్ణీత ఆదాయాన్ని పొందలేదు, అందుబాటులో ఉన్న నిధులు సరైన రీతిలో ఉపయోగించలేదు. మైనింగ్ లీజు కోసం స్వీకరించిన దరఖాస్తులు అవసరమైన అనుమతులతో సకాలంలో పరిష్కరించడం, అనుమతుల కోసం నిలిచి ఉన్న దరఖాస్తులు, లీజులను సరెండర్ చేయడం లేదా మూసివేయడం, పనిచేయని లీజులు, తదితర ముఖ్యమైన రికార్డులు, డేటా ఏ స్థాయిలోనూ సరిగ్గా నిర్వహించబడలేదు. మైనింగ్ లీజు ప్రక్రియ, మంజూరులో జాప్యాన్ని పర్యవేక్షించడానికి, తగ్గించడానికి ఏర్పాటు చేసిన రాష్ట్ర సాధికారిక, సమన్వయ కమిటీ క్రియాశీలకంగా లేదు. గుర్తించబడిన పనిచేయని లీజుల మూసివేత కోసం చర్యలు తీసుకోలేదు, లీజుకు తీసుకున్న భూమిని లీజుదారులు అనధికారికంగా ఉంచుకోవటాన్ని అనుమతించారు. ఖనిజాలను నిర్ణీత గడువులోగా లీజులు పునరుద్ధరించని కారణంగా అనధికారికంగా వెలికితీసేందుకు అనుమతించినట్లు అయ్యింది. కొన్ని మైనింగ్ లీజు ఒప్పందాలు జరగలేదు లేదా నమోదు చేయబడలేదు. తద్వారా, ఖజానాకు స్టాంప్ డ్యూటీ ద్వారా రావాల్సిన ఆదాయం రాలేదు. అందువల్ల, గనులు మరియు భూగర్భ శాఖలో మైనింగ్ లీజుకు సంబంధించిన మంజూరు, పునరుద్ధరణ, పర్యవేక్షణ ప్రక్రియ యొక్క సమర్థవంతమైన వ్యవస్థ లేదు.

ఖనిజాల అభివృద్ధి, సంరక్షణ కొరకు, ఏదైనా భూమిలో లేదా భూమి కింద లభ్యమయ్యే ఏదైనా ఖనిజానికి సంబంధించిన వివరణాత్మక పరిశోధనలతో కూడిన ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) మరియు ఏదైనా అధీకృత సంస్థ ద్వారా అన్వేషించుట ఆవశ్యకము. ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్ఐ, రాష్ట్ర గనులు మరియు భూగర్భ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ, ప్రభుత్వేతర వ్యాపార సంస్థలు అన్వేషణా కార్యకలాపాలలో పాల్గొంటున్నాయి.

కేంద్ర ప్రభుత్వంచే ఏదైనా అధిసూచన (నోటిఫై) చేసిన ఖనిజం యొక్క నిక్షిప్తాల ఉనికి గల ప్రాంతాలను గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం 2015లోని సెక్షన్ 10(బి)(3) ప్రకారం, చట్టంలో నిర్దేశించిన విధంగా ఆయా ఖనిజాలు, ఆయా ప్రాంతాలను గనుల తవ్వకపు లీజుల మంజూరుకై రాష్ట్ర ప్రభుత్వం అధిసూచన (నోటిఫై) చేయాల్సి ఉంది. తదనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ లీజులను మంజూరు చేస్తుంది.

### 2.1 ఖనిజాల అన్వేషణ

ఖనిజాల అన్వేషణ కార్యకలాపాల యొక్క వివిధ దశలను ఖనిజాల (నిర్ధారణ మరియు పరిమాణము) నియమాలు, 2015 నిర్దేశిస్తాయి. ఏదైనా ఖనిజ నిక్షేపం కోసం అన్వేషణ భౌగోళిక భరోసా స్థాయిని ప్రతిబింబిస్తూ నాలుగు దశలను కలిగి ఉంటుంది. అవి, పరిశోధనాత్మక భూపరిశీలన (జీ4), ప్రాథమిక అన్వేషణ (జీ3), సాధారణ అన్వేషణ (జీ2) మరియు వివరణాత్మక అన్వేషణ (జీ1).

తనిఖీ సమయంలో 17 బ్లాకులకు సంబంధించి ₹14.88 కోట్ల[14] అన్వేషణ నిధులను ఉపయోగించడం ద్వారా పెద్ద తరహా ఖనిజాన్వేషణ కార్యకలపాలను గనులు, భూగర్భ శాఖ చేపట్టింది. అయితే, చిన్న తరహా ఖనిజాల అన్వేషణా చర్యలు శాఖ చేపట్టలేదు.

జాతీయ ఖనిజ విధానం[15] (ఎన్ఎమ్‌పి) 2019లోని సెక్షన్ 3.1 ప్రకారం, ఖనిజాన్వేషణ సుగమం చేయడం, గనుల తవ్వకపు కార్యకలాపాలను నియంత్రించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పన్ను వసూళ్ళు అనేవి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన విధులుగా ఉన్నాయి. ఖనిజ రంగపు అభివృద్ధికి సంబంధించి ఆయా రాష్ట్రాలు వార్షిక వ్యాపార ప్రణాళికలు/వ్యూహరచనలను తయారుజేయాలి. ఖనిజ (నిర్ధారణ, పరిమాణం) నియమాలు, 2015 పెద్ద తరహా ఖనిజాన్వేషణకు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు [16] (2016 ఏప్రిల్), చిన్న తరహా ఖనిజాన్వేషణా కార్యకలాపాలకు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. అయితే, పై రెండు నియమాలు, నిక్షేపాలు, వనరులను అంచనావేయడానికి ఐక్య రాజ్యసమితి ఫ్రేమ్ వర్క్ వర్గీకరణ (యూఎన్ఎఫ్‌సి) మార్గదర్శకాలు[17], 2009 ప్రకారం అనుసరించాలని నిర్దేశిస్తాయి.

### 2.1.1 రాష్ట్ర ఖనిజ విధానం రూపకల్పన

ప్రభావవంతమైన, అర్థవంతమైన మరియు అమలు చేయదగిన విధానాన్ని కలిగి ఉండాలనే లక్ష్యంతో 2019లో జాతీయ ఖనిజ విధానం[18] (ఎన్ఎమ్‌పి) రూపొందించబడింది. ఇది మరింత పారదర్శకత, మెరుగైన నియంత్రణ మరియు ఆచరణ, సంతులిత సామాజిక, ఆర్థిక అభివృద్ధి అలాగే సుస్థిర గనుల తవ్వకపు పద్ధతులను అందిస్తుంది.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రాంతీయ మరియు విస్తృత అన్వేషణను నిర్వహించాలని ఎన్ఎమ్‌పి పేర్కొంది. ప్రస్తుత మరియు భవిష్యత్తు దేశీయ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఖనిజ వనరుల వెలికితీత జరగాలి. అననుకూలమైన మరియు అశాస్త్రీయమైన మైనింగ్‌ను నిరోధించే నిబద్ధతతో వ్యర్థం లేని మైనింగ్‌ను ప్రోత్సహించ తగిన, ప్రభావవంతమైన, చట్టపరమైన మరియు సంస్థాగత సమగ్రాకృతి రూపొందించాలి. పర్యావరణ, ఆర్థిక మరియు సామాజిక అంశాలను నిర్ధారించడానికి సమగ్ర సుస్థిరాభివృద్ధి విధానం యొక్క పారామితులలో గనుల తవ్వకం నిర్వహించాలి. గనుల మూసివేత మరియు భూపునరుద్ధరణ, గని అభివృద్ధి ప్రక్రియలో అంతర్భాగంగా ఉండాలి. సమర్థవంతమైన గని పునరుద్ధరణ మరియు పునరావాసం కోసం స్థిరమైన విధానాలను అవలంబించాలి. ఖనిజ భౌగోళిక భూపరిశీలన, అన్వేషణ, గనుల తవ్వకం, శుద్ధీకరణ, ఖనిజాల శుద్ధీకరణ నుండి వస్తు అభివృద్ధి వరకు పరిశోధన మరియు అభివృద్ధి దోహదం చెయ్యాలి.

గనుల తవ్వకాలలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన విధులు అన్వేషణ మరియు గనుల తవ్వకపు కార్యకలాపాలను సులభతరం చేయడం మరియు నియంత్రించడం, ఖనిజ రంగం అభివృద్ధికి వార్షిక వ్యాపార ప్రణాళికలు/వ్యూహరచనను తీసుకురావడం అని ఎన్ఎమ్‌పి ఉద్ఘాటించింది. మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించడానికి, అనుమతుల మంజూరు క్రమబద్ధీకరించడానికి ఆన్‌లైన్ పబ్లిక్ పోర్టల్ ద్వారా సులభతరం చేయబడాలి. ఖనిజ నిక్షేపాల ప్రాంతం/ప్రదేశాన్ని రాష్ట్రాలు తమ భూ రికార్డులలో గనుల తవ్వకాల భూమిగా గుర్తించాలి.

ఎన్ఎమ్‌పికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (జీఓఏపి) చిన్న తరహా ఖనిజాల అన్వేషణ, వెలికితీత మరియు మైనింగ్ లీజుల పునరుద్ధరణ కోసం ఖనిజ విధానాన్ని (ఇసుక మరియు కట్టుబడి ఇసుక (ఎమ్-ఇసుక) విధానం 2016 మినహా) రూపొందించలేదని ఆడిట్ గుర్తించింది. ఇంకా, ఎన్ఎమ్‌పిలో తెలిపిన విధంగా ఖనిజ రంగపు అభివృద్ధి కోసం వార్షిక వ్యాపార ప్రణాళిక/వ్యూహారచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాలేదు. భారత ప్రభుత్వం ద్వారా 31 పెద్ద తరహా ఖనిజాలను చిన్న తరహా ఖనిజాలుగా ప్రకటించిన తర్వాత (2015లో) ఖనిజ విధానాన్ని రూపొందించడం మరింత ఆవశ్యకమైనది.

---

14 మెరిట్ మరియు ఎన్ఎమ్ఈటీ నిధులు ఖనిజాల యొక్క ప్రాంతీయ మరియు వివరణాత్మక అన్వేషణ మరియు అంచనా కోసం ఉద్దేశించబడ్డాయి. పది మండలాలకు మెరిట్ నిధి ₹8.42 కోట్లు మరియు ఏడు మండలాలకు ₹6.46 కోట్ల ఎన్ఎమ్ఈటీ నిధి

15 మొదట 2008లో సిద్ధం చేసి, తరువాత 2019లో సవరించబడింది

16 జీ.ఓ.ఎమ్.ఎస్. సంఖ్య.56, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.II), తేదీ 30.04.2016

17 యూఎన్ఎఫ్‌సి మార్గదర్శకాలు మొత్తం ఖనిజ వనరులు మరియు గనుల నిల్వ అంచనాలను అందించే త్రిమితీయ వ్యవస్థను అందిస్తాయి

18 జాతీయ ఖనిజ విధానాన్ని మొదట 2008లో రూపొందించారు

ఇంకా, కర్ణాటక, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ వంటి రాష్ట్రాలు తమ తమ రాష్ట్రాల్లోని ఖనిజ వనరుల శాస్త్రీయ, క్రమబద్ధమైన మరియు సుస్థిరాభివృద్ధిని నిర్ధారించడానికి రాష్ట్ర నిర్దిష్ట ఖనిజ విధానాలను (2008 మరియు 2015 మధ్య) ఇప్పటికే రూపొందించినట్లు ఆడిట్ గుర్తించింది.

గనులు మరియు భూగర్భ శాఖ సంచాలకులు (డీఎమ్‌జీ) ఆడిట్ పరిశీలనను అంగీకరించి, రాష్ట్ర ఖనిజ విధానాన్ని రూపొందించలేదని సమాధానం ఇచ్చారు.

ముగింపు సమావేశం సందర్భంగా, ప్రభుత్వం (2024 మార్చి) పెద్ద తరహా ఖనిజాల కోసం వేలం ప్రక్రియను ఆమోదించిందనీ మరియు భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించి, గనులలో ఖనిజాల లభ్యతకు సంబంధించిన సమాచారాన్ని సమర్పిస్తునందు వల్ల చిన్న తరహా ఖనిజాల కోసం ఎటువంటి అన్వేషణ కార్యకలాపాలు జరగలేదని పేర్కొంది. రాష్ట్రంలో ఖనిజ విధానం లేదని, రాష్ట్రానికి సంబంధించిన విధానాన్ని రూపొందించేందుకు ఇతర రాష్ట్రాల ఖనిజ విధానాలను కూడా అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఖనిజ విధానం లేకపోవడం వల్ల రాష్ట్రం ఖనిజ సంపద/వనరులను గుర్తించి వాటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం లేకుండా పోతుంది. ఖనిజ విధానం అనేది గనుల తవ్వకపు కార్యకలాపాలు మరియు మైనింగ్ రంగంలో అన్వేషణకు, వెలికితీతకు మరియు రాష్ట్రం మొత్తం యొక్క సుస్థిరాభివృద్ధికి అవకాశాలను సృష్టించడానికి ఒక మార్గదర్శకత్వాన్ని కలిగి ఉంటుంది.

***సిఫార్సు 2.1: ఖనిజ సంపదకు సరైన వినియోగాన్ని సాధించడానికి, సుస్థిర మైనింగ్ పద్ధతులను నిర్ధారించడం కోసం మెరుగైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మైనింగ్ విధానాన్ని రూపొందించాలి.***

### 2.1.2 తప్పు మైనింగ్ వనరులు లేదా నిల్వలతో మైనింగ్ ప్రణాళికల ఆమోదం

యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాల ప్రకారం, ఒక ప్రాంతంలోని ఖనిజ వనరులను నిరూపించబడినవి, సంభావ్యత కలిగినవి[19], ఇతర సాధ్యమైన వనరులుగా వర్గీకరించబడ్డాయి. యూఎన్ఎఫ్‌సీ ప్రకారం నిరూపించబడిన, సంభావ్య ఖనిజ వనరులలో ఆర్థికంగా మైనింగ్ చేయదగిన భాగాన్ని ఖనిజ నిల్వ అంటారు. మైనింగ్ ప్రణాళికను ఆమోదించేటప్పుడు నిరూపించబడిన, సంభావ్య వనరులు కలిగిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వనరుల వివరాలను తయారు చేసి, నమూనా–టీ[20]లో సమర్పించాలి. దీనిని గనులు మరియు భూగర్భ శాఖ, ఉప సహాయ సంచాలకులు (డీడీఎమ్‌జీ) ద్వారా పరిశీలించబడి, ఆమోదించబడుతుంది. ఖనిజ నిల్వలను యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాల ప్రకారం అంచనా వేయాలి.

చిన్న తరహా ఖనిజాల కోసం గనుల ప్రణాళికలను ఆమోదించేటప్పుడు, భావి మైనింగ్ లీజుదారు సమర్పించిన మైనింగ్ ప్రణాళికల్లోని విషయాలను నిర్ధారించుకోకుండానే ఇద్దరు ఉప సంచాలకుల (కర్నూలు, కడప) కార్యాలయాల్లో మచ్చుకు తనిఖీ చేసిన 80 లో ఏడు కేసుల్లో నిరూపించబడిన, సంభావ్యత కలిగిన వనరులని మాత్రమే కాకుండా ఇతర సాధ్యమైన వనరుల్ని కూడా పరిగణనలోకి తీసుకుని (***అనుబంధం I*** లో వివరించిన విధంగా) ఆమోదించినట్లు ఆడిట్ గమనించింది. మైనింగ్ ప్రణాళికలో నిరూపించబడిన, సంభావ్య వనరులు కాకుండా ఇతర నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే గనుల పరిమాణాలు, వార్షిక ఉత్పత్తి పరిమాణం, గనుల జీవితకాలం వాస్తవమైన వాటి కంటే తప్పుగా అంచనా వేయబడతాయి. మొత్తం తవ్వదగిన పరిమాణం 86.15 లక్షల క్యూబిక్ మీటర్లుగా (ఏడు కేసులకు సంబంధించి) చూపబడాలి. అయితే, ఇతర సంభావ్య వనరులను తప్పుగా పరిగణించినందువల్ల, మైనింగ్ ప్రణాళికలో గనుల పరిమాణాన్ని 98.37 లక్షల క్యూబిక్ మీటర్లుగా చూపారు.

---

19 ఖనిజాల యొక్క శ్రేణి 111ని 'ధ్రువీకరించబడిన నిల్వ" అని పిలుస్తారు. ఇది సాధ్యాసాధ్యాల అధ్యయనాల ఆధారంగా అధిక మైనింగ్ నమ్మకంతో నిల్వలో ఆర్థికంగా లాభదాయకమైన భాగం. 121 మరియు 122 శ్రేణులను "సంభావ్య నిల్వలు" అని పిలుస్తారు. ఇవి రిజర్వులో ఆర్థికంగా లాభదాయకమైన భాగాన్ని వరుసగా అధిక, మధ్యస్థ స్థాయి ఖనిజీకరణ విశ్వాసంతో సూచిస్తాయి, ముందస్తు సాధ్యత అధ్యయనం ఆధారంగా, ఇతర సంభావ్య వనరుల ఖనిజీకరణ మొత్తం అంచనా. ఇది ఒక ప్రాంతంలో వెలికితీత కోసం అందుబాటులో ఉండవచ్చు

20 నిల్వలు మరియు వనరులను అంచనా వేయడానికి యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాలను అనుసరించి మైనింగ్ ప్రణాళికను సిద్ధం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా రూపొందించబడిన పద్ధతి, డిపాజిట్ యొక్క ఆర్థిక సాధ్యాసాధ్యాల ప్రకారం ఆర్థిక విశ్లేషణతో పాటుగా నమూనా–టీ సాధ్యత నివేదికను కలిగి ఉంటుంది.

అందువల్ల, డీడీఎమ్‌జీలు గనుల ప్రణాళికలను తప్పుగా ఆమోదించాయి. దీని ఫలితంగా గనుల పరిమాణాన్ని తప్పుగా చూపబడి ఖనిజాలను అధికంగా త్రవ్వకోడానికి అవకాశం కల్పించినట్లైంది.

భావి మైనింగ్ లీజుదారు అంచనా వేసిన ఖనిజాల పరిమాణాన్ని ధ్రువీకరించుకోకుండా మైనింగ్ ప్రణాళికను ఆమోదించడంలో డీడీఎమ్‌జీ యొక్క లోపం ఉందని రెండు మైనింగ్ ప్రణాళికల యొక్క వివరణాత్మక తనిఖీలలో వెల్లడైంది.

| సందర్భ పరిశీలన 1 | |
|---|---|
| (ఎ) | డీడీఎమ్‌జీ కర్నూలు అధికార పరిధిలోని ఒక మైనింగ్ లీజుదారు[21] గని యొక్క మొత్తం ఖనిజ నిల్వలను 23,530 క్యూబిక్ మీటర్లు[22]గా నమోదు చేశారు. ఇందులో నిరూపించబడిన, వాస్తవమైన వాటితో పాటు సంభావ్య ఇతర ఖనిజ వనరుల నిల్వలు 5,761 క్యూబిక్ మీటర్లు ఉన్నాయి. యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాల ప్రకారం ఇతర సంభావ్య ఖనిజ వనరులను మినహాయించి అంచనా వేసే నిల్వ 16,370 క్యూబిక్ మీటర్లు (22,131 క్యూబిక్ మీటర్ల[23] – 5,761 క్యూబిక్ మీటర్లు)గా తీసుకోవాలి. సంవత్సరానికి 1,200 క్యూబిక్ మీటర్ల వార్షిక ఉత్పత్తి అంచనా ఆధారంగా, గని జీవితకాలం 18.44 సంవత్సరాలు (22,131/1,200)గా లెక్కించబడింది. నిరూపించబడిన, సంభావ్యత కాకుండా ఇతర నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే, గని జీవితకాలం 13.64 సంవత్సరాలు (16,370/1200)గా ఉండాలి. ఈ విధంగా, గని జీవితకాలం 4.80 సంవత్సరాలు పెరిగింది, అదనంగా 4.80 సంవత్సరాల పాటు మైనింగ్ లీజుదారుల ఆధీనంలో గని ప్రదేశం అనవసరంగా వదిలివేయబడుతుంది. |
| (బి) | చిన్న తరహా ఖనిజాల కోసం మైనింగ్ ప్రణాళికాలను పరిశీలించడానికి మరియు ధ్రువీకరించడానికి డీడీఎమ్‌జీకి అధికారం ఉంది. పర్యావరణ అనుమతి (ఈసీ)ని మంజూరు చేసే అధికారం రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనాధికారి (ఎస్ఈఐఏఏ)కి ఉన్నందున, భావి మైనింగ్ లీజుదారు అందించిన సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని వారు ధ్రువీకరించాలి.<br><br>డీడీఎమ్‌జీ, విశాఖపట్నం అధికార పరిధిలోని భావి మైనింగ్ లీజుదారు[24] 2,99,264 క్యూబిక్ మీటర్ల (నమూనా–టీ ప్రకారం) అంచనా పరిమాణానికి బదులుగా, 8,99,031 క్యూబిక్ మీటర్ల తప్పు నిల్వను ఊహించారు. అంచనా వేసిన వార్షిక ఉత్పత్తి సంవత్సరానికి 53,825 క్యూబిక్ మీటర్లుగా మరియు మైనింగ్ జీవితకాలం 5.55 సంవత్సరాలకు (2,99,264/53,825) బదులుగా 17 సంవత్సరాలు (8,99,031/53,825) గా అంచనా వేయబడింది. దీని కారణంగా మైనింగ్ జీవితకాలం 11.50 సంవత్సరాలు (***అనుబంధం II*** లో వివరించినట్లు) పెరిగింది.<br><br>మైనింగ్ లీజుదారు రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనాధికారితో పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఖనిజ నిల్వలను 2,99,264 క్యూబిక్ మీటర్లకు బదులుగా 5,71,695 క్యూబిక్ మీటర్లుగా, వార్షిక ఉత్పత్తి సంవత్సరానికి 53,825 క్యూబిక్ మీటర్లకు బదులుగా 57,015 క్యూబిక్ మీటర్లుగా మరియు మైనింగ్ జీవితకాలం 5.55 సంవత్సరాలకు బదులుగా 10 సంవత్సరాలుగా సమర్పించారు. ఈ విధంగా, ఎస్ఈఐఏఏ[25]కి సమర్పించిన సమాచారం ఆమోదించబడిన మైనింగ్ ప్రణాళికకు భిన్నంగా ఉంది. ఆమోదించబడిన మైనింగ్ ప్రణాళికలో పేర్కొన్న గణాంకాలను పరిగణనలోకి తీసుకోకుండా భావి లీజుదారు పేర్కొన్న సమాచారంతో రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనాధికారి పర్యావరణ అనుమతిని ఆమోదించారు.<br><br>డీడీఎమ్‌జీ ఆడిట్ పరిశీలనను అంగీకరిస్తూ ఈ విషయాన్ని పరిశీలిస్తామని బదులిచ్చారు. |

21 మెస్సర్స్ ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేట్ లిమిటెడ్

22 నిరూపించబడిన: 12,008 క్యూబిక్ మీటర్లు; సంభావ్యత: 5,761 క్యూబిక్ మీటర్లు; నిరూపితమైన మరియు సంభావ్యతతో పాటు: 5,761 క్యూబిక్ మీటర్లు

23 బఫర్ జోన్ పరిమాణం 1,399 క్యూబిక్ మీటర్లు మినహాయించి, అంటే 22,131 క్యూబిక్ మీటర్లు = 23,530 క్యూబిక్ మీటర్లు – 1,399 క్యూబిక్ మీటర్లు.

24 కంకర రాయి మరియు భవన రాయి కోసం మెస్సర్స్ ట్రెండ్‌సెట్ రాక్స్

25 ఎస్ఈఐఏఏ ద్వారా ఈసీ ఆమోదం పొందిన తర్వాత లీజుదారుడు మైనింగ్ ప్రణాళిక కాపీతో పాటు దరఖాస్తును సమర్పించాలి

భావి మైనింగ్ లీజుదార్లు సమర్పించిన దత్తాంశం/సమాచారం యొక్క వివరణాత్మక, సరైన పరిశీలన లేకుండానే మైనింగ్ ప్రణాళికలు ఆమోదించబడినట్లు పై పరిశీలనలు చూపిస్తున్నాయి. అంతే కాకుండా, మైనింగ్ ప్రణాళికలను ఆమోదించడం, పర్యావరణ అనుమతులను మంజూరు చేసే ప్రక్రియల్లో పాల్గొన్న శాఖల మధ్య సమన్వయం లోపించింది.

మైనింగ్ ప్రణాళికలను ఆమోదించేటప్పుడు యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్రంలోని అన్ని డీడీఎమ్‌జీలకు ఆదేశాలు[26] జారీ చేసినట్లు ప్రభుత్వం (2024 జనవరి) సమాధానం ఇచ్చింది.

***సిఫార్సు 2.2:* భావి మైనింగ్ లీజుదార్లు అంచనావేసే అధిక ఖనిజ నిల్వల గణాంకాలను నివారించడానికి, అన్ని స్థాయిల్లోనూ సమర్థ అధికారులచే సరైన మూల్యాంకనంతో మైనింగ్ ప్రణాళికలను ఆమోదించబడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

### 2.1.3 అన్వేషణ నిధుల వసూలు, చెల్లింపు, వినియోగ ప్రక్రియ

నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ (ఎన్ఎమ్ఈటీ)[27] మరియు ఖనిజ అన్వేషణ, పరిశోధన మరియు ఇన్నోవేషన్ ట్రస్ట్[28] (మెరిట్) అనేవి పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజాల కోసం వరుసగా భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా సృష్టించబడిన రెండు నిధులు. ఈ రెండు నిధులు ప్రాంతీయ మరియు విస్తృత శాస్త్రీయ ఖనిజాన్వేషణ, పరిశోధన మరియు ఆవిష్కరణ కార్యకలాపాలు మరియు మైనింగ్ రంగంలో అధునాతన శాస్త్రీయ మరియు సాంకేతిక పద్ధతులను అవలంబించడం ద్వారా సుస్థిర మైనింగ్ అభివృద్ధిని చేపట్టడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

#### (ఎ) రాయల్టీ విధింపు, సేకరణ మరియు మెరిట్ ఫండ్‌కు జమచేయడం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల (జనవరి 2016) ప్రకారం, చిన్న తరహా ఖనిజాల మైనింగ్ లీజుదారుల నుండి రెండు శాతం సీనరేజి రుసుము[29] వసూలు చేసి, పెద్ద తరహా, చిన్న తరహా ఖనిజాల అన్వేషణ కార్యకలాపాల కోసం మెరిట్ ఫండ్‌కు జమ చేయాలి.

ఆడిట్ కాలంలో, చిన్న తరహా ఖనిజాలపై వసూలు చేసిన సీనరేజి రుసుము, దానిపై మెరిట్ ఫండ్‌కు జమ చేసిన రెండు శాతం మొత్తాల సమాచారాన్ని ఆడిట్‌కు అందజేయాలని అభ్యర్థించినప్పటికీ, ఖనిజ మరియు భూగర్భ శాఖ సంచాలకులు సంబంధిత సమాచారాన్ని అందజేయలేదు. అయితే, మెరిట్ ఫండ్‌కు సంబంధించి రెండు శాతం సంవత్సరాల వారీ సేకరణపై గణాంక సమాచారం అందజేయబడింది. సంబంధిత సమాచారాన్ని ఆడిట్‌కు అందజేయని కారణంగా, చిన్న తరహా ఖనిజాలపై ఆర్జించిన సీనరేజి రుసుము యొక్క ఖచ్చితత్వాన్ని మరియు మెరిట్ ఫండ్ యొక్క తదుపరి జమలను ఆడిట్ ధ్రువీకరించలేకపోయింది.

అవసరమైన పత్రాలు, సమాచార లేమి వల్ల మెరిట్ ఫండ్ జమల మొత్తం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక ఖాతాలను ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్నది. ఆర్థిక ఖాతాల ప్రకారం, 2017-22 మధ్య కాలం మొత్తం సీనరేజి రుసుము వసూళ్ళు ₹6,367.87 కోట్లు కాగా, అందులో రెండు శాతం అనగా ₹127.37 కోట్లు మెరిట్ ఫండ్‌కు జమ చేయాల్సి ఉంది. అయితే, శాఖ అందించిన సమాచారం ప్రకారం, ₹82.31 కోట్లు మాత్రమే మెరిట్ ఫండ్‌కు జమచేయబడింది. ఆ విధంగా ₹45.06 కోట్ల మేర (₹127.37 కోట్లు – ₹82.31 కోట్లు) తక్కువ వసూలు మరియు మెరిట్ ఫండ్‌కు జమలు (***అనుబంధం III (ఎ)*** లో వివరించిన విధంగా) జరిగాయి.

ఇతర శాఖల నుండి చలాన్ల ద్వారా 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో ₹40.46 కోట్లు వసూలు చేసినట్లు ప్రభుత్వం (2024 జనవరి) సమాధానమిచ్చింది. ఖనిజాల్ని త్రవ్వి తీసి క్వారీ నుండి పంపినప్పుడు మాత్రమే మెరిట్ విధింపు, వసూలు జరుగుతుందని పేర్కొంది. అందువల్ల, తప్పనిసరి అద్దె మొత్తంపై మెరిట్ రుసుము విధించబడదని పేర్కొంది.

---

26 కార్యాలయం మెమో. నెం: 19100/ఐఏఆర్/2023, తేదీ: 09.01.2024

27 ఎమ్ఎమ్‌డీఆర్ సవరణ చట్టం, 2015 ప్రకారం గనుల మంత్రిత్వ శాఖ ద్వారా (2015 మార్చి) చేర్చబడింది

28 జీ.ఓ.ఎమ్.ఎస్. సంఖ్య. 18 పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.II) 5వ నిబంధన, తేదీ 13.01.2016

29 సీనరేజి రుసుము అనేది లీజు ద్వారా ఖనిజ వనరుల వినియోగంను పరిగణనలోకి తీసుకుని ఖనిజ యజమాని (రాష్ట్ర ప్రభుత్వం) వసూలు చేసే రుసుము

అయితే, చలాన్ల ద్వారా వసూలు చేసిన సీనరేజి రుసుము యొక్క సంబంధిత పత్రాలను ఆడిట్‌కు అందజేయలేదు. ఇంకా, ఖనిజాల్ని పంపక పోవడం వల్ల మిగిలిపోయిన తప్పనిసరి అద్దె మొత్తాల పరిమాణం వివరాలు తెలియజేయలేదు.

### (బి) ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ నుండి రాయల్టీ వసూలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల (2016 జనవరి) పేరా 5(iii) మరియు 6 ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎమ్‌డీసీ) రెండు శాతం సీనరేజి రుసుము (ఎస్ఎఫ్)కు అదనంగా, దాని అమ్మకాల టర్నోవర్‌లో 10 శాతం[30] (2016 నుండి) మెరిట్ ఫండ్‌లో జమ చేస్తుంది.

డీఎమ్‌జీ దస్త్రాల పరిశీలనలో మెరిట్ ఫండ్‌కు 10 శాతం అమ్మకాల టర్నోవరును 2016 నుండి ఏపీఎమ్‌డీసీ చెల్లించలేదని వెల్లడైంది. మెరిట్ ఫండ్‌కు చెల్లింపు కోసం డీఎమ్‌జీ ఏపీఎమ్‌డీసీని అభ్యర్థించారు (2019 సెప్టెంబర్). ప్రత్యుత్తరంగా ఏపీఎమ్‌డీసీ, సీనరేజి రుసుము (ఎస్ఎఫ్)లో రెండు శాతం చెల్లిస్తున్నామని, తమ ఆర్థిక స్థితి బాలేనందున తమను చెల్లింపు నుండి మినహాయించాలని గనుల శాఖ కార్యదర్శిని అభ్యర్థించారు (2019 నవంబరు).

అయితే, 2022 మార్చి వరకు ఏపీఎమ్‌డీసీ అభ్యర్ధనపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ***అనుబంధం III (బి)*** లో వివరించిన విధంగా 2016-22లో ప్రభుత్వం యొక్క నిష్క్రియాత్మక చర్య ఫలితంగా మెరిట్ ఫండ్ మొత్తం ₹476.55 కోట్లు (10 శాతం అమ్మకాల టర్నోవర్ ₹4,765.47 కోట్లు) సేకరించలేదు.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను అంగీకరించి, అమ్మకాల టర్నోవర్‌లో 10 శాతం చెల్లింపు కోసం ఏపీఎమ్‌డీసీతో సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోందని (2024 జనవరి) సమాధానం ఇచ్చింది.

ఈ విధంగా, మెరిట్ ఫండ్‌కు జమ చేయకుండా ₹521.61[31] కోట్ల మొత్తం బకాయిలో ఉంది.

### (సి) మెరిట్ ఫండ్ వినియోగం

గనులు మరియు భూగర్భ శాఖ అన్వేషణా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి మెరిట్ అనే ప్రత్యేక విభాగాన్ని కలిగి ఉంది. పెద్ద తరహా ఖనిజాల అన్వేషణ కోసం జరిగే వ్యయంలో భారత ప్రభుత్వం 50 శాతాన్ని అందిస్తుంది, చిన్న ఖనిజాన్వేషణతో పాటుగా మిగిలిన ఖర్చును మెరిట్ ఫండ్ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరిస్తుంది.

శాఖకు ప్రత్యేక అన్వేషణా విభాగం ఉన్నప్పటికీ, 2017-22 మధ్య కాలంలో మెరిట్ ఫండ్ నుండి చిన్న తరహా ఖనిజాన్వేషణా కార్యకలాపాలకు ఎటువంటి ఖర్చు చేయలేదని ఆడిట్ గుర్తించింది. 2017-22 మధ్య కాలంలో మెరిట్ ఫండ్‌కు జమ అయిన ₹82.31 కోట్ల మొత్తం వసూళ్ళలో, ₹8.43 కోట్లు పెద్ద తరహా ఖనిజాన్వేషణకు, ₹2.56 కోట్లు పరిపాలనా ఖర్చులకై వినియోగించగా, మెరిట్ ఫండ్‌లో (ప్రారంభ నిల్వ ₹2.59 కోట్లతో సహా) ₹73.91 కోట్లు ముగింపు నిల్వగా (***అనుబంధం IV*** లో వివరించిన విధంగా) ఉన్నాయి.

ముగింపు సమావేశం సందర్భంగా, పెద్ద తరహా ఖనిజాలు, ముఖ్యంగా మాంగనీస్ కోసం, అన్వేషణలు జరుగుతున్నాయని ప్రభుత్వం తెలిపింది (2024 మార్చి). చిన్న తరహా ఖనిజాన్వేషణ కోసం, ఎలాంటి అన్వేషణా కార్యకలాపాలు చేపట్టడం లేదని, ఇతర రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేస్తున్నామని ప్రభుత్వం సమాధానమిచ్చింది.

ఆ విధంగా, శాఖ ఖనిజాన్వేషణకై సేకరించిన ఆదాయాన్ని పెద్ద తరహా ఖనిజాన్వేషణకు చాలా తక్కువ ఖర్చు చేయగా, చిన్న తరహా ఖనిజాల అన్వేషణ కార్యకలాపాల కోసం ఉపయోగించడంపై దృష్టి పెట్టలేదు. ఇంకా, సీనరేజి రుసుము ₹521.61 కోట్ల మొత్తము రాకపోవడంతో ఆ మేరకు ఖనిజాన్వేషణ కార్యకలాపాలు చేపట్టలేకపోయారు. మెరిట్ యొక్క స్థాపనా లక్ష్యం, ప్రయోజనం నెరవేరలేదు.

***సిఫార్సు 2.3: మెరిట్ యొక్క నిర్దేశిత నిధికి రెండు శాతం సీనరేజి రుసుము సరైన విధింపు, సేకరణ, చెల్లింపు కోసం మరియు ఖనిజాన్వేషణ కోసం నిధుల వినియోగాన్ని మెరుగుపరచడానికి సమర్ధవంతమైన యంత్రాంగాన్ని రూపొందించాలి.***

30 జీఓఎమ్ఎస్ నెం18, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్. II) యొక్క పారా 5 (iii) మరియు 6, 18 తేదీ 13.01.2016

31 ₹476.55 కోట్లు + ₹45.06 కోట్లు

## 2.2 మైనింగ్ లీజుల మంజూరు

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజాల కోసం మైనింగ్ లీజు (నియమం 10 (1) నుండి (3)) మంజూరు చేయబడుతోంది. పెద్ద తరహా ఖనిజాల కోసం మైనింగ్ లీజుల మంజూరు 2015 నుండి వేలం ప్రక్రియ ద్వారా జరుగుతోంది. చిన్న తరహా ఖనిజాల విషయంలో, ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజాల వేలం (ఏపీఎమ్ఎమ్ఏ) నియమాలు, 2022 ప్రవేశ పెట్టడానికి ముందు అంటే 2022 మార్చి వరకు స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా, లీజు మంజూరు చేయబడింది. మైనింగ్ లీజులను మంజూరు చేసే ప్రక్రియ క్రింది విధంగా వివరించబడింది.

| క్రమ సంఖ్య | ఖనిజ రకం | మైనింగ్ లీజుల మంజూరుకు అనుసరించాల్సిన విధానం |
|---|---|---|
| 1. | **పెద్ద తరహా ఖనిజాలు** | డీఎమ్‌జీ జారీ చేసిన టెండర్ ఆహ్వాన నోటీసుల్లో పేర్కొన్న వివిధ నిబంధనలు, షరతులకు కట్టుబడి, ఇష్టపడే వేలందారులకు మైనింగ్ లీజు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య ప్రతాన్ని (ఎల్‌ఓఐ)[32] జారీ చేస్తుంది.<br>లీజుదారు ఐబీఎమ్ నుండి మైనింగ్ ప్రణాళికకు ఆమోదం, ఎమ్ఓఈఎఫ్ & సీసీ/ఎస్ఈఐఏఏ/డీఈఐఏఏ నుండి పర్యావరణ అనుమతులు, ఏపీపీసీబీ నుండి స్థాపనా సమ్మతి (సీఎఫ్ఈ) వంటివి పొందాలి.<br>మైనింగ్ లీజుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత ఏడీఎమ్‌జీ లీజు ఒప్పందాలను చేస్తుంది. |
| 2. | **చిన్న తరహా ఖనిజాలు** (**ఏపీఎమ్ఎమ్ఏ నియమాలు**, 2022 **ప్రవేశ పెట్టడానికి ముందు**) | లీజు మంజూరు కోసం చెల్లుబాటు అయ్యే దరఖాస్తును స్వీకరించిన తర్వాత ఏడీఎమ్‌జీ, దరఖాస్తు చేసిన ప్రాంతం యొక్క వివరాలతో పాటుగా ప్రణాళిక పత్రాన్ని, నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్ఓసీ) జారీ కోసం సంబంధిత తహశీల్దార్‌కు పంపాలి.<br>దరఖాస్తు అందుకున్న తేదీ నుండి 20 రోజుల వ్యవధిలోపు సంబంధిత తహశీల్దార్ ఏడీఎమ్‌జీకి నివేదిక పంపాలి. ఈ కాలపరిమితిలోపు తహశీల్దార్ నుండి ఎటువంటి నివేదిక అందకపోతే, ఆ విషయాన్ని జాయింట్ కలెక్టర్‌కు నివేదిస్తారు, తదుపరి 10 రోజులలో ఆ ప్రాంతానికి సంబంధించిన ఎన్ఓసిని అందజేస్తారు.<br>తహశీల్దార్ నుండి నివేదిక అందిన తేదీ నుండి 15 రోజులలోపు, ఏడీఎమ్‌జీ, సంబంధిత డీఎమ్‌జీ/డీడీఎమ్‌జీకి తహశీల్దార్ సిఫార్సులతో పాటు నివేదికను సమర్పించాలి.<br>డీఎమ్‌జీ/డీడీఎమ్‌జీ 30 రోజుల వ్యవధిలో అధికారాల ప్రాతినిధ్యాన్ని బట్టి ఎల్‌ఓఐని జారీ చేస్తుంది లేదా ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది.<br>ఏపీఎమ్ఎమ్ఏ నియయాలు, 2022 ప్రవేశపెట్టిన తరువాత, ఎల్‌ఓఐ జారీ చేయని ప్రభుత్వ భూములలో క్వారీ లీజుల మంజూరు కోసం గతంలో వచ్చిన దరఖాస్తులన్నీ అనర్హమైనవిగా మారతాయి, చిన్న తరహా ఖనిజాల మైనింగ్ లీజులు మంజూరు వేలం ద్వారా జరుగుతుంది. |

32 పత్రాల సమర్పణ మరియు అందులో పేర్కొన్న నిబంధనలకు లోబడి దరఖాస్తుదారునికి మైనింగ్ లీజు మంజూరు కోసం ఖనిజ రాయితీ దరఖాస్తును ఆమోదించినట్లు శాఖ ద్వారా దరఖాస్తుదారునికి జారీ చేసిన లేఖ.

ఎల్ఓఐ అందిన తర్వాత, దరఖాస్తుదారు సంబంధిత విభాగాలను సంప్రదించి, నిర్ణీత కాలపరిమితిలోపు[33] ఆమోదించబడిన చట్టబద్ధమైన పత్రాలను[34] సమర్పించాలి. మైనింగ్ ప్రణాళిక, పర్యావరణ అనుమతులను (***అనుబంధం V*** లో వివరించిన) విధిగా సంబంధిత అధికారుల నుండి పొందవలసి ఉంటుంది.

నిర్ణీత కాలపరిమితిలోపు చట్టబద్ధమైన పత్రాలను సమర్పించిన తరువాత, ప్రభుత్వం/శాఖ ద్వారా మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడతాయి. లీజు ఒప్పందం జరిగిన తేదీ నుండి లీజు అమల్లోకి వస్తుంది.

### 2.2.1 లీజుల మంజూరు కోసం సమర్థవంతమైన సమాచార నిర్వహణ, యంత్రాంగం లేకపోవడం

ఖనిజ రాయితీ దరఖాస్తులను (ఎమ్‌సీఏలు) త్వరితగతిన పరిష్కరించడంపై జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల (2017 నవంబర్) ప్రకారం, అవసరమైన అనుమతులు పొందడం, లీజు మంజూరు చేసే అధికారుల నుండి మంజూరు ఉత్తర్వులను స్వీకరించిన తర్వాత చిన్న తరహా ఖనిజాల కోసం చట్టబద్ధమైన రుసుము వసూలు చేయడం, లీజు ఒప్పందాలు చేయడం వంటి వాటికి ఏడీఎమ్‌జీ బాధ్యత వహిస్తారు. పాలరాయి మరియు గ్రానైట్‌తో పాటు ఇంకా 31 చిన్న తరహా ఖనిజాలు మినహా, చిన్న తరహా ఖనిజాల కోసం ఉద్దేశ్య ప్రతాల (ఎల్ఓఐ) జారీకి, ఏడీఎమ్‌జీ నుండి దరఖాస్తులు ముట్టిన తరువాత మైనింగ్ ప్రణాళికల ఆమోదానికి డీడీఎమ్‌జీ బాధ్యత వహిస్తారు. ఏడీఎమ్‌జీ నుండి దరఖాస్తులు ముట్టిన తరువాత పాలరాయి మరియు గ్రానైట్‌తో పాటు ఇంకా 31 చిన్న తరహా ఖనిజాల కోసం చట్టబద్ధమైన పత్రాలను సమర్పించడం, లీజుకు మంజూరు ఉత్తర్వు జారీ చేయడం వంటి వాటితో పాటుగా ఉద్దేశ్య ప్రతాల (ఎల్ఓఐ)ను జారీ చేయడానికి డీఎమ్‌జీ బాధ్యత వహిస్తారు.

#### (ఎ) ఆమోదం, లీజులమంజూరుపై ప్రభావశీల సమాచార నిర్వహణ

దరఖాస్తుల స్వీకరణ నుండి లీజుల మంజూరు వరకు అమలులో ఉన్న వ్యవస్థలు/ప్రక్రియపై ప్రభావాన్ని నిర్ధారించడానికి, మచ్చుకు తీసుకున్న కార్యాలయాలలో 2017-22 కాలానికి సంబంధిత సమాచారాన్ని కోరడం జరిగింది. అయితే, మచ్చుకు తనిఖీ చేసిన కార్యాలయాల్లో (డీడీఎమ్‌జీ, కడప మరియు విజయవాడ మినహా) లీజులు మంజూరు చేయడానికి స్వీకరించిన దరఖాస్తులపై పూర్తి సమాచారం లేదు (***అనుబంధం VI (ఎ)*** లో వివరించినట్లు).

ఆడిట్ కింది లోపాలను గుర్తించింది:

(i) ఖనిజ రాయితీ దరఖాస్తులు (ఎమ్‌సీఏలు) అందిన తేదీ నుండి 75 రోజుల[35] లోపు లీజుదారులకు ఉద్దేశ్య పత్రాల (ఎల్ఓఐ)ను జారీ చేయాలి.

2017-22లో, ఎనిమిది ఏడీఎమ్‌జీలలో నాలుగు[36] ఏడీఎమ్‌జీలలో, 976 ఎమ్‌సీఏలు రెవెన్యూ శాఖ నుండి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీ) జారీ కోసం నిలిచిపోయాయి. ఇంకా, నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలను పొందినప్పటికీ ఎల్ఓఐ పొందేందుకు ఏడీఎమ్‌జీలు 372 ఎమ్‌సీలను లీజు మంజూరు చేసే అధికారుల (డీడీఎమ్‌జీలు/డీఎమ్‌జీ) కు పంపలేదు. సంబంధిత అధికారులతో బకాయిలో ఉన్న ఎమ్‌సీఏలను పరిష్కరించేందుకు సంబంధిత ఏడీఎమ్‌జీలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు/అనుసరించలేదు. ఏడీఎమ్‌జీల నిష్క్రియాత్మకత కారణంగా, ఎమ్‌సీఏలు ఒకటి నుండి 10 సంవత్సరాల వరకు (***అనుబంధం VI (బి)*** లో వివరించినట్లు) నిలిచి ఉన్నాయి. మొత్తం 1,348 ఎమ్‌సీఏలలో (976 + 372), 294 ఎమ్‌సీఏలు ఐదేళ్లకు పైగా అపరిష్కృతంగా ఉండిపోయాయి. అయినప్పటికీ ఎమ్‌సీఏలను పరిష్కరించడంలో జాప్యానికి గల కారణాలను శాఖ తెలుపలేదు, సంబంధిత దస్త్రాల్లో ఎటువంటి కారణాలను నమోదు చేయలేదు.

(ii) ఎమ్‌సీఏలను త్వరితగతిన పరిష్కరించడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల (2017 నవంబర్) ప్రకారం, దరఖాస్తులు కాలానుగుణంగా పరిష్కరింపబడటానికి ప్రభుత్వ ఆదేశాలు, నియమాలు, నిబంధనలకు

---

33 ప్రతిపాదిత లీజు ప్రాంతం 25.00 హెక్టార్ల వరకు ఒక సంవత్సరంలో మరియు 25.00 హెక్టార్ల కంటే ఎక్కువ ప్రతిపాదిత లీజు ప్రాంతానికి రెండేళ్లలోపు లేదా డీఎమ్‌జీ ద్వారా అనుమతించిన విధంగా ఒక సంవత్సరం మించని ఇతర కాలంలో

34 గుర్తింపు పొందిన అర్హత కలిగిన వ్యక్తిచే తయారు చేయబడిన మైనింగ్ ప్రణాళిక, ఎస్ఈఐఏఏ ద్వారా జారీ చేసిన పర్యావరణ అనుమతి మరియు ఏపీపీసీబీ ద్వారా జారీ చేసిన స్థాపనకు సమ్మతి

35 20 రోజులు (తహశీల్దార్) + 10 రోజులు (జాయింట్ కలెక్టర్) + 15 రోజులు (ఏడీఎమ్‌జీ) + 30 రోజులు (డీఎమ్‌జీ/డీడీఎమ్‌జీ)

36 బనగానపల్లె, కడప, కర్నూలు, యర్రగుంట్ల

అనుగుణంగా ప్రతిపాదనల ప్రక్రియ చేయబడుతున్నాయని నిర్ధారించడానికి ఏడీఎమ్‌జీ కార్యాలయాలను త్రైమాసికంగా డీడీఎమ్‌జీలు, తనిఖీ చేస్తారు. ఏడీఎమ్‌జీ కార్యాలయాల్లో ఎమ్‌సీఏలు అపరిష్కృతంగా ఉన్నందున, డీడీఎమ్‌జీలు ఎమ్‌సీఏల స్థితి, పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకోవడానికి తమ తమ అధికార పరిధిలోని ఏడీఎమ్‌జీల కార్యాలయాలను సమర్థవంతంగా తనిఖీ చేయట్లేదని సూచిస్తోంది.

(iii) ఏడీఎమ్‌జీలు ఎక్సెల్ డేటా ద్వారా ఎమ్‌సీఏలను పర్యవేక్షిస్తున్నారు, ఇందులో ఎన్ఓసీ మంజూరు కోసం రెవెన్యూ విభాగానికి, లీజుల అనుమతిని మంజూరు కోసం డీడీఎమ్‌జీలు/డీఎమ్‌జీలకు పంపిన తేదీకి సంబంధించిన సమాచారం లేదు. పూర్తి సమాచారం లేకపోవడంతో, వివిధ దశల్లో[37] జాప్యాలు నిరూపించబడలేదు/ధ్రువీకరించబడలేదు.

(iv) కర్నూలు డీడీఎమ్‌జీ ఎటువంటి సమాచారం అందించలేదు. డీడీఎమ్‌జీ కడప (370 ఎమ్‌సీఏలు), విజయవాడ (107 ఎమ్‌సీఏలు), ఏడీఎమ్‌జీల నుండి పొందిన 477 ఎమ్‌సీఏలలో, 112 లీజులకు సంబంధించి మాత్రమే లీజులు మంజూరు చేయబడ్డాయి. పర్యావరణ అనుమతి ధ్రువీకరణ పత్రం లేకపోవడం, మైనింగ్ ప్రణాళికలకు ఆమోదం లేకపోవడం మొదలైన కారణాల వల్ల ఇతర ఎమ్‌సీఏలు అపరిష్కృతంగా ఉన్నాయి. డీడీఎమ్‌జీ విశాఖపట్నంలో, ఎల్ఓఐతో జారీ చేయబడిన 101 ఎమ్‌సీఏలలో, 37 ఎమ్‌సీఏలకు మాత్రమే లీజు మంజూరు చేయబడింది. ఇతర ఎమ్‌సీఏల స్థితి డీడీఎమ్‌జీ వద్ద (***అనుబంధం VI (సి)***లో వివరించబడినట్లు) అందుబాటులో లేదు.

(v) డీఎమ్‌జీ, ఆమోదం కోసం స్వీకరించబడిన ఎమ్‌సీఏల దస్త్రాలను మాత్రమే నిర్వహించింది. అయినప్పటికీ, డీఎమ్‌జీ వద్ద స్వీకరించిన ఎమ్‌సీఏల సంఖ్య (ఏడీఎమ్‌జీ/డీడీఎమ్‌జీ నుండి), జారీ చేయబడిన ఎల్ఓఐలు, మైనింగ్ ప్రణాళికల ఆమోదం, పర్యావరణ అనుమతులు, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు మొదలైనవి ఉన్నాయా, నిర్ణీత కాలవ్యవధిలో ఎమ్‌సీఏలు జారీ చేయటానికి చర్యలు తీసుకున్నారా లేదా అనే దానిపై ఏకీకృత డేటా/సమాచారం లేదు.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలు అంగీకరించింది (2024 జనవరి). దరఖాస్తు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి సూచనలను జారీ చేసింది. ఇంకా, తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల, ఆడిట్ సమయంలో గణాంక సమాచారం తక్షణమే అందుబాటులో లేదని బదులిచ్చారు. అయితే, సమాచారాన్ని ఎప్పటికప్పుడు సిద్ధం చేసి దానిని ఆడిట్‌కు అందుబాటులో ఉంచాలని డీఎమ్‌జీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

ఈ విధంగా, వివిధ స్థాయిల అనుమతుల మధ్య సమన్వయం లోపించిందని, లీజు మంజూరు చేసే విధానం పారదర్శకంగా లేదని స్పష్టమౌతోంది. డీఎమ్‌జీ స్థాయిలో ఎమ్‌సీఏల స్థితిగతులపై సమాచారం లేకపోవడం, లీజు మంజూరు కోసం ఎమ్‌సీఏల ముందస్తు క్లియరెన్స్‌లో ఉన్న సమస్యలను శాఖ విశ్లేషించకుండా చేస్తోంది. ఇది సమాచార నిర్వహణ యొక్క అసమగ్ర వ్యవస్థను, దానిపై నియంత్రణ లేమిని కూడా సూచిస్తోంది.

### (బి) రాష్ట్ర సమన్వయ, సాధికార కమిటీ పనిచేయకపోవడం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (2009 డిసెంబర్) కమిటీలో సభ్యులుగా సంబంధిత శాఖల[38] ప్రధాన కార్యదర్శితో పాటు ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర సమన్వయ సాధికార కమిటీ (ఎస్‌సీఈసీ)ని ఏర్పాటు చేసింది. ఎస్‌సీఈసీ యొక్క లక్ష్యాలు:

- రాయితీ ప్రయోజనాల కొరకు భూమిని నిర్వహణ కోసం రెవెన్యూ శాఖతో సమన్వయం చేయడం.
- అటవీ, పర్యావరణం మరియు ఇతర శాఖల నుండి క్లియరెన్స్‌లు/ఎన్ఓసీలు/అనుమతులను క్రమబద్ధంగా ఉండేలా చూసుకోవడం.
- రాయితీల ఆమోదం మరియు నిబంధనలకు అనుగుణంగా రాయితీలు ఉండే విధంగా ప్రక్రియను పర్యవేక్షించడం.
- ఇతర రాష్ట్ర స్థాయి డేటాబేస్‌లతో సమర్థవంతంగా అనుసంధానించబడిన కంప్యూటరైజ్డ్ డేటా బేస్‌ను నిర్మించేలా చర్యలు తీసుకోవడం.

ఎస్‌సీఈసీని ఏర్పాటు చేసినప్పటికీ, ఆడిట్ కాలావధిలో ఎటువంటి సమావేశాలు నిర్వహించబడలేదని ఆడిట్ గమనించింది.

---

37 దరఖాస్తు స్వీకరణ, ఎన్ఓసీ ఇంకా రానటువంటి., మంజూరు చేసే అధికారికి పంపడం, లీజు మంజూరు చేయడం, లీజు ఒప్పందాలు మొదలైనవి.

38 అటవీ, రెవెన్యూ, సాంకేతిక సమాచారం మరియు కమ్యూనికేషన్, పరిశ్రమలు మరియు వాణిజ్యం

చిన్న తరహా ఖనిజాల కోసం 2022 మార్చి నుండి వేలం విధానాన్ని ప్రవేశపెట్టడంతో కమిటీ అవసరం లేనందున, ఎస్‌సీఈసీ సమావేశాలు నిర్వహించలేదని డీఎమ్‌జీ బదులిచ్చారు.

మైనింగ్ లీజుల వేగవంతమైన, పారదర్శక ఆమోదం కోసం వివిధ శాఖల మధ్య పర్యవేక్షణ, సమన్వయానికి ఎస్‌సీఈసీ బాధ్యత వహిస్తుంది కాబట్టి, సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఎస్‌సీఈసీ యొక్క నిష్ఫలమైన పనితీరు ఎమ్‌సీఏల పరిశీలన, లీజుల మంజూరులో జాప్యానికి ఒక కారణం.

స్పష్టమైన రోడ్‌మ్యాప్, బాగా స్థిరపరచిన వ్యవస్థలు, అంతర్ శాఖ కమిటీ అందుబాటులో ఉన్నప్పటికీ, ఖనిజాల అన్వేషణ మరియు ఖనిజ వనరుల వినియోగాన్ని ప్రభావితం చేసే ఎమ్‌సీఏలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించి, లీజులను గనులు మరియు భూగర్భ శాఖ మంజూరు చేయలేకపోయిందని పై వాటి నుండి స్పష్టంగా తెలుస్తోంది. ఒక పరిశీలనను క్రింద అధ్యయనం చేయబడింది:

**సందర్భ పరిశీలన 2**

ఏడీఎమ్‌జీ కడపలో, 4.615 హెక్టార్ల విస్తీర్ణంలో రంగు గ్రానైట్ మైనింగ్ కోసం క్వారీ లీజు మంజూరీకి దరఖాస్తుదారు[39] (2014 డిసెంబర్) దరఖాస్తు చేసుకున్నారు. డీఎమ్‌జీకి లీజు మంజూరు కోసం ఏడీఎమ్‌జీ (2015 మే) సిఫార్సు చేసింది. డీఎమ్‌జీ చట్టబద్ధమైన పత్రాలను సమర్పించాలనే షరత్తుతో ఎల్ఓఐ (2015 మే)ని జారీ చేసింది. దీని ప్రకారం, దరఖాస్తుదారు మైనింగ్ ప్రణాళిక, స్థాపన సమ్మతి (సీఎఫ్ఈ), అమలు కోసం సమ్మతి (సీఎఫ్ఓ) మరియు పర్యావరణ అనుమతులను సమర్పించారు (2016 జనవరి). డీఎమ్‌జీ (2016 ఏప్రిల్) లీజు గ్రహీతకు రంగు గ్రానైట్ కోసం లీజుకు మంజూరు చేసి, ఒప్పందం (2016 జూన్) చేయబడింది. రంగు గ్రానైట్ మైనింగుకు అనుమతులు ఇచ్చారు.

డీఎమ్‌జీ జారీ చేసిన ఎల్ఓఐ మరియు మైనింగ్ ప్రణాళిక రంగు గ్రానైట్ ఖనిజాల తవ్వడానికి సంబంధించినది అయినప్పటికీ, ఏపీపీసీబీ, ఎస్ఈఐఏఏ నుండి పొందిన సీఎఫ్ఈ, ఈసీ, సీఎఫ్ఓలు నలుపు గ్రానైట్ ఖనిజానికి సంబంధించినవని ఆడిట్ గుర్తించింది. ఆ విధంగా డీఎమ్‌జీ, దరఖాస్తులోని విషయాలను ధ్రువీకరించకుండా లీజును ఆమోదించిన ఫలితంగా తవ్వాల్సిన ఖనిజాలలో అసమతుల్యత ఏర్పడింది.

ఇంకా, నాణ్యత, లక్షణాల ఆధారంగా రంగు గ్రానైట్, నలుపు గ్రానైట్ మధ్య సీనరేజి రుసుములో ధర వ్యత్యాసం మారుతూ ఉంది. నలుపు గ్రానైట్ యొక్క సీనరేజి రుసుము క్యూబిక్ మీటరుకు ₹3,000 నుండి ₹2,350 వరకు ఉంటుంది, అదే నాణ్యత కలిగిన కలర్ గ్రానైట్‌కు క్యూబిక్ మీటరుకు ₹2,350 నుండి ₹2,000 మధ్య ఉంటుంది.

ఏడీఎమ్‌జీ కడప ముద్రణా తప్పిదమే దీనికి కారణమని తెలిపారు (2022 డిసెంబర్). సరిదిద్దబడిన ఈసీ, సీఎఫ్ఈ, సీఎఫ్ఓలను జారీ చేయాలని పర్యావరణ అధికారులను అభ్యర్థించనున్నట్లు డీఎమ్‌జీ బదులిచ్చారు.

ఖజానాకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి వెలికితీసిన ఖనిజం రంగు గ్రానైట్‌దా లేక నలుపు గ్రానైట్‌దా అని అందుబాటులో ఉంచిన రికార్డుల నుండి ఆడిట్ నిర్ధారించలేకపోయింది.

ఎమ్‌సీఏలను సవివరంగా పరిశీలించకుండానే సంబంధిత ఆమోదిత ఏజెన్సీలు మైనింగ్ లీజులను మంజూరు చేశాయని, అందువల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని కోల్పోయే అవకాశం ఉందని పై వాటిని బట్టి స్పష్టమవుతోంది.

ముగింపు సమావేశం సందర్భంగా, ముందుగా ఒక కమిటీ ఉండేదని, అయితే, వేలం ప్రక్రియను ప్రవేశపెట్టిన తర్వాత ఈ కమిటీ అవసరం లేకుండా పోయిందనీ, ఈ అంశాన్ని పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది (2024 మార్చి).

***సిఫార్సు 2.4: లీజు మంజూరు జాప్యాన్ని నివారించడానికి, ఖనిజ రాయితీ దరఖాస్తులను సకాలంలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేయడానికి, వివిధ శాఖల మధ్య సమన్వయం, పర్యవేక్షణ కోసం రాష్ట్ర సమన్వయ, సాధికార సంఘాన్ని పని చేసేలా చూడాలి.***

[39] మెస్సర్స్ సీటీపీ గ్రానైట్ మరియు ఎగుమతులు

## 2.3 అస్తిత్వంలో ఉన్న పనిచేయని లీజులు

ఖనిజ (న్యూక్లియర్ మరియు హైడ్రోకార్బన్ ఎనర్జీ ఖనిజాలు కాకుండా) రాయితీ నిబంధనలు (ఎమ్ఎమ్సీఆర్), 2016లోని, 20వ నిబంధన మరియు ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ (ఏపీఎమ్ఎమ్సీ) నియమాలు, 1966లోని 17వ నిబంధన ప్రకారం, మైనింగ్ కార్యకలాపాలను నిర్దిష్ట కాలానికి[40] మించి నిరంతరంగా నిలిపివేయకూడదు. ఏడీఎమ్జీ లీజు ప్రాంగణాన్ని తనిఖీ చేసి, మైనింగ్ లీజు రద్దు కోసం లీజు మంజూరు చేసే అధికారికి[41] ప్రతిపాదనను పంపాలి. లీజు మంజూరు చేసే అధికారి స్వీకరించిన ఆగిపోయిన గనుల తవ్వకాల ప్రతిపాదనపై చర్య తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వం లేదా శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసి, ఆ ఉత్తర్వులను లీజుదారునికి కూడా తెలియజేయాలి.

లీజుదారుడు లీజును రద్దు చేయకుండా ఉండటానికి గల కారణాలను వివరిస్తూ ప్రభుత్వానికి లేదా శాఖకు లీజు గడువుకు కనీసం మూడు నెలలు (పెద్ద తరహా ఖనిజాలు) లేదా ముప్పై రోజులు (చిన్న తరహా ఖనిజాల కోసం) ముందు దరఖాస్తు చేసుకోవచ్చు. పైన నిర్దేశించిన గడువులోపు దరఖాస్తు చేయడంలో లీజుదారు విఫలమైతే, రెండు సంవత్సరాలు లేదా ఆరు నెలల వ్యవధి తర్వాత లీజు ముగిసిపోతుంది. మైనింగ్ లీజు నిర్ణయం, సరెండర్ మరియు లీజులలో అన్ని కార్యాలయాల పాత్ర ఈ క్రింది విధంగా ఉంది:

| కార్యాలయం పేరు | పెద్ద తరహా ఖనిజం | చిన్న తరహా ఖనిజం |
|---|---|---|
| ఏడీఎమ్జీ | సర్వే, తనిఖీ తర్వాత ప్రతిపాదనలను ప్రారంభించి, డీఎమ్జీకి పంపడం.<br>దరఖాస్తు తేదీ వరకూ లీజు క్రింద ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని బకాయిలను లీజుదారు చెల్లించాడో లేదో నిర్ధారించుకోవడం. | |
| డీడీఎమ్జీ | డీడీఎమ్జీ పాత్ర లేదు | పాలరాయి, గ్రానైట్ మరియు 31 ఖనిజాలు మినహా, ఇతర ఖనిజాల కోసం ఉత్తర్వులు జారీ చేయడం. |
| డీఎమ్జీ | ఉత్తర్వుల కోసం సిఫార్సులతో సహా ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం. | పాలరాయి, గ్రానైట్ మరియు 31 ఖనిజాల కోసం ఉత్తర్వులు జారీ చేయడం. |

### 2.3.1 పనిచేయని లీజులకు సంబంధించిన సమాచారంలో స్థిరత్వం లేకపోవడం

మైనింగ్ లీజుల రద్దు, ల్యాప్సింగ్ కోసం వ్యవస్థలు/ప్రక్రియ యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి, 2017-18 నుండి 2021-22 వరకు అవసరమైన సమాచారం విశ్లేషించడం జరిగింది (**పట్టిక 3.2** చూడండి). 2021 డిసెంబర్ నాటికి పనిచేయనివి పెద్ద తరహా ఖనిజాల్లో 268, చిన్న తరహా ఖనిజాల్లో 2,805 లీజులు ఉన్నాయి. అయితే, 2022 సెప్టెంబర్ చివరి నాటికి అదే వరుసగా 42 మరియు 1,495కి తగ్గాయి. రెండు వేర్వేరు తేదీల్లో లీజుల సంఖ్య అకస్మాత్తుగా తగ్గడానికి గల కారణాలు రికార్డులో లేవు. ఇంకా, పనిచేయని లీజులు ఏవైనా ఉంటే వాటిని పునరుద్ధరించడానికి లేదా రద్దు చేయడానికి, ల్యాప్స్ అయిన లీజులపై బకాయిల్లో ఉన్న ఆదాయాన్ని సక్రమంగా వసూలు చేయడానికి తీసుకున్న చర్యలు రికార్డులో లేవు.

ఇంకా, చాలా మంది ఏడీఎమ్జీలు (మచ్చుకు తీసుకున్న ఎనిమిది ఏడీఎమ్జీలలో ఐదుగురు[42]) ఎటువంటి సమాచారాన్ని నిర్వహించలేదు లేదా ఈ విషయంలో అసలు సమాచారాన్ని అందించలేదు. అందువల్ల, ల్యాప్స్ అయిన మైనింగ్ లీజుల సమాచారం యొక్క ఖచ్చితత్వం విశ్లేషించలేదు.

---

40 రెండు సంవత్సరాల పాటు (పెద్ద తరహా ఖనిజాల లీజుల విషయంలో, 31 నోటిఫైడ్ చిన్న తరహా ఖనిజాలు, గ్రానైట్ మరియు పాలరాయి) లేదా ఆరు నెలలు (వరుసగా ఇతర చిన్న తరహా ఖనిజాలు) వరకు నిలిపివేయబడినది.

41 పెద్ద తరహా ఖనిజాల విషయంలో ప్రభుత్వం, గ్రానైట్ మరియు పాలరాయితో పాటు 31 జాబితా చేయబడిన చిన్న తరహా ఖనిజాల విషయంలో డీఎమ్జీ, ఇతర చిన్న తరహా ఖనిజాల విషయంలో డీడీఎమ్జీ

42 అనకాపల్లి, కడప, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం

ముగింపు సమావేశం సందర్భంగా, కోర్టు కేసుల కారణంగా గణాంకాలలో వ్యత్యాసం ఉండవచ్చు లేదా మైనింగ్‌కు అవకాశం ఉండకపోవచ్చుని అని ప్రభుత్వం పేర్కొంది (2024 మార్చి). అయితే, పనిచేయని లీజులకు సంబంధించి ప్రత్యేక కార్యచరణను నిర్వహిస్తోందనీ, పనిచేయని లీజుకు సంబంధించి నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహిస్తోందనీ, చాలా కాలంగా వాడుకలో లేని లీజుల వేలం ప్రక్రియ చేపట్టటానికి నోటీసులు జారీ చేస్తున్నామనీ తెలిపారు.

ఏదేమైనప్పటికీ, లీజుల సంఖ్య ఆకస్మికంగా తగ్గడానికి గల కారణాలను ధ్రువీకరించడానికి నిర్వహించిన ప్రత్యేక కార్యచరణ వివరాలు లేదా నెలవారీ సమీక్షా సమావేశం యొక్క వ్యవహార సంగ్రహం అందించలేదు. వివిధ స్థాయిలలో సమాచారం లేకపోవడం సమాచారం నిర్వహణ మరియు దానిపై నియంత్రణ యొక్క అసమగ్ర వ్యవస్థను సూచిస్తుంది.

### 2.3.2 పనిచేయని లీజుల రద్దు ప్రక్రియకు అసమగ్రంగా ఉన్న వ్యవస్థ

లీజులు పనిచేయని కారణంగా ఏడీఎమ్‌జీ, యర్రగుంట్ల, మూడు చిన్న తరహా మైనింగ్ ఖనిజ లీజుల రద్దు/ల్యాప్సింగ్ ప్రతిపాదనను డీఎమ్‌జీకి పంపారు (2020 ఆగస్టు నుండి డిసెంబర్ మధ్య). ఐదుగురు ఏడీఎమ్‌జీలు[43] (2012 నుండి 2021 వరకు) లీజులు పనిచేయని కారణంగా 50 పెద్ద తరహా ఖనిజ మైనింగ్ లీజుల రద్దు/లాప్సింగ్ ప్రతిపాదనలను డీఎమ్‌జీకి పంపారు.

ఏడీఎమ్‌జీలు సమర్పించిన పనిచేయని లీజులను రద్దు చేసే ప్రతిపాదనలపై డీఎమ్‌జీ ఎటువంటి చర్యను ప్రారంభించలేదని (***అనుబంధం VII*** లో వివరించినట్లు) ఆడిట్ గమనించింది. 2004 నుండి కొన్ని పెద్ద తరహా మైనింగ్ ఖనిజ లీజులు పనిచేయకుండా ఉన్నాయి. ఇంకా, ఏడీఎమ్‌జీల నుండి స్వీకరించబడిన లీజు ప్రతిపాదనల ల్యాప్సింగ్/ముగింపు లేదా పనిచేయని లీజుల రద్దుకు సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై డీఎమ్‌జీ వద్ద ఏకీకృత సమాచారం లేదు.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను (2024 జనవరి) అంగీకరిస్తూ పనిచేయని లీజులపై చర్య తీసుకోకపోవడం, ప్రక్రియ లేకపోవడం, కోవిడ్-19 మహమ్మారిలో లాక్ డౌన్ కారణంగా జాప్యం జరిగిందని పేర్కొంది.

ఇది వివిధ అధికారుల మధ్య పని చేయని లీజుల తొలగింపును పర్యవేక్షించడం, పరిశీలనా ప్రక్రియ చేపట్టడం వంటి సమగ్రంగాలేని సమన్వయ వ్యవస్థను చూపుతుంది. దీని ఫలితంగా లీజుల ఉపయోగంలో లేకుండా నిష్క్రియంగా ఉంచడం జరిగింది. నిర్ధారణంగా ఉన్న లీజుల రద్దుకు సకాలంలో నిర్ణయం తీసుకున్నట్లయితే, ఆదాయాన్ని పెంపొందించుకోవడం కోసం లీజుకు తీసుకున్న ప్రాంతాలను (చిన్న తరహా ఖనిజాలకు సంబంధించి కొత్త వేలం నియమాలు, 2022 ప్రవేశపెట్టిన తర్వాత) పెద్ద తరహా, చిన్న తరహా ఖనిజాలకు సంబంధించిన వేలం పరిధిలోకి తీసుకురావచ్చు.

## 2.4 లీజుల పునరుద్ధరణ

పెద్ద, చిన్న తరహా ఖనిజాల లీజు పునరుద్ధరణ ప్రక్రియ ఖనిజ రాయితీ (అణు, హైడ్రోకార్బన్ ఎనర్జీ ఖనిజాలు కాకుండా) నియమాలు (ఎమ్‌సీఆర్) 1960 & 2016, ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ (ఏపీఎమ్ఎమ్‌సీ) నియమాలు, 1966 & 2022 ప్రకారం **పటం 2.1**లో చూపిన విధంగా ఉండాలి.

[43] అనకాపల్లి, బనగానపల్లె, కడప, కర్నూలు, యర్రగుంట్ల

**పటం 2.1: పెద్ద తరహా మరియు చిన్న తరహా మైనింగ్ ఖనిజ లీజుల పునరుద్ధరణ ప్రక్రియ**

| పునరుద్ధరణ ప్రక్రియ | |
|---|---|
| **పెద్ద తరహా** | **చిన్న తరహా** |
| లీజు గడువు ముగియడానికి కనీసం 12 నెలల ముందు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలి (ఎమ్‌సీఆర్ 1960). | పాలరాయి, గ్రానైట్ మరియు 31 చిన్న తరహా ఖనిజాల లీజు గడువు ముగియడానికి కనీసం 12 నెలల ముందు డీఎమ్‌జీకి పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేయాలి. మిగిలిన చిన్న తరహా ఖనిజాలకు సంబంధించిన పునరుద్ధరణ కోసం డీడీఎమ్‌జీకి లీజు గడువు ముగియడానికి కనీసం 90 రోజుల ముందు దరఖాస్తులు చేయాలి. |
| పునరుద్ధరణ దరఖాస్తును రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే, అటువంటి ఉత్తర్వు ఆమోదించబడే వరకు లీజు వ్యవధిని కొంతకాలం పొడిగించినట్లు పరిగణించబడుతుంది (ఎమ్‌సీఆర్ 1960) | పునరుద్ధరణ దరఖాస్తు డీడీఎమ్‌జీ/డీఎమ్‌జీ ద్వారా పరిష్కరించబడకపోతే, లీజు వ్యవధి ఉత్తర్వు ఆమోదించే వరకు లీజు వ్యవధిని మరింత కాలం పొడిగించినట్లు పరిగణింపబడుతుంది (ఏపీఎమ్ఎమ్‌సీ నియమాలు). |
| 2016లో చట్టానికి సవరణ చేసిన తర్వాత లీజుల పునరుద్ధరణ నిబంధన చట్టం నుండి తొలగించబడింది (ఎమ్‌సీఆర్ 2016). | ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజాల వేలం నియమాలు 2022 ప్రవేశ పెట్టిన తర్వాత కూడా పునరుద్ధరణకు సంబంధించిన నిబంధనలు ఇప్పటికీ అమలులో ఉన్నాయి. |
| లీజు వ్యవధి ముగిసిన తర్వాత లీజులు వేలం వేయాలి (ఎమ్ఎమ్‌డీఆర్ సవరణ చట్టం, 2015). | |

## 2.4.1 పునరుద్ధరణ దరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ చేపట్టడానికి సమర్థవంతమైన యంత్రాంగం, సమాచారం లేకపోవడం

(ఎ) ఏపీఎమ్ఎమ్‌సీ నియమాలు, 1966 ప్రకారం, లీజు గడువు ముగియడానికి 12 నెలల ముందు లీజుదారు నుండి స్వీకరించిన పునరుద్ధరణ దరఖాస్తును లీజు వ్యవధి ముగిసేలోపు పరిష్కరించాలి. లీజుదారుడు ఆధీన సమయంలో నిబంధనల కట్టుబడి, వాటిని ఉల్లంఘించకుండా ఉన్నట్లైతే, 20 సంవత్సరాలకు మించని కాలానికి డీఎమ్‌జీ పునరుద్ధరణను మంజూరు చేస్తుంది.

పునరుద్ధరణ దరఖాస్తుల (చిన్న తరహా ఖనిజాల విషయంలో) పరిష్కారం కోసం వ్యవస్థలు/ప్రక్రియ యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి, 2017-22 మధ్య కాలానికి సంబంధించిన ఎంపిక చేసిన ఏడీఎమ్‌జీలు/డీడీఎమ్‌జీలు మరియు డీఎమ్‌జీలలో అవసరమైన సమాచారాన్ని[44] కోరడం జరిగింది.

లీజుల పునరుద్ధరణపై సంబంధించిన పూర్తి సమాచారాన్ని[45] ఏడీఎమ్‌జీ యర్రగుంట్ల మాత్రమే నిర్వహించారని, ఇతర ఏడీఎమ్‌జీలు సమాచారాన్ని నిర్వహించలేదని ఆడిట్ గుర్తించింది. ఏడీఎమ్‌జీ విజయవాడ లీజుల పునరుద్ధరణపై పాక్షిక సమాచారాన్ని నిర్వహించింది. యర్రగుంట్లలో 44 దరఖాస్తులు రాగా నాలుగింటికి మాత్రమే పునరుద్ధరణ మంజూరు కాగా, 19 తిరస్కరణకు గురికాగా, 21 దరఖాస్తులు పునరుద్ధరణ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. విజయవాడలో 46 దరఖాస్తులకుగాను 10 దరఖాస్తులకు మాత్రమే పునరుద్ధరణ మంజూరైంది. అదేవిధంగా, డీడీఎమ్‌జీలలో, 135 దరఖాస్తులలో 31 పునరుద్ధరణ కాగా 47 దరఖాస్తులు ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి (***అనుబంధం VIII*** లో వివరించినట్లు). పునరుద్ధరణల ఆమోదంలో పెండింగ్ మరియు జాప్యానికి గల కారణాలు రికార్డులో లేవు.

డీఎమ్‌జీ మొత్తం రాష్ట్రం కోసం దరఖాస్తుల పునరుద్ధరణ స్థితిని గురించి సమాచారాన్ని నిర్వహించలేదు, బదులుగా ఆడిట్ అభ్యర్థన మేరకు అవసరమైన సమాచారాన్ని అందించమని యూనిట్ కార్యాలయాలను డీఎమ్‌జీ అభ్యర్థించారు.

సమాచార లభ్యత లేనప్పుడు, పునరుద్ధరణ దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించి వ్యవస్థ యొక్క ప్రభావాన్ని నిర్ధారించడం సాధ్యం కాదు. పునరుద్ధరణ దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకునే వరకు లీజు కొనసాగుతుందని భావించినందున

44 స్వీకరించిన దరఖాస్తుల సంఖ్య, పునరుద్ధరణ మంజూరు చేయబడింది, దరఖాస్తు తిరస్కరించబడింది మరియు దరఖాస్తు పెండింగ్‌లో ఉంది

45 అనకాపల్లి, బనగానపల్లె, కడప, కర్నూలు, నందిగామ మరియు విశాఖపట్నం

తిరస్కరించబడిన లీజుల సంఖ్యను, దరఖాస్తు తిరస్కరణ వరకు సేకరించిన ఖనిజాల పరిమాణాన్ని ఆడిట్ లెక్కించ లేకపోయింది.

(బి) పునరుద్ధరణ దరఖాస్తును పరిష్కరించడానికి సంబంధించిన నియమాలు దాని సొంత నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. ఎందుకంటే లీజు వ్యవధి ముగిసేలోపు శాఖ ద్వారా పునరుద్ధరణ దరఖాస్తును పరిష్కారించాల్సి ఉంటుంది, లీజులను దరఖాస్తు పరిష్కరించే వరకు కొనసాగుతాయని భావించే ఒక నిబంధన కూడా ఉంది. రూపొందించబడిన నియమాలు, నిబంధనలు వ్యవస్థ పనితీరులో మెరుగైన నియంత్రణను తీసుకురావాలి.

ఏది ఏమైనప్పటికీ, లీజుల పునరుద్ధరణ దరఖాస్తు పరిష్కారించే వరకూ లీజులు కొనసాగిస్తున్నట్లు భావించాలన్న నియమం, పునరుద్ధరణలో అసమర్థతలను ప్రోత్సహిస్తున్నట్లు పై వాటి నుండి చూడవచ్చు. పునరుద్ధరణ దరఖాస్తు పరిష్కారంలో శాఖ ఆలస్యం, అనర్హమైన ఖనిజాల మైనింగ్‌కు దారి తీస్తుంది. ఇది **పేరా సం.3.1.4 (ఎ)** కింద విషయ పరిశీలన సం.4లో చర్చించినట్లుగా దరఖాస్తు తిరస్కరణకు గురికావచ్చు.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, వేలం విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత (2022 మార్చి) లీజులన్నీ పునరుద్ధరణగా పరిగణించబడతాయనీ ప్రభుత్వం తెలిపింది. తదనంతరం, లీజుదారు పునరుద్ధరణకు వెళితే, లీజుదారుడు తప్పనిసరి అద్దెకు 10 రెట్లు చెల్లించాలి, అదనపు అద్దె చెల్లించిన తర్వాత మాత్రమే లీజు పునరుద్ధరణకు అనుమతించబడుతుంది.

## 2.4.2 అనర్హమైన పెద్ద తరహా ఖనిజాల మైనింగ్ లీజుల కొనసాగింపు

పెద్ద తరహా మైనింగ్ ఖనిజాల లీజుల కోసం, భారత ప్రభుత్వం 2015 జనవరిలో గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ), 1957 చట్టం సవరించింది (సవరణ చట్టం, 2015). సెక్షన్ 8(ఎ) ప్రకారం, అన్ని మైనింగ్ లీజులు 2015 సవరణ చట్టం ప్రారంభమైన తేదీ నుండి 50 సంవత్సరాల కాలానికి మంజూరు చేయబడతాయి. సవరణ చట్టం 2015, ప్రారంభానికి ముందు మంజూరు చేయబడిన అన్ని మైనింగ్ లీజులు 50 సంవత్సరాలకు మంజూరు చేయబడినవిగా పరిగణించబడతాయి. లీజు వ్యవధి ముగిసిన తర్వాత, ఈ చట్టంలో పేర్కొన్న విధానం ప్రకారం లీజు వేలానికి ఉంచబడుతుంది.

ఇంకా, సెక్షన్ 10(ఏ)(2)(సి) ప్రకారం మైనింగ్ లీజు మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వం మునుపటి ఆమోదాన్ని తెలియజేసినట్లయితే లేదా మైనింగ్ లీజును మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పత్రం (ఎల్ఓఐ) జారీ చేసినట్లయితే, 2015 సవరణ చట్టం ప్రారంభానికి ముందు, 2015 మునుపటి ఆమోదం లేదా ఎల్ఓఐ యొక్క నిబంధనలకు లోబడి సవరణ చట్టం ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరాల వ్యవధిలో మైనింగ్ లీజు మంజూరు చేయబడుతుంది.

నాలుగు ఏడీఎమ్‌జీలలో[46], 14 లీజులు (***అనుబంధం IX*** లో వివరించిన విధంగా) 1987 జూలై నుండి 2014 ఆగస్టు వరకు లీజు గడువు ముగిసినా, 2015 నిబంధనల ప్రకారం వేలం ద్వారా కేటాయింపు కోసం రద్దు చేయడం లేదా పునరుద్ధరించడం జరగలేదని ఆడిట్ గుర్తించింది. 2015 జనవరికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఈ లీజులకు సంబంధించిన ఎల్ఓఐని కూడా జారీ చేయలేదు. అయితే, ఇవి చట్ట నిబంధనలకు విరుద్ధంగా లీజుదారుల స్వాధీనంలో చూపబడ్డాయి. ఇంకా, 14 లీజులలో 12 లీజులుకు 1987 జూలై నుండి 2007 జూన్ మధ్య గడువు ముగిశాయి. మిగిలిన రెండు లీజుల కోసం పునరుద్ధరణ దరఖాస్తులు స్వీకరించబడలేదు లేదా ఎల్ఓఐని జారీ చేయలేదు.

దీనికి సంబంధించి, ఆడిట్ మూడు కేసులను క్షుణ్ణంగా పరిశీలించింది మరియు పరిశీలనలు క్రింది విధంగా వివరించబడ్డాయి.

[46] బనగానపల్లె, కడప, కర్నూలు మరియు యర్రగుంట్ల

**సందర్భ పరిశీలన 3**

(ఎ) అనేక ఖనిజాల[47] వెలికితీత కోసం లీజుదారునికి[48] 20 సంవత్సరాల కాలానికి (2002 డిసెంబర్ వరకు) 1000 ఎకరాల ప్రభుత్వ భూమిలో మైనింగ్ లీజు (1982 డిసెంబర్) మంజూరు చేయబడింది. ఇంతలో, తెలుగు గంగ కాలువ పథకము (టీజీసీపీ) కు ఆ భూమిని కేటాయించడం కోసం 130 ఎకరాల భూమిని లీజుదారు నుండి రద్దు చేశారు (2001 జూన్). టీజీసీపీ నిర్మాణం కారణంగా, లీజుదారుడు 1998 ఏప్రిల్ నుండి 2002 మార్చి వరకు మిగిలిన భూమిని కూడా ఉపయోగించుకోలేకపోయాడు. రాష్ట్ర ప్రభుత్వం (2003 ఫిబ్రవరి) ఉత్తర్వులు జారీ చేసి మిగిలిన 870 ఎకరాల భూమి లీజును 2006 డిసెంబర్ వరకు నాలుగేళ్లపాటు పొడిగించింది.

పొడిగించిన లీజు వ్యవధి ముగిసేలోపు, లీజుదారు ఏడీఎమ్‌జీ కడపలో (2005 నవంబర్) పునరుద్ధరణ దరఖాస్తును దాఖలు చేశారు. ఐబీఎమ్‌చే ఆమోదించబడిన 2006-07 నుండి 2010-11 వరకు లీజుదారుడు మైనింగ్ ప్రణాళికను సమర్పించినందున పునరుద్ధరణ మంజూరు కోసం ఏడీఎమ్‌జీ (2006 మార్చి) డీఎమ్‌జీకి తెలియజేసింది. డీఎమ్‌జీ ద్వారా లీజు పునరుద్ధరణ మంజూరు వివరాలు రికార్డులో లేవు. లీజుకు తీసుకున్న ప్రాంతం చుట్టూ సరిహద్దు స్తంభాలను ఏర్పాటు చేయాలని ఏడీఎమ్‌జీ లీజుదారుని (2010 మే) అభ్యర్థించారు. తెలుగు గంగ కాలువ మొత్తం ప్రాంతం మీదుగా వెళుతున్నందున రెవెన్యూ శాఖ భూమిని రీసర్వే చేయకుండా సరిహద్దులు నిర్ణయించలేమని లీజుదారుడు (2010 జూన్) తెలిపారు.

ప్రొద్దుటూరు జిల్లా అరణ్య విభాగాధికారి కలెక్టరుకు (2014 జనవరి) వివరణాత్మక నివేదికను సమర్పించారనీ జిల్లా కలెక్టరు, కడప (2014 జనవరి) తెలిపారు. దాని ప్రకారం ఈ ప్రాంతం "శ్రీలంకమల్లేశ్వర వన్యప్రాణుల అభయారణ్యం, ప్రొద్దుటూరు పరిధి"లోకి వస్తుందనీ, కాబట్టి మైనింగ్ లీజును రద్దు చేయాలని అభ్యర్థించారు. అయితే దీనికి సంబంధించి తీసుకున్న తుది చర్యలు కూడా రికార్డుల్లో లేవు.

తదనంతరం, భారత ప్రభుత్వం (2015 మార్చి) గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నిబంధనలు) సవరణ చట్టం, 2015 జారీ చేసింది. చట్టం 2015లోని సెక్షన్ 8(3) ప్రకారం, చట్టం ప్రారంభానికి ముందు మంజూరు చేయబడిన అన్ని మైనింగ్ లీజులు 50 సంవత్సరాల కాలానికి మంజూరు చేయబడినట్లుగా పరిగణింపబడతాయి. దీని ప్రకారం, 2032 డిసెంబర్ వరకు (1982 నుండి) లీజు పొడిగింపు కోసం ఏడీఎమ్‌జీ (2015 జూలై) డీఎమ్‌జీకి సిఫార్సు చేసింది. మంజూరు చేసిన పొడిగింపు వివరాలు రికార్డులో లేవు.

ఇంతలో, మైనింగ్ ప్రణాళిక ఆమోదం కోసం లీజుదారుడు (2015 ఏప్రిల్) ఐబీఎమ్‌ని సంప్రదించాడు. లీజు ప్రాంతాన్ని గుర్తించకపోవడం, అన్వేషణలో వ్యత్యాసం వంటి కారణాలతో మైనింగ్ ప్రణాళికలను ఐబీఎమ్ తిరస్కరించింది (2015 ఆగస్టు) ఆమోదించబడిన మైనింగ్ ప్రణాళిక లేకుండా లీజుపై పని చేయడం ఎమ్‌సీడీఆర్, 1988లోని నియమం 13(1)ని ఉల్లంఘించినట్లు పేర్కొంది.

లీజుదారుడు 2015-16 సంవత్సరానికి ₹41.30 లక్షల ఖనిజ ఆదాయాన్ని (తప్పనిసరి అద్దె, ఉపరితల అద్దె, ఉపరితల అద్దెపై పన్ను, వడ్డీ) చెల్లించకపోవడంతో అనుమతుల జారీ నిలిపివేయబడింది. ఖనిజ ఆదాయ బకాయిలు 2017 మార్చి నాటికి ₹44.78 లక్షలకు పెరిగాయి.

చివరకు, 2018 మార్చిలో లీజుకు తీసుకున్న ప్రాంతంపై రీ సర్వే పూర్తి చేసి 870 ఎకరాల మైనింగ్ లీజు విస్తీర్ణాన్ని గుర్తించారు. ఇంతలో, లీజుదారు మరణించారు (2018 సెప్టెంబర్). తత్ఫలితంగా, ఏడీఎమ్‌జీ (2018 డిసెంబర్) మైనింగ్ లీజు యొక్క మొదటి లీజుదారుని వారసుడిని[49] లీజుదారుగా ప్రకటించింది. ఏడీఎమ్‌జీ ఆలస్యంగా (2019 జనవరి) డీఎమ్‌జీ సిఫార్సును తెలియజేస్తూ సవరించిన స్కెచ్/సర్వే ఆధారంగా 870 ఎకరాల విస్తీర్ణంలో 2006 డిసెంబరు నుండి 20 సంవత్సరాల కాలానికి మైనింగ్ లీజు యొక్క మొదటి పునరుద్ధరణను

47 కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు గ్రామంలోని సర్వే నెంబర్ 569లో చైనా మట్టి, తెల్లటి మట్టి, సున్నపురాయి, నల్ల పాలరాయి, తెల్లటి పొట్టు మరియు పసుపు పచ్చని మట్టి

48 వి. సూర్య ప్రకాష్

49 వి. జశ్వంత్ (ఎస్/ఓ. వి. సూర్య ప్రకాష్) స్వర్గీయ శ్రీ వి. సూర్య ప్రకాష్ వారసుడు

పరిగణించాలని, లీజు వ్యవధిని ఆ తేదీ నుండి 50 సంవత్సరాలు వరకు లీజుదారు వారసుడు పేరుపై లీజును పొడిగించాలని పేర్కొంది.

ఏడీఎమ్‌జీ, ప్రాంతం తనిఖీ చేసిన తర్వాత (2021 జూలై), లీజుదారు చేసిన అతిక్రమణలు, ఉల్లంఘనలను[50] గమనించి, 2021-22 సంవత్సరానికి లీజుదారు ముందస్తు చెల్లింపు చేయనందున, మైనింగ్ లీజు రద్దు కోసం డీఎమ్‌జీకి ప్రతిపాదన (2021 ఆగస్టు) పంపారు. తప్పనిసరి అద్దె, ఖనిజ ఆదాయ బకాయిలు 2021 మార్చి నాటికి ₹1.09 కోట్లుగా ఉన్నాయి.

ఆడిట్ గమనించిందేమనగా:

- ఎమ్‌సీఆర్ నియమాలు 1960, నియమం 22(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితమైన ప్రయోజనం కోసం ఖచ్చితమైన ప్రాంతాన్ని మంజూరు చేయడానికి నిర్ణయం తీసుకుని, అటువంటి నిర్ణయాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయాలి. మంజూరు చేయవలసిన ఖచ్చితమైన ప్రాంతం గురించి రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాచారం అందిన తర్వాత, దరఖాస్తుదారుడు ఆరు నెలల వ్యవధిలో లేదా రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన ఇతర వ్యవధిలో మైనింగ్ ప్రణాళికలను సమర్పించాలి.

అయితే, 130 ఎకరాల భూమిని టీజీసీపీ కోసం బదిలీ చేసిన విషయం (2001 జూన్‌లో) ఆ శాఖకు తెలిసినప్పటికీ, 870 ఎకరాల భూమిని లీజుదారుకు అనుకూలంగా శాఖ రీసర్వే చేసి, గుర్తించలేదు, అనుబంధ ఒప్పందం చేసుకోలేదు. లీజుదారు సమర్పించిన (2005 నవంబర్) పునరుద్ధరణ దరఖాస్తు ఆమోదించకుండానే 2006 డిసెంబర్ నుండి 2012 సెప్టెంబర్ వరకు ఖనిజాలను వెలికితీసేందుకు లీజుదారుడిని శాఖ అనుమతించింది.

- లీజు ప్రాంతాన్ని గుర్తించని కారణంగా ఐబీఎమ్ మైనింగ్ ప్రణాళికలను తిరస్కరించినప్పటికీ (2015 ఆగస్టు), లీజు ప్రాంతాన్ని గుర్తించడానికి లేదా లీజును రద్దు చేయడానికి శాఖ ఎటువంటి చర్యను ప్రారంభించలేదు.

- మొత్తం ఖనిజాలు ఉన్న ప్రాంతాన్ని నిష్క్రియంగా ఉంచబడి, గనులు నిర్వహించకుండా నిలిపి వేయబడ్డాయి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లింది. 2015 నుండి బకాయిలు చెల్లించనప్పటికీ, లీజుదారుడు ఉల్లంఘనలకు పాల్పడినప్పటికీ, మైనింగ్ లీజును జనవరి 2024 తేదీ నాటికీ రద్దు చేయలేదు. గుర్తించిన రాబడి బకాయిల వివరాలు రికార్డులో లేవు.

- 2018లో బకాయిలు చెల్లించనందున, లీజు రద్దు చేయాలని ఏడీఎమ్‌జీ ప్రతిపాదనలు పంపింది. తదనంతరం, 2019లో, లీజుదారుని వారసుడికి అనుకూలంగా డీమ్డ్ పొడిగింపు కోసం సిఫార్సు చేసింది. 2021లో, ఏడీఎమ్‌జీ గమనించిన ఉల్లంఘనల[51] కారణంగా లీజు రద్దు చేసేందుకు డీఎమ్‌జీకి ప్రతిపాదనలు పంపింది.

వేర్వేరు సమయాల్లో చేసిన వివిధ ప్రతిపాదనలు, లీజుకు తీసుకున్న ప్రాంతం యొక్క సరిహద్దుల సమస్యను పరిష్కరించడంలోనూ, లీజును కొనసాగించడం లేదా రద్దు చేయడం అనే విషయంలో శాఖకు నిబద్ధత లేకపోవడాన్ని చూపిస్తుంది. దీంతో ఆదాయం రాకుండా భూములు నిరుపయోగంగా మారాయి.

50 లీజుదారుడు 2015 ఏప్రిల్ నుండి ఆరు సంవత్సరాలకు పైగా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించలేదు మరియు లీజుదారుడు 2015 మే నుండి డిస్పాచ్ అనుమతులను పొందలేదు.

51 ఆరు సంవత్సరాలకు పైగా పనిచేయకపోవడం, 2015 నుండి డిస్పాచ్ అనుమతి పొందకపోవడం, ఈసీ, సీఎఫ్ఈ, సీఎఫ్ఓ మరియు పెండింగ్ బకాయిలు లేకపోవడం మొదలైనవి

| | |
|---|---|
| **(బి)** | మైనింగ్ కోసం ఒక లీజుదారుడుకి[52] 20 సంవత్సరాల కాల వ్యవధితో (2007 జూన్ వరకు) 7.45 హెక్టార్ల మేరకు లీజు మంజూరు చేయబడింది (1987 జూన్). తదనంతరం, నిర్ణీత తేదీ తర్వాత మరో 20 సంవత్సరాల అదనపు కాలానికి లీజు పునరుద్ధరణ కోసం లీజుదారుడు (2006 ఆగస్టు) దరఖాస్తు చేసుకున్నాడు. ఏడీఎమ్‌జీ (2008 జూన్) లీజు పునరుద్ధరణ తిరస్కరణ ప్రతిపాదనలను డీఎమ్‌జీకి సమర్పించింది. డీఎమ్‌జీ తీసుకున్న చర్యలు రికార్డులో లేవు. ఇంకా, లీజుదారుడు 2004 నవంబర్ నుండి మైనింగ్ లీజును నిర్వహించనందున, ఏడీఎమ్‌జీ లాప్స్ ప్రతిపాదనలను (2012 అక్టోబర్) డీఎమ్‌జీకి సమర్పించింది. ఇంకా, ఏడీఎమ్‌జీ లీజు[53]ను పొడిగింపు కోసం పరిగణించకూడదని (2018 నవంబర్) ప్రతిపాదించింది. అయితే, 2022 మార్చి నాటికి ప్రతిపాదనలపై డీఎమ్‌జీ ఎటువంటి చర్య తీసుకోలేదు. |
| **(సి)** | ఒక లీజుదారుకు[54] (1978 మే) 20 సంవత్సరాల కాలానికి (1998 ఏప్రిల్ వరకు) 20.785 హెక్టార్ల విస్తీర్ణంలో సున్నపురాయి కోసం మైనింగ్ లీజు మంజూరు చేయబడింది. లీజు పునరుద్ధరణ కోసం లీజుదారు దరఖాస్తు దాఖలు చేశారు (1997 ఫిబ్రవరి). ఈ విషయంలో శాఖ తీసుకున్న చర్యలు రికార్డుల్లో లేవు. లీజుదారు 2000 నుండి కార్యకలాపాలను నిలిపివేసినందున, ఏడీఎమ్‌జీ 2002 నవంబర్ నుండి లీజు రద్దు కోసం 2012 ఆగస్టులో ఆలస్యంగా డీఎమ్‌జీకి ప్రతిపాదనలు పంపింది. అయినా డీఎమ్‌జీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంకా, లీజు అమలులో లేనందున, మైనింగ్ ప్రణాళిక, ఈసీ మరియు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించనందున డీమ్డ్ పొడిగింపును పరిగణించ వద్దని ఏడీఎమ్‌జీ ప్రతిపాదించింది (2018 ఏప్రిల్). అయినా ఇప్పటి వరకు ఆ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.<br><br>(బి) మరియు (సి) రెండింటిలోనూ పునరుద్ధరణ దరఖాస్తును తిరస్కరించడానికి ఏడీఎమ్‌జీ ప్రతిపాదనలు పంపినప్పటికీ, లీజులను రద్దు చేయడానికి డీఎమ్‌జీ చర్య తీసుకోలేదని ఆడిట్ గుర్తించింది. |

పైన పేర్కొన్న సందర్భాలలో, సవరించిన చట్టం, 2015 ప్రకారం లీజును రద్దు చేసి వేలానికి వెళ్లే బదులు, అర్హత లేని లీజుదారులు మైనింగ్ ప్రాంతాలను తమ స్వాధీనంలో ఉంచుకునేందుకు శాఖ అనుమతించింది. శాఖ నిష్క్రియాపరత్వం వల్ల సదరు స్థలాల వేలం పాటను శాఖ అడ్డుకోవడమే కాకుండా ఆదాయాన్ని కూడా కోల్పోయింది.

ఎమ్ఎమ్‌డీఆర్ చట్టం, 2015లోని సెక్షన్ 8(ఎ)(5) ప్రకారం ఎనిమిది లీజులకు[55] సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వు (2023 జనవరి)[56] ప్రకారం 50 సంవత్సరాల పాటు లీజు వ్యవధి పొడిగించబడిందని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2024 జనవరి). మిగిలిన లీజులపై నిబంధనల ప్రకారం ఇంకా చర్యలు తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

అయితే, లీజుల పునరుద్ధరణ కోసం జారీ చేసిన ఉత్తర్వుల కాపీలను ప్రభుత్వం ఆడిట్‌కు అందజేయలేదు. ఇంకా, సరైన చర్యలు తీసుకోకుండానే అనర్హుల లీజులు కొనసాగుతున్నాయని స్పష్టమైంది.

***సిఫార్సు 2.5: కాలానుగుణంగా అమలులో లేని లీజులను సమీక్షించి, మైనింగ్ ప్రాంతాలను పునఃప్రారంభించి, లీజు వ్యవధికి మించి జరిగే అనధికారక మైనింగ్ కార్యకలాపాలను నివారించడానికి లీజు వ్యవధి లోపల లీజులను గనులు మరియు భూగర్భ శాఖ పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి.***

### 2.4.3 లీజు ఒప్పందాలను నమోదు చేయకపోవడం

గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) 2015 సవరణ చట్టంలోని సెక్షన్ 8ఏ (5) ప్రకారం ఖనిజాన్ని క్యాప్టివ్ ప్రయోజనం కోసం ఉపయోగించినప్పుడు, లీజు వ్యవధిని పొడిగించాలని మరియు 2030 మార్చితో, ముగిసే కాలం వరకు పొడిగించినట్లు భావించాలని నిర్దేశిస్తుంది. ఇది చివరిగా చేసిన పునరుద్ధరించబడిన కాలం ముగిసిన తేదీ నుండి లేదా

52 వేముల మండలం శ్రీమతి వేల్పుల గ్రామానికి చెందిన సున్నపురాయి (సర్వే నంబర్ 545/4) కోసం వి. కృష్ణవేణి

53 లీజు అమలులో లేనందున, మైనింగ్ ప్రణాళిక, ఈసీ మరియు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు లేవు

54 వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన శ్రీ ఎస్. ఏ. సలీమ్ (సర్వే. నెం. 279/1, 284 & 292/బి)

55 మెస్సర్స్ పాణ్యం సిమెంట్స్ & మినరల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు వి. సూర్య ప్రకాష్

56 జీ.ఓ.ఎమ్ఎస్.నెం.5, పరిశ్రమలు & వాణిజ్య శాఖ (ఎమ్.III), తేదీ 25.01.2023

పునరుద్ధరణ వ్యవధి పూర్తయ్యే వరకు, ఏదైతే అది లేదా అటువంటి లీజు మంజూరు చేసిన తేదీ నుండి యాభై సంవత్సరాల వ్యవధికి, ఏది తరువాత అయితే అది అమలులోకి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవరించిన[57] (2022 మార్చి) ఏపీఎమ్ఎమ్సీ 1966 నిబంధనలలోని నియమం 4 ప్రకారం ప్రస్తుతమున్న అన్ని చిన్న తరహా మైనింగ్ ఖనిజ లీజులను 2023 మార్చి 31 వరకు పొడిగించింది.

ఖనిజ రాయితీ నియమాలు (ఎమ్సీఆర్), 2016 యొక్క నియమం 7(13) ప్రకారం, మైనింగ్ లీజును ప్రారంభించే తేదీ మైనింగ్ లీజు దస్తావేజు నమోదు చేసిన తేదీ నుండి ఉండాలి. లీజు దస్తావేజును పెద్ద తరహా ఖనిజాలకు లీజు మంజూరు/పునరుద్ధరణ తేదీ నుండి 30 రోజులలోపు, గ్రానైట్, పాలరాయి మరియు 31 ఖనిజాలకు సంబంధించి 60 రోజులు, ఇతర ఏ చిన్న తరహా ఖనిజాలకు సంబంధించి 90 రోజులలోపు ఒప్పందాలు జరగాలి. ఇంకా, భారతీయ రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 17 ప్రకారం, ఒక సంవత్సరం వ్యవధికి మించిన ఏదైనా లీజు తప్పనిసరిగా నమోదు చేయబడాలి. భారతీయ స్టాంప్ చట్టం[58], చట్టంలో పేర్కొన్న విధంగా, లీజు కాలాన్ని బట్టి నిర్దేశించిన ధరలకు తప్పనిసరిగా లీజులపై స్టాంప్ డ్యూటీ [59] వసూలు చేయాలి..

2017-18 లో ఆడిట్ గమనించిందేమనగా:

- ఎంచుకున్న ఎనిమిది ఏడీఎమ్జీలలోని నాలుగు ఏడీఎమ్జీలలో, 148 సున్నపురాయి (పెద్ద తరహా ఖనిజ) లీజులలో 31 లీజుల ఒప్పందాలు జరగలేదు, రిజిస్ట్రేషన్ చట్టం క్రింద నమోదు చేయలేదు (***అనుబంధం X (ఏ)*** లో వివరించినట్లు). దీని ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము రూపేణా ఖజానా ₹16.25 కోట్ల మేర ఆదాయం కోల్పోయింది.

- ఎనిమిది ఎంచుకున్న ఏడీఎమ్జీలలోని రెండు ఏడీఎమ్జీలలో, 503 చిన్న తరహా మైనింగ్ ఖనిజ లీజులలో 37 లీజుల ఒప్పందాలు జరగలేదు, రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదు చేయలేదు (***అనుబంధం X (బి)*** లో వివరించిన విధంగా). దీని ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము రూపేణా ఖజానా ₹32.95 లక్షల ఆదాయాన్ని కోల్పోయింది.

ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన తర్వాత లీజు ఒప్పందాలు చేస్తామని (కడప, కర్నూలు, బనగానపల్లి) సంబంధిత ఏడీఎమ్జీలు సమాధానమిచ్చారు.

- రాష్ట్రంలో లీజుల కోసం ఎన్ని ఒప్పందాలు జరిగాయి/జరగలేదు అనే సమాచారం డీఎమ్జీ వద్ద లేదు.

ముగింపు సమావేశం సందర్భంగా, ఈ సమస్యను పరిశీలిస్తామని ప్రభుత్వం (2024 మార్చి) పేర్కొంది.

అందువల్ల, లీజు ఒప్పందాలను నమోదు చేయకపోవడం రాష్ట్ర ఖజానాకు రాబడిని రాకుండా చేయడమే కాకుండా, లీజుదారుల ఒప్పంద బాధ్యతలను ఉల్లంఘించేలా చేస్తుంది. ఇంకా, డీఎమ్జీ కార్యాలయంలో సమాచారాన్ని నిర్వహించకపోవడం శాఖలో పర్యవేక్షణ యంత్రాంగం, నియంత్రణలు సమర్థమైనవిగా లేవని సూచిస్తోంది.

***సిఫార్సు 2.6: ఖజానా ఆదాయం కోల్పోకుండా ఉండేందుకు, అన్ని మైనింగ్ ఒప్పందాలు చేసి, స్టాంప్ చట్టం కింద నమోదయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.***

[57] జీ.ఓ.ఎమ్ఎస్.నెం.13, పరిశ్రమలు & వాణిజ్య శాఖ (ఎమ్.III), తేదీ 14.03.2022

[58] ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ మరియు 10 సంవత్సరాల వరకు లీజు కాలానికి: సగటు వార్షిక అద్దె (ఏఏఆర్)పై రెండు శాతం, 10 సంవత్సరాల కంటే ఎక్కువ మరియు 20 సంవత్సరాల వరకు లీజు వ్యవధికి: ఏఏఆర్ పై ఆరు శాతం, 20 సంవత్సరాల కంటే ఎక్కువ మరియు అంతకంటే ఎక్కువ లీజు కాలానికి 30 సంవత్సరాలు: ఏఏఆర్ పై 15 శాతం మరియు 30 సంవత్సరాల కంటే ఎక్కువ లీజు కాలానికి: మార్కెట్ విలువలో నమోదు రుసుములో మూడు శాతం ఏఏఆర్ పై 0.1 శాతం.

[59] జాబితా I-ఏలోని ఇండియన్ స్టాంప్ చట్టం, 1899లోని అధికరణం 31

# అధ్యాయం III

# ఖనిజాల తవ్వకం మరియు అనుబంధ రాబడి

పేజీలు 27 – 43



# అధ్యాయం III

## ఖనిజాల తవ్వకం మరియు అనుబంధ రాబడి

గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా, పర్యావరణ అనుమతి లేకుండా పేర్కొన్న పరిమాణం కంటే ఎక్కువ పరిమాణంలో ఖనిజాలను తవ్వకానికి శాఖ అనుమతించింది. ప్రభుత్వ పనులకు అవసరమైన ఖనిజాలను గనులు మరియు భూగర్భ శాఖ నుంచి అవసరమైన అనుమతి ధ్రువపత్రాలు లేకుండానే వెలికితీశారు. తత్ఫలితంగా, వినియోగ శాఖల నుండి స్వీకరించాల్సిన సీనరేజి రుసుము యొక్క పరిమాణం తెలియదు మరియు ఖనిజాల అక్రమ తవ్వకాలకు అవకాశం కల్పిస్తుంది. ఖనిజ ఆదాయ అంచనా మరియు డిమాండ్ సేకరణ బకాయి, ఖనిజాల రకాలు, సేకరించిన పరిమాణం, అందుకున్న రాబడి మరియు పెండెన్సీకి సంబంధించిన ముఖ్యమైన రికార్డులు మాన్యువల్‌గా లేదా డిజిటల్‌గా నిర్వహించలేదు. వార్షిక పరిహార రుసుము, తప్పనిసరి అద్దెను పెంచిన ధరను బట్టికాక, తగ్గించిన వసూలు లేక అసలు వసూలు చేయకపోవటం జరిగింది. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వివరణ ఇచ్చినప్పటికీ చిన్న తరహా ఖనిజాలను పెద్ద తరహా ఖనిజాలుగా పరిగణించారు. తత్ఫలితంగా ఆదాయాన్ని కోల్పోయింది. ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినప్పుడు మరియు గని మూసివేత ప్రణాళికను నెరవేర్చని పక్షంలో, భద్రతా పూచీకత్తు మరియు ఆర్థిక హామీ సేకరణ యొక్క లక్ష్యం నిరోధకంగా పనిచేయడానికి ఉద్దేశించబడింది. అయితే, పూచీకత్తు ధరావతులో తక్కువ వసూలు లేదా జప్తు చేయకపోవడం జరిగింది.

లీజుదారుడు అవసరమైన చట్టబద్ధమైన అనుమతులు, మైనింగ్ ప్రణాళిక ఆమోదం, సమర్థాధికారి ద్వారా లీజు మంజూరు చేసిన తర్వాత గనుల నుండి ఖనిజాలను తవ్వే ప్రక్రియ ప్రారంభిస్తారు. మైనింగ్ ప్రణాళికలో నిర్ణయించబడిన వార్షిక పరిమాణం గనుల నుండి వెలికితీయడానికి, రవాణా చేయడానికి గరిష్ఠంగా అనుమతించబడిన ఖనిజ పరిమాణం.

లీజు దస్తావేజు రిజిస్ట్రేషన్ సమయంలో లీజుదారులు ముందస్తుగా పూచీకత్తు ధరావతు చెల్లించాలి. లీజు ఒప్పంద సమయంలో లీజుదారు, తదుపరి లీజు సంవత్సరాలకు ముందస్తు అద్దెను మొదటి సంవత్సరానికి తప్పనిసరి అద్దె[60]ను చెల్లిస్తారు. ఖనిజాలను వెలికితీసిన తర్వాత, పర్మిట్ పొందేటప్పుడు[61], లీజుదారులు మొత్తం ప్రతిపాదిత ఖనిజ పరిమాణం మరియు రకంపై కన్సిడరేషన్[62] మొత్తం, సీనరేజి రుసుమును/రాయల్టీ మరియు అన్వేషణ నిధి (ఎన్ఎమ్ఈటీ మరియు మెరిట్) జిల్లా ఖనిజ నిధి[63] (డీఎమ్ఎఫ్) మొదలైన వాటిని చెల్లించాలి.

ఖనిజాల తవ్వకం కోసం అనుమతుల మంజూరు, ఆదాయాల వసూళ్ళు, మైనింగ్ లీజుల తనిఖీ మొదలైన వాటిలలో గనులు మరియు భూగర్భ శాఖ మరియు ఇతర నియంత్రణ అధికారుల పాత్ర **పటం 3.1**లో చూపబడింది.

60 తప్పనిసరి అద్దె అనేది వివిధ ఖనిజాల కోసం పేర్కొన్న ధరల వద్ద లీజుకు చెల్లించాల్సిన కనీస మొత్తం

61 ఖనిజాన్ని పంపడానికి లీజుదారు తీసుకున్న అనుమతిని పర్మిట్ అంటారు

62 (పునరావాసం/ఉపాధి, ఆరోగ్య మౌలిక సదుపాయాలు మొదలైన వాటిని అందించడం ద్వారా విపత్తు మరియు అంటువ్యాధి ప్రభావాన్ని తగ్గించడానికి చిన్న తరహా ఖనిజాల కోసం అనుమతిని జారీ సమయంలో జీ.ఓ.ఎమ్ఎస్.నెం. 42 ప్రకారం (2021 జూన్ నుండి) విధించబడింది..

63 ఎమ్ఎమ్‌డీఆర్ చట్టానికి 2015లో చేసిన సవరణ మైనింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన సహకారాన్ని ఉపయోగించడం ద్వారా మైనింగ్ ప్రభావిత ప్రాంతాల సంక్షేమం కోసం జిల్లా ఖనిజ నిధులను ఏర్పాటు చేయడానికి ఒక నిబంధన తీసుకొచ్చింది

**పటం 3.1: ఖనిజాల తవ్వకంలో గనులు మరియు భూగర్భ శాఖ**

| | |
|---|---|
| **ఖనిజాన్ని తవ్వడానికి ఆమోదం** | • లీజుకు తీసుకున్న ప్రాంతం నుండి ఖనిజాలను తవ్వడానికి అనుమతి కోసం దరఖాస్తును ఏడీఎంజీ ధ్రువీకరించాలి. |
| **పర్మిట్ జారీ సమయంలో సేకరించిన ఆదాయం** | • పర్మిట్ల జారీ సమయంలో, అనుమతులలో పేర్కొన్న విధంగా తవ్వకం కోసం ప్రతిపాదించిన ఖనిజ పరిమాణం, రకంపై సీనరేజి రుసుము/రాయల్టీ, అన్వేషణ నిధి రాబడులు, డీఎమ్ఎఫ్ రాబడులు మొదలైన రాబడిని ఏడీఎమ్ జీ వసూలు చేయాలి. |
| **ఇతర రాబడులు** | • తప్పనిసరి అద్దె, పూచీకత్తు ధరావతు మొదలైన ఇతర రాబడులను లీజు ప్రారంభానికి ముందు లీజుదారులు చెల్లించేలా ఏడీఎమ్జీ చూస్తారు. |
| **తనిఖీలు, జరిమానా మరియు సమీక్ష** | • గనులు మరియు ఖనిజాల తనిఖీని గనులు మరియు భూగర్భ శాఖ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ వంటి ఇతర అధికార ఏజెన్సీలు నిర్వహిస్తాయి.<br>• ఎగవేతదారులపై జరిమానా విధించాలి.<br>• శాఖ నిర్ణయాలపై బాధితులు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించవచ్చు |

## 3.1 ఖనిజాల తవ్వకపు వ్యవస్థ, ప్రక్రియ

ఏపీఎమ్ఎమ్సీ నియమాలు, 1966లోని నియమం 34 ప్రకారం, లీజుదారు మంజూరు చేయబడిన లీజు ప్రాంతం నుండి ఖనిజాలను తవ్వే ముందు, చట్టబద్ధమైన పన్నులను చెల్లించిన తర్వాత ఏడీఎమ్జీ నుండి పర్మిట్ పొందవలసి ఉంటుంది. పర్మిట్ దరఖాస్తులో లీజు, ఖనిజ రకం, సేకరించిన పరిమాణం, ఖనిజాల రవాణా, చెల్లింపు వివరాలు, వెలికితీత ఉద్దేశ్యానికి[64] సంబంధించిన సమాచారం ఉండాలి. 2014 నవంబర్ వరకు, ఈ అనుమతులన్నీ భౌతికంగా జారీ చేయబడ్డాయి.

వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి, అనుమతుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా చేయడానికి, అనుమతుల జారీలో భౌతిక జోక్యాలను తగ్గించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌లైన్ మినరల్ ఈ-పర్మిట్ సిస్టమ్ (ఓఎమ్ఈపీఎస్) లేదా ఈ-పర్మిట్ వ్యవస్థను ప్రారంభించింది (2014 డిసెంబర్). ఓఎమ్ఈపీఎస్ లీజుదారులు/వాటాదారులు తాము లీజుకు తీసుకున్న ప్రాంతాల నుండి ఖనిజాలను స్టాక్ పాయింట్‌లకు లేదా తుది వినియోగదారులకు పంపడానికి ఆన్‌లైన్ విధానంలో అనుమతిని పొందేలా చేస్తుంది.

### 3.1.1 ఈ-పర్మిట్ వ్యవస్థ అమలు

ఈ-పర్మిట్ విధానంలో, లీజుల వివరాలను శాఖ సంకలనం చేసి, అప్‌లోడ్ చేస్తుంది, లీజుదారులకు పర్మిట్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి లాగిన్ ఆధారాలను అందిస్తారు. పూరించిన వివరాల ధ్రువీకరణ తర్వాత, లీజుదారు ఆన్‌లైన్ చెల్లింపు కోసం చెల్లించాల్సిన పన్నులు స్వయంచాలకంగా అందించబడతాయి. ఖనిజాన్ని పంపడం/రవాణా చేయడం కోసం వ్యవస్థ ద్వారా పర్మిట్లు స్వయంచాలకంగా రూపొందించబడతాయి.

[64] సొంత వినియోగం లేదా అమ్మకం కోసం. ఒకవేళ విక్రయం జరిగితే, కొనుగోలుదారు పేరు మరియు చిరునామా తప్పనిసరిగా అందించాలి

ఆడిట్ గమనించిందేమనగా:

- శాఖ ఆటో ఈ-పర్మిట్, సాధారణ ఈ-పర్మిట్ అనే రెండు విధానాల ద్వారా పర్మిట్లు జారీ చేసింది. ఆటో ఈ-పర్మిట్‌లో, లీజుదారులు అన్ని చట్టబద్ధమైన అనుమతులు, అవసరమైన సమాచారం, చెల్లింపుల రశీదులను కలిగి ఉన్నట్లైతే, లీజు ప్రాంతం నుండి ఖనిజాలను రవాణా చేయడానికి అనుమతులు స్వయంచాలకంగా పొందేలా రూపొందించబడ్డాయి. అయితే, ఇంటర్నెట్ కనెక్టివిటీ లేని చోట, ఈసీ అవసరం లేదని ఎస్ఈఐఏఏ స్పష్టం చేసిన లీజులలో సాధారణ ఈ-పర్మిట్ వ్యవస్థ అంటే భౌతికంగా జారీ చేస్తారు. ఈ సందర్భాలలో, లీజుదారులు సాధారణ ఈ-పర్మిట్ల జారీ కోసం ఏడీఎమ్‌జీని సంప్రదించాల్సి ఉంటుంది.
- ప్రభుత్వ పనుల్లో ఉపయోగించే ఖనిజాల కోసం, ఈ-పర్మిట్ విధానాన్ని అనుసరించలేదు, పనులు/ఇంజనీరింగ్ విభాగాల గుత్తేదార్లు, 1999 మార్చి నుండి అనుసరిస్తున్న భౌతిక విధానం ద్వారా ఖనిజాన్ని తరలించడానికి అనుమతించబడ్డారు (పేరా 3.1.4 లో చర్చించబడిన వివరణాత్మక విధానం).
- 2017-22లో సాధారణ ఈ-పర్మిట్‌ల కంటే ఆటో ఈ-పర్మిట్ల జారీ పెరిగినప్పటికీ, **పట్టిక 3.1**లో వివరించిన విధంగా ఇప్పటికీ సాధారణ ఈ-పర్మిట్లు కొనసాగించబడుతున్నాయి.

**పట్టిక 3.1: రెండు విధములైన ఈ-పర్మిట్ల్ పొందిన ఆదాయ వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | ఈ - పర్మిట్‌ల సంఖ్య | | | పొందిన ఆదాయం | | | వచ్చిన మొత్తం ఆదాయం |
|---|---|---|---|---|---|---|---|
| | ఆటో | సాధారణం | మొత్తం | ఆటో ఈ-పర్మిట్ | సాధారణ ఈ-పర్మిట్ | ప్రభుత్వ పనులకు అనుమతి | |
| 2017-18 | 3,368 | 31,661 | 35,029 | 314 | 621 | 454 | 1,389 |
| 2018-19 | 8,889 | 29,722 | 38,611 | 576 | 457 | 483 | 1,516 |
| 2019-20 | 24,823 | 20,945 | 45,768 | 804 | 250 | 422 | 1,476 |
| 2020-21 | 33,238 | 12,713 | 45,951 | 866 | 188 | 340 | 1,394 |
| 2021-22 | 40,157 | 10,499 | 50,656 | 990 | 166 | 432 | 1,588 |
| **మొత్తం** | **1,10,475** | **1,05,540** | **2,16,015** | **3,550** | **1,682** | **2,131** | **7,363** |

*మూలం: ఆన్ లైన్ మినరల్ ఈ-పర్మిట్ వ్యవస్థ (https://www.mines.ap.gov.in/permit/)*

ఆటో ఈ-పర్మిట్ వ్యవస్థ ద్వారా ఆదాయంలో పెరుగుతున్న సరళిని పై పట్టిక నుండి చూడవచ్చు. పర్మిట్ మంజూరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి ఇది ప్రగతిశీల దశ.

అయినప్పటికీ, ఈ-పర్మిట్లు ప్రవేశపెట్టిన తేదీ నుండి ఎనిమిదేళ్లకు పైగా గడిచినప్పటికీ, ఎలాంటి భౌతిక జోక్యం లేని సాధారణ ఈ-పర్మిట్ల జారీని తగ్గించటానికి మరియు పర్మిట్లు జారీలో పారదర్శకతను, రాబడి వసూళ్ళను పెంచటానికి శాఖ తగు చర్యలను తీసుకోలేదు.

ముగింపు సమావేశం సందర్భంగా, శాఖాపరమైన నిబంధనల్లో పేర్కొన్న విధంగా ఈసీ లేకుండా, శాఖ పర్మిట్లను జారీ చేయలేమని పేర్కొంది. అయితే, ఆడిట్ పరిశీలనలో పేర్కొన్న వివరాలను ధ్రువీకరించి, వివరణాత్మక సమాధానాన్ని అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది (2024 మార్చి).

### 3.1.2 ఈ – పర్మిట్ వ్యవస్థలో లోపాలు

ఆన్‌లైన్ మినరల్ ఈ-పర్మిట్ వ్యవస్థ (ఓఎమ్ఈపీఎస్) లీజుదారులకు, అన్ని చట్టబద్ధమైన ఛార్జీలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో చెల్లించి, అవసరమైనప్పుడు రిమోట్‌గా దరఖాస్తు చేసుకోవడానికి, పర్మిట్లను పొందేందుకు వీలు కల్పిస్తూ, ఆ ఆదాయాన్ని సంబంధిత పద్దుల్లో డిపాజిట్ చేస్తుంది. ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన నిర్దిష్ట ధరల ఆధారంగా ఆదాయాన్ని గణిస్తుంది. అయితే, దిగువ వివరించిన విధంగా ఓఎమ్ఈపీఎస్‌లో కొన్ని లోపాలను ఆడిట్ గుర్తించింది:

### (ఎ) సమాచారంలో వ్యత్యాసాలు

ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ డీఎమ్‌జీ కార్యాలయం యొక్క అధీకృత అధికారులచే నవీకరించబడుతూ నిర్దిష్ట తేదీకి లీజుల జాబితాను చూపుతుంది.

ఆడిట్ బృందం డీఎమ్‌జీ కార్యాలయాన్ని సందర్శించిన వివిధ తేదీలలో (2021 డిసెంబర్ 30 మరియు 2022 సెప్టెంబర్ 27 నాటికి) మొత్తం రాష్ట్రంలోని లీజుల స్థితి **పట్టిక 3.2**లో చూపిన విధంగా భౌతిక, ఓఎమ్ఈపీఎస్‌లో నిర్వహించబడే డేటాలో వైవిధ్యాన్ని గుర్తించింది.

**పట్టిక 3.2: రాష్ట్రంలో మైనింగ్ ఖనిజ లీజుల వివరాలు చూపే పట్టిక**

| తేది | మూలం | పెద్ద తరహా ఖనిజాల లీజులు | | | చిన్న తరహా ఖనిజాల లీజులు | | | మొత్తం లీజులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | పనిచేసేవి | పని చేయనివి | మొత్తం | పనిచేసేవి | పని చేయనివి | మొత్తం | |
| 2021 డిసెంబర్ 30 | డీఎమ్‌జీ | 166 | 268 | 434 | 2,791 | 2,805 | 5,596 | 6,030 |
| | ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ | 131 | 51 | 182 | 2,096 | 1,136 | 3,232 | 3,414 |
| | **వ్యత్యాసం** | **35** | **217** | **252** | **695** | **1,669** | **2,364** | **2,616** |
| 2022 సెప్టెంబర్ 27 | డీఎమ్‌జీ | 132 | 42 | 174 | 2,795 | 1,495 | 4,290 | 4,464 |
| | ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ | 143 | 40 | 183 | 2,260 | 1,225 | 3,485 | 3,668 |
| | **వ్యత్యాసం** | **(-)11** | **2** | **(-)9** | **535** | **270** | **805** | **796** |

*మూలం: గనులు మరియు భూగర్భ శాఖ, ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ అందించిన సమాచారం*

పై పట్టిక డీఎమ్‌జీ ద్వారా నిర్వహించబడుతున్న భౌతిక దస్త్రాలు, ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ మధ్య డేటా యొక్క అసమానతలను చూపుతుంది. పొందిన, రావాల్సిన ఆదాయాన్ని అంచనా వేయడానికి పని చేస్తున్న/పనిచేయని మైనింగ్ లీజుల సంఖ్యకు సంబంధించిన ప్రాథమిక వివరాలను సరిగ్గా నిర్ధారించడానికి శాఖకు ఎటువంటి వ్యవస్థ లేదని కూడా ఇది సూచిస్తోంది.

ప్రభుత్వం నుండి ప్రతిస్పందన రావాల్సియున్నది.

### (బి) అధిక విలువను అవలంబించకపోవడం వల్ల తక్కువైన రాబడి

ప్రభుత్వ ఆదేశాల[65], ప్రకారం, ఆడిట్ వ్యవధిలో (2017-22) వర్తించే సున్నపురాయి స్లాబ్ బ్లాక్ (చిన్న తరహా ఖనిజాల) సీనరేజి రుసుము (ఎస్ఎఫ్) క్రింద ఇవ్వబడింది:

| నుండి | వరకు | వర్తించే ధర (ఏది ఎక్కువైతే అది) |
|---|---|---|
| 03.11.2016 | 10.02.2020 | ఒక చదరపు మీటరుకు ₹ఐదు రూపాయలు లేదా మెట్రిక్ టన్నుకు ₹100 |
| 11.02.2020 | 31.03.2022 | చదరపు మీటరుకు ₹ఆరు రూపాయలు లేదా ప్రతి మెట్రిక్ టన్నుకు ₹110 |

సీనరేజి రుసుము నిర్ణయించడానికి రెండు కొలత (చ.మీ. లేదా మెట్రిక్ టన్ను) యూనిట్లలో ఏది అధికమో దాని అధిక ధర ఉంటుంది.

ఏడీఎమ్‌జీ బనగానపల్లె యొక్క రికార్డుల పరిశీలనలో చదరపు మీటర్లను మెట్రిక్ టన్నులుగా మార్చడానికి, ఏడీఎమ్‌జీ 14 చదరపు మీటర్లకు సమానమైన ఒక మెట్రిక్ టన్ను మార్పిడి కారకాన్ని స్వీకరించినట్లు వెల్లడైంది. ఇంకా, తొమ్మిది మంది లీజుదారుల ఖనిజ ఆదాయ మదింపు (ఎమ్ఆర్ఏ) పరిశీలనలో ఈ-పర్మిట్ వ్యవస్థ ఒక యూనిట్‌ను మరొక యూనిట్‌కి మార్చే సదుపాయంతో ప్రోగ్రామ్ చేయబడలేదని తేలింది. తత్ఫలితంగా, ఆటో ఈ-పర్మిట్ విధానంలో, ఖనిజం యొక్క విలువ రెండు ధరలలో ఎక్కువ ధరను తీసుకోకుండా, లీజుదారు అందించిన కొలతల ఆధారంగా నిర్ణయం జరిగింది.

65 జీ.ఓ.ఎమ్.ఎస్.నెం. 100 పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.I), తేదీ 31.10.2015, జీ.ఓ.ఎమ్ఎస్.నెం. 156 పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.II), తేదీ 03.11.2016, మరియు జీ.ఓ.ఎమ్ఎస్.నెం. 11 పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.III), తేదీ 11.02.2020

ఆడిట్ సీనరేజి రుసుముని లెక్కించగా 2017-22 మధ్యకాలంలో మార్పిడి కారకాన్ని (ఒక మెట్రిక్ టన్ను =14 చదరపు మీటరు) ఉపయోగించి అధిక ధరను స్వీకరించకపోవడం కారణంగా ₹80.25 లక్షల తక్కువ సీనరేజి రుసుము విధించబడింది. అదేవిధంగా, డీఎమ్ఎఫ్ (ఎస్ఎఫ్[66]లో 10 శాతం) మరియు మెరిట్ (ఎస్ఎఫ్‌లో రెండు శాతం) కూడా వరుసగా ఎనిమిది లక్షల రూపాయలు మరియు ₹1.60 లక్షలు తక్కువగా విధించబడ్డాయి (***అనుబంధం XI*** లో వివరించిన విధంగా).

ఎమ్ఆర్ఏలు సవరించి మొత్తం వసూలు చేయబడుతుందని ఏడీఎమ్‌జీ బదులిచ్చారు (2022 డిసెంబర్).

ముగింపు సమావేశం సందర్భంగా, ఖనిజాల ఖచ్చితత్వాన్ని పరిష్కరించడానికి శాఖ చొరవ తీసుకుందని ప్రభుత్వం పేర్కొంది (2024 మార్చి). అయితే, లీజుదారుల నుండి వ్యతిరేకత వచ్చింది. ఫలితంగా, శాఖ త్రవ్విన/రవాణా చేయబడిన ఖనిజాలను కొలవలేకపోయింది. అయినప్పటికీ, ఎమ్ఆర్ఏలను ధ్రువీకరించి వివరణాత్మక సమాధానం అందించబడుతుందని పేర్కొంది.

అందువల్ల, ఆటో ఈ-పర్మిట్ సాఫ్ట్‌వేర్‌లో అవసరమైన కేటాయింపులు లేకపోవడం వల్ల సీనరేజి రుసుము, సంబంధిత ఆదాయాలు తక్కువగా వసూలు చేయబడ్డాయి.

**(సి) అన్వేషణ నిధుల మొత్తాన్ని స్వయంచాలకంగా వసూలుకై ఏర్పాటు**

ఈ-పర్మిట్ వ్యవస్థ లేదా ఓఎమ్ఈపీఎస్ యొక్క పరిశీలనలో రాయల్టీ/ఎస్ఎఫ్‌ను ఆన్‌లైన్ పద్ధతి ద్వారా సేకరించబడినప్పటికీ, పర్మిట్‌లను జారీ చేసేటప్పుడు సంబంధిత ఎన్ఎమ్ఈటీ[67]/మెరిట్ యొక్క విధింపు, సేకరణలకు ఎటువంటి నిబంధన లేదని వెల్లడైంది. 2017-22 మధ్య కాలానికి ఈ-పర్మిట్ వ్యవస్థలో ఎన్ఎమ్ఈటీ/మెరిట్‌ని వసూలు చేసే ఏర్పాటు లేకపోవడం వలన ఎన్ఎమ్ఈటీ (₹61 లక్షలు), మెరిట్ (₹0.59 లక్షలు) రాబడులకు సంబంధించిన ఆదాయం ₹62.08 లక్షలు (***అనుబంధం XII (ఏ)&(బీ)*** లో వివరించినట్లుగా) తీసుకోబడలేదు.

అనుమతులు జారీ చేసేటప్పుడు ఎన్ఎమ్ఈటీ, మెరిట్‌లను స్వయంచాలకంగా తగ్గించకపోవడం ఈ-పర్మిట్ వ్యవస్థ రూపకల్పనలో ఒక తీవ్రమైన లోపం.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం ఎన్ఎమ్ఈటీ, మెరిట్‌ను భౌతికంగా సేకరించిందని పేర్కొంది. అయితే, ఇప్పుడు ఈ-పర్మిట్ వ్యవస్థలో ఎన్ఎమ్ఈటీ/మెరిట్ సేకరించడానికి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఒక నిబంధన చేర్చబడిందని తెలిపింది.

అయినప్పటికీ, ఎన్ఎమ్ఈటీ, మెరిట్‌లను భౌతికంగా సేకరించినట్లు చూపించడానికి మరియు ఎన్ఎమ్ఈటీ, మెరిట్‌ల రుసుము విధింపు,సేకరణ కోసం ఆన్‌లైన్ పోర్టల్‌లో నిబంధన రూపొందించబడిందని రుజువు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి ఆధారాలను సమర్పించలేదు.

### 3.1.3 సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండకపోవడం

గౌరవ భారత సుప్రీం కోర్టు ఉత్తర్వులకు (2012 ఫిబ్రవరి) అనుగుణంగా, భారత ప్రభుత్వం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఈఎఫ్), లీజులు ఖనిజ స్వభావం మరియు పరిమాణంతో సంబంధం లేకుండా ముందస్తు పర్యావరణ అనుమతి (ఈసీ) అవసరం అని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసింది (2012 మే). ఐదు హెక్టార్ల కంటే తక్కువ లీజు విస్తీర్ణం కలిగిన చిన్న తరహా ఖనిజాల కోసం, సంబంధిత రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధికారులు (ఎస్ఈఐఏఏలు) ఎమ్ఓఈఎఫ్ ద్వారా ప్రకటించబడిన ఈసీని జారీ చేస్తాయి. దీనిని 2016 జనవరిలో ఎమ్ఓఈఎఫ్ పునరుద్ఘాటించింది.

మైనింగ్ ప్రణాళిక ప్రకారం లేదా ఈసీ కింద అనుమతించిన పరిమాణానికి మించి ఖనిజాల వెలికితీత నిస్సందేహంగా జరిమానా నిబంధనలను (ఎమ్ఎమ్‌డీఆర్ చట్టంలోని సెక్షన్ 12 (5)) ఆకర్షిస్తుందని గౌరవ సుప్రీం కోర్టు[68] (2017

---

66 జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.157 వాణిజ్య & పరిశ్రమ (ఎమ్-II) తేది. 03.11.2016

67 భారతప్రభుత్వ ప్రకటనలు 632 (ఈ) ప్రకారం తేదీ 14.8.2015 పెద్ద తరహా ఖనిజాలపై వసూలు చేసిన రాయల్టీలో రెండు శాతం విధించబడింది

68 సాధారణ కారణం ద్వారా యూనియన్ ఆఫ్ ఇండియా డబ్ల్యూపీ.(సివిల్) నెం. 114/2014 తేదీ 02.08.2017

ఆగస్టు) పేర్కొంది. ఇంకా, ఏ వ్యక్తి అయినా, ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండా, ఏదైనా భూమి నుండి ఏదైనా ఖనిజాన్ని సేకరించినప్పుడు నిబంధనల ప్రకారం జరిమానాలు వర్తిస్తాయి. ఆ సందర్భంలో, ఆ రాష్ట్ర ప్రభుత్వం అటువంటి వ్యక్తి నుండి సేకరించిన ఖనిజాన్ని లేదా ఖనిజం ఎక్కడైతే వినియోగించబడినదో, దాని ధరను పరిహారంగా తిరిగి పొందే అర్హత ఉంది.

### (ఎ) పర్యావరణ అనుమతి లేకుండా ఖనిజాల తవ్వకం

గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులు (2012 ఫిబ్రవరి/2017 ఆగస్టు) ప్రకారం, మైనింగ్ లీజు ప్రాంత పరిమాణంతో సంబంధం లేకుండా, సంబంధిత అధికారి నుండి ముందస్తుగా ఈసీ పొందినప్పుడు మాత్రమే ఖనిజాల తవ్వకం/వెలికితీత అనుమతించబడుతుంది. మైనింగ్ ప్రణాళికలో పేర్కొన్న విధంగా అనుమతించిన పరిమాణానికి మించి అనుమతించబడదు. నిబంధనలు పాటించకపోవడం చట్టవిరుద్ధంగా పరిగణించబడి, చట్టంలోని నిబంధనల ప్రకారం జరిమానా విధించబడుతుంది.

గనులు మరియు భూగర్భ శాఖ రికార్డుల పరిశీలనలో మైనింగ్ లీజులను ఐదు హెక్టార్లలోపు, ఐదు హెక్టార్ల కంటే ఎక్కువ లీజులుగా వర్గీకరించినట్లు తేలింది.

గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా, ముగ్గురు[69] ఏడీఎమ్‌జీలు, ఆడిట్ వ్యవధిలో ఖనిజాలను తొలగించడానికి ఐదు హెక్టార్ల కంటే తక్కువ లీజు విస్తీర్ణం కలిగిన 55 మంది లీజుదారులను ఈసీ పొందకుండానే అనుమతించారని ఆడిట్ గుర్తించింది. అదేవిధంగా, 2017-22 మధ్య కాలంలో ఏడుగురు ఏడీఎమ్‌జీలు[70], ఈసీలు లేకుండా ఖనిజాలను తొలగించడానికి ఐదు హెక్టార్ల కంటే ఎక్కువ లీజు విస్తీర్ణం కలిగిన 104 మంది లీజుదారులకు అనుమతిని మంజూరు చేశారు. ఈసీలు పొందకుండా ఖనిజాలను తొలగించడాన్ని చట్టవిరుద్ధంగా పరిగణించాలి.

అయితే, శాఖ ఈసీ లేకుండా ఖనిజాన్ని తవ్వడాన్ని చట్టవిరుద్ధంగా పరిగణించి, ఖనిజ ధరను తిరిగి పొందలేదు. దీని ఫలితంగా ఐదు హెక్టార్ల కంటే తక్కువ విస్తీర్ణంలో (***అనుబంధం XIII (ఎ)*** లో వివరించిన విధంగా) మూడు చిన్న తరహా ఖనిజాల విషయంలో ₹19.74 కోట్లు, ఐదు హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఎనిమిది ఖనిజాల విషయంలో ₹229.47 కోట్లు (***అనుబంధం XIII(బి)*** వివరించినట్లుగా) జరిమానా[71] విధించలేదు. ఈసీ పొందకుండానే ఖనిజాలను తరలించేందుకు లీజుదారులను అనుమతించడానికి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి.

ఆడిట్ పరిశీలనకు ప్రతిస్పందనగా, లీజు పరిధి లేదా నిర్దిష్ట తేదీకి ముందు మంజూరు చేయబడిన లీజుతో సంబంధం లేకుండా, నిర్వహించబడే అన్ని లీజులకు గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు చెల్లుబాటు అవుతాయని ఎస్ఈఐఏఏ సమాధానమిచ్చింది (2023 ఏప్రిల్). ఎస్ఈఐఏఏ యొక్క సమాధానం ఆడిట్ చేసిన పరిశీలనకు అనుగుణంగా ఉంది.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం ఎస్ఈఐఏఏ మరియు శాఖ మధ్య సమాచారలేమి వల్ల జరిమానా విధించడం లేదని పేర్కొంది. ఇలాంటి అంశాలన్నింటిని సమీక్షించి సవివరమైన సమాధానం అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

### (బి) అనుమతించిన పరిమాణం కంటే ఎక్కువ ఖనిజాల తవ్వకం

2017-22 మధ్యకాలంలో మూడు ఏడీఎమ్‌జీలలో[72] నలుగురు లీజుదారులు తవ్విన ఖనిజాలను (కంకర రాయి మరియు కంకర: 1,70,722 క్యూబిక్ మీటర్లు, పసుపురంగు మట్టి: 30,350 మెట్రిక్ టన్నులు) ఈసీలో పేర్కొన్న నిర్ణీత పరిమాణం కంటే ఎక్కువగా తవ్వినట్లు ఆడిట్ గుర్తించింది (కంకర రాయి మరియు కంకర: 66,087 క్యూబిక్ మీటర్లు, పసుపురంగు మట్టి: 19,950 మెట్రిక్ టన్నులు). గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తవ్విన అదనపు పరిమాణాన్ని చట్టవిరుద్ధంగా పరిగణించాలి. అలాగే, తవ్విన అదనపు పరిమాణానికి లీజుదారునికి జరిమానా విధించాలి. జరిమానాగా లీజుదారు నుండి

---

69 బనగానపల్లె, కర్నూలు మరియు నందిగామ

70 అనకాపల్లి, బనగానపల్లె, కడప, నందిగామ, విజయవాడ, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

71 జరిమానా ప్రస్తుత ధర అంటే, సాధారణ సీనరేజి రుసుముకి ఐదు రెట్లు. ఆడిట్ సమయంలో సాధారణ సీనరేజి రుసుము గణన కోసం తీసుకోబడింది

72 అనకాపల్లి, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

తిరిగి పొందవలసిన ఖనిజాల ధర ₹4.94 కోట్లు (***అనుబంధం XIV*** లో వివరించినట్లు). అనుమతించిన పరిమాణానికి మించి లీజుదారులు ఖనిజాలను తరలించడానికి బాధ్యులైన అధికారుల పై శాఖ చర్య చేపట్టాలి.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం లీజుదారుల రిమోట్ లొకేషన్, ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల, అనుమతించబడిన పరిమాణం కంటే ఎక్కువ ఖనిజాలను తవ్వకం జరిగిందని, మౌలిక సదుపాయాల కొరత కారణంగా లీజుదారులకు మినహాయింపు ఇవ్వబడిందని పేర్కొంది. అయితే దీనిపై సవివరమైన సమాధానం అందజేస్తామని ప్రభుత్వం తెలిపింది.

ఈసీలో పేర్కొన్న పరిమాణానికి మించి ఖనిజాలను వెలికితీసేందుకు లీజుదారులను అనుమతించడం, శాఖలో పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడాన్ని ప్రతిబింబిస్తుంది.

### 3.1.4 ప్రభుత్వ పనుల కోసం ఖనిజాల తవ్వకం

ప్రభుత్వ పనుల్లో ఖనిజాలను ఉపయోగించేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా వివరించబడిన (1999 మార్చి)[73] విధానాన్ని అనుసరిస్తోంది. నిర్దేశించిన విధానం ప్రకారం, పనులు/ఇంజనీరింగ్ శాఖల ద్వారా నియమించబడిన గుత్తేదార్లు గనులు మరియు భూగర్భ శాఖ విభాగం నుండి అనుమతి పత్రం లేకుండానే ఖనిజాన్ని తవ్వవచ్చు. ఇంకా, పనులలో ఉపయోగించిన ఖనిజాల కోసం గుత్తేదారు యొక్క బిల్లుల నుండి సంబంధిత పనులు/ఇంజనీరింగ్ శాఖ ద్వారా సీనరేజి రుసుము (ఎస్ఎఫ్)మినహాయించుకోబడి డీఎమ్‌జీ ఖాతాకు జమ చేయబడుతుంది.

#### (ఎ) ప్రభుత్వ పనుల్లో వినియోగించే ఖనిజాలపై పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం

ప్రభుత్వ పనుల్లో వినియోగించే ఖనిజాలను తవ్వేందుకు అనుసరించిన విధానం ఏపీఎమ్ఎమ్‌సీ విధానాలు, 1966లోని నియమం 10(3)(బి)లో పేర్కొన్న విధానానికి విరుద్ధంగా ఉందని ఆడిట్ గుర్తించింది. అనుమతితో పాటు లీజుకు తీసుకున్న ప్రాంతం నుండి ఖనిజాన్ని తవ్వేముందు లీజుదారు తప్పనిసరిగా చట్టబద్ధమైన విధింపు (సీనరేజి రుసుము, తప్పనిసరి అద్దె, మొదలైనవి) చెల్లించాలని నియమాలు నిర్దేస్తున్నాయి.

ప్రభుత్వ పనుల్లో ఉపయోగించిన ఖనిజాలను తవ్వేందుకు అనుమతి పత్రాలు లేకుండా ఖనిజాన్ని తవ్వే విధానం కారణంగా, ఏడీఎమ్‌జీలకు ప్రభుత్వ పనుల కోసం సేకరించిన, ఉపయోగించిన ఖనిజాల స్వభావంతో పాటు ఏడీఎమ్‌జీకి జమకావలసిన ఎస్ఎఫ్ మొత్తం, పరిమాణాల మొత్తాల గురించి తెలియదు.

ఏడీఎమ్‌జీ కడప మరియు యర్రగుంట్ల బదులిస్తూ (2022 డిసెంబర్), గుత్తేదార్ల పని బిల్లుల నుండి వినియోగ శాఖలు ఎస్ఎఫ్ తీసుకుని, గనులు & భూగర్భ శాఖ ఖాతాల పద్దుకు జమ చేస్తున్నాయి. ఆయా ఇంజినీరింగ్ విభాగాల పనులకు సంబంధించిన రన్నింగ్ ఖాతా బిల్లుల నుంచి ఎస్ఎఫ్‌ను మినహాయించుకునే నిబంధన ఉందని డీఎమ్‌జీ తెలిపారు.

తవ్వబడిన/ఉపయోగించిన ఖనిజాల స్వభావం మరియు పరిమాణంపై సమాచారం లేకపోవడంతో, ఇంజనీరింగ్ విభాగాల (జల వనరుల శాఖ, రోడ్లు & భవనాలు మొదలైనవి) నుండి వచ్చిన ఆదాయాన్ని నిర్ధారించడం సాధ్యం కాదు. అందువల్ల, ప్రభుత్వ పనులకు వినియోగించే ఖనిజాల ద్వారా రావలసిన ఆదాయాన్ని నిర్ణయించలేము.

ఇంకా, పర్మిట్ వ్యవస్థ విషయంలో, ఖనిజాల వెలికితీత/రవాణాకు ముందస్తుగా ఆదాయాలు వసూలు చేయబడతాయని ఆడిట్ గమనించింది. ప్రభుత్వ పనులకు సంబంధించి ఖనిజాలను వినియోగించిన తర్వాత ఆదాయం వసూలు చేయబడుతుంది. ఖనిజాల దుర్వినియోగం/అక్రమ వినియోగం ఏదైనా ఉంటే వాటిని నిరోధించడానికి లీజు ప్రాంతం నుండి ఖనిజాల వెలికితీత, తదుపరి పని జరిగే స్థలానికి రవాణాను తనిఖీ చేయడానికి ఎటువంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు.

[73] జీ.ఓ.ఎమ్.ఎస్. నెం. 23, ఐ&కాగ్ (పిడబ్ల్యూ: కాడ్) శాఖ, తేదీ 05.03.1999

పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం అనేది అక్రమ మైనింగ్ కార్యకలాపాల అవకాశాలను ప్రోత్సహిస్తోంది. అనుమతులు లేకుండా వెలికితీసిన ఖనిజాల చట్టబద్ధతను నిర్ధారించే స్థితిలో శాఖ లేదని ఈ విషయంలో నిర్వహించిన సందర్భ పరిశీలన ద్వారా స్పష్టమైంది.

**సందర్భ పరిశీలన 4**

ఏడీఎమ్‌జీ కడపలో, ఏడు ఎకరాల స్థలంలో రోడ్డు మెటల్ క్వారీ మరియు రాయి కోసం 10 సంవత్సరాల కాలానికి లీజు (2009 మార్చి) మంజూరు[74] చేయబడింది. లీజు ముగియడానికి వ్యవధి (2019 మార్చి) ముందు, నిర్ణీత గడువులోపు (2019 జనవరి) లీజు పునరుద్ధరణ కోసం లీజుదారు దరఖాస్తు చేసుకున్నారు. దీని ప్రకారం, గనులు మరియు భూగర్భ శాఖ ద్వారా లీజుకు తీసుకున్న ప్రాంతాన్ని (2019 జూన్) తనిఖీ నిర్వహించబడింది. తనిఖీ సమయంలో, శాఖ గుంతలను కొలిచి అదే సమయంలో లీజుదారు పొందిన పర్మిట్‌లో అనుమతించబడిన పరిమాణం (20,642.00 క్యూ.మీ) కంటే లీజు ప్రాంతం నుండి సేకరించిన పరిమాణం (65,329.99 క్యూ.మీ) ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది.

ప్రభుత్వ పనుల కోసం వివిధ గుత్తేదార్లకు అదనంగా 44,687.99 క్యూబిక్ మీటర్ల రోడ్డు మెటల్‌ను సరఫరా చేసినట్లు లీజుదారు బదులిచ్చారు. ప్రభుత్వ పనుల్లో ఉపయోగించిన సామాగ్రి యొక్క వాస్తవికతను ధ్రువీకరించడానికి సంబంధిత ఇంజనీరింగ్ విభాగాలతో శాఖ విచారణలు (2019 జూలై మరియు 2022 జూన్) చేసింది. అయినా ఇంజనీరింగ్ శాఖల నుంచి ఎలాంటి స్పందన లేదు.

ఇంజినీరింగ్ విభాగాల నుండి ప్రతిస్పందన రావాల్సి ఉన్నందున, శాఖ లీజుదారునికి (2019 జూలై) ఎల్ఓఐని జారీ చేసింది, తదుపరి 15 సంవత్సరాలకు (2021 జనవరి) లీజు పునరుద్ధరణ (2019 మే నుండి అమలులోకి వస్తుంది) మంజూరు చేసింది. ఇంజినీరింగ్ విభాగాల నుండి ఉపయోగించిన ఖనిజానికి సంబంధించిన నివేదికలు లేకపోవడంతో, ఏడీఎమ్‌జీ (2021 డిసెంబర్) ఐదు రెట్లు జరిమానా, డీఎమ్ఎఫ్, మెరిట్, రోడ్డు మెటల్‌కు సంబంధించిన ప్రతిఫలం మొత్తంతో కలిపి ₹2.94 కోట్ల జరిమానా సీనరేజి రుసుము చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేసింది. తదనంతరం, నిర్ణీత వ్యవధిలోగా గని లీజు ఒప్పందాలను చేయడంలో లీజుదారు విఫలమైనందున (2022 ఫిబ్రవరి) మంజూరు చేయబడిన లీజు పునరుద్ధరణ రద్దు చేయబడింది.

డిమాండ్ నోటిసులో పేర్కొన్న విధంగా లీజుదారుడిపై సీనరేజి రుసుము, జరిమానా తదితరాల వసూళ్లకు సంబంధించి శాఖ తీసుకున్న చర్యలు రికార్డుల్లో లేవు.

ఈ విధంగా, తవ్వబడిన, ప్రభుత్వ పనులలో ఉపయోగించిన ఖనిజాలపై పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడంతో, అనుమతించబడిన పరిమితికి మించి ఖనిజాల అదనపు/అనధికారిక వెలికితీతను గుర్తించడంలో శాఖ విఫలమైంది, తద్వారా ఆదాయ నష్టాన్ని అరికట్టడానికి అవకాశాన్ని కోల్పోయింది. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ పనుల కోసం అదనపు ఖనిజాలను తవ్వినట్లు పేర్కొనడం ద్వారా అనుమతించబడిన పరిమితికి మించి అదనపు ఖనిజాలను వెలికితీసేందుకు లీజుదారులకు అవకాశం కల్పిస్తాయి.

ముగింపు సమావేశం సందర్భంగా, 1999 మార్చిలో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇది మునుపటి పద్ధతి అని ప్రభుత్వం అంగీకరించింది (2024 మార్చి). ఇతర శాఖల్లో వినియోగిస్తున్న ఖనిజాలను తెలుసుకునేందుకు అప్పటి నుండి అంతః శాఖల కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఈ సమస్యలన్నింటినీ క్రమబద్దీకరించే పోర్టల్‌ను కూడా శాఖ అభివృద్ధి చేస్తోందని, అభివృద్ధి చేయబోయే సాఫ్ట్‌వేర్‌లో ఇతర విభాగాల్లో వినియోగించే ఖనిజాలకు సంబంధించిన వివరాలు ఉంటాయని పేర్కొంది.

### (బి) ప్రభుత్వ పనుల్లో వినియోగించిన ఖనిజాల కోసం డీఎమ్ఎఫ్ మరియు మెరిట్‌లను సేకరించకపోవడం

డీఎమ్ఎఫ్ నిబంధనల (2016 మార్చిలో జారీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు) ప్రకారం, పెద్ద/చిన్న తరహా ఖనిజాల లీజుదారులందరూ, వేలం ద్వారా మంజూరు కాని లీజులకు సంబంధిత డీఎమ్ఎఫ్‌కి రాయల్టీ/ఎస్ఎఫ్‌తో పాటు, 30 శాతం రాయల్టీ/ఎస్ఎఫ్‌కి సమానమైన మొత్తాన్ని లీజుకు చెల్లించాల్సి ఉంటుంది. లీజు వేలం ద్వారా మంజూరు చేస్తే,

74 రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 1596

రాయల్టీ/సీనరేజి రుసుములో 10 శాతం విధించబడుతుంది. మెరిట్ నిబంధనల ప్రకారం, 2016 నుండి జారీ చేయబడిన అన్ని అనుమతుల కోసం ఖనిజాలను తవ్వే సమయంలో చిన్న తరహా ఖనిజ లీజుదారులందరూ ఎస్ఎఫ్‌లో రెండు శాతం చెల్లించాలి. ప్రభుత్వ పనులకు సంబంధించిన డీఎమ్ఎఫ్, మెరిట్‌ల విధింపు వంటి వసూళ్ళు కోసం ఎలాంటి నిర్దిష్ట మినహాయింపులను అనుమతించలేదు.

ఆడిట్ గమనించిందేమనగా:

➢ సంబంధిత ఇంజినీరింగ్[75] విభాగాలు ప్రభుత్వ పనుల గుత్తేదార్ల నుండి నిర్దేశిత శాతాల్లో డీఎమ్ఎఫ్, మెరిట్ విధించలేదు, వసూలు చేయడం లేదు. ఫలితంగా, 2017-22 మధ్యకాలంలో (***అనుబంధం XV*** లో వివరించినట్లు) ₹639.30 కోట్ల [76] డీఎమ్ఎఫ్, ₹42.62 కోట్ల మెరిట్ విధించలేదు, వసూలు చేయబడలేదు.

➢ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో[77], ప్రత్యేక మినహాయింపు లేకుండా ప్రభుత్వ పనుల్లో వినియోగించే ఖనిజాలపై డీఎమ్ఎఫ్ విధించబడి సేకరించబడింది.

ఇలా ప్రభుత్వ పనుల్లో వినియోగించే ఖనిజాలపై డీఎమ్ఎఫ్, మెరిట్‌లు విధించకపోవడంతో ₹681.92 కోట్ల నష్టం వాటిల్లింది.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం డీఎమ్ఎఫ్, మెరిట్‌లను ప్రవేశపెట్టిన తర్వాత, ప్రారంభంలో డీఎమ్ఎఫ్, మెరిట్ ఇతర ప్రభుత్వ శాఖ నుండి కాకుండా ప్రభుత్వేతర వ్యక్తుల నుండి మాత్రమే వసూలు చేయబడ్డాయి. ఇప్పుడు, ఇతర ప్రభుత్వ పనులలో వినియోగించే ఖనిజాలను అంచనా వేయడానికి ఒక పోర్టల్ అభివృద్ధి చేశామని, ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వ పోర్టల్‌తో అనుసంధానించబడిందని ప్రభుత్వం తెలిపింది.

***సిఫార్సు 3.1: ప్రభుత్వ పనుల్లో వినియోగించే ఖనిజాల అక్రమ తవ్వకాలను నివారించేందుకు, ఖనిజాలకు ఖచ్చితమైన ఆదాయాన్ని అందించగలగడానికి, తొలగింపు ధ్రువీకరణలు అవసరంలేని గత కాలపు ఖనిజ తవ్వకపు ఉత్తర్వులను సవరించేలా చూడాలి.***

### 3.1.5 ధరను తప్పుగా తీసుకోవడం వల్ల తక్కువగా విధించిన జరిమానా

చిన్న తరహా మైనింగ్ ఖనిజ లీజుల విషయంలో (ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలు 1966 నియమం 26లో పేర్కొన్న విధంగా), ఒక వ్యక్తి ఎటువంటి చట్టబద్ధమైన అధికారం లేకుండా తవ్వకపు కార్యకలాపాలు నిర్వహించినట్లయితే లేదా చిన్న తరహా ఖనిజాలను రవాణా చేస్తే, సాధారణ సీనరేజి రుసుముతో పాటు 10 రెట్ల సీనరేజి రుసుమును జరిమానాగా విధించబడుతుంది.(ప్రభుత్వ ఉత్తర్వు 2020 జూలై ద్వారా సవరించబడింది).

ఏడీఎమ్‌జీ, బనగానపల్లెలో అనుమతులు లేకుండా ఖనిజాలను వెలికితీసి, రవాణా చేస్తున్న 10 మంది లీజుదారులకు జరిమానా (2022 జనవరి-మార్చి) విధించినట్లు ఆడిట్‌లో తేలింది. అయితే, కొలిచే రెండు యూనిట్లలో ఎక్కువగా ఉన్న మెట్రిక్ టన్ను కాకుండా చదరపు మీటర్లలో కొలిచిన పరిమాణం ఆధారంగా తప్పుగా జరిమానా లెక్కించబడిందని గమనించబడింది (పేరా 3.1.2 (బి) చూడండి). చిన్న తరహా ఖనిజానికి (ఎల్ఎస్ఎస్ బ్లాక్)[78] విధించదగిన సీనరేజి రుసుము ధరలు చదరపు మీటరుకు ఆరు రూపాయలు లేదా మెట్రిక్ టన్నుకు ₹110, ఏది ఎక్కువైతే అది వసూలు చేయబడాలి. అధిక ధరను విధించడానికి నిర్దేశించిన నియమాన్ని పాటించకపోవడం వలన ***అనుబంధం XVI (ఎ)*** లో వివరించిన విధంగా ₹4.43 కోట్ల తక్కువ జరిమానా విధించబడింది.

సీనరేజి రుసుము పై తక్కువగా తీసుకున్న జరిమానా పర్యవసానంగా, డీఎమ్ఎఫ్, మెరిట్ పై కూడా తక్కువ పన్నుకి దారితీసి, వరుసగా మూడు లక్షలు, ₹0.60 లక్షలు తగ్గింది. ఇంకా, ***అనుబంధం XVI (బి)*** లో వివరించిన విధంగా జరిమానాలపై

75 జలవనరుల శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ, ఏపీఐఐసీ, పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ మొదలైనవి

76 ప్రభుత్వ పనుల కింద 2017-22లో సీనరేజి రుసుము ₹2,131 కోట్లుగా గుర్తించబడింది

77 కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ మరియు గోవా

78 జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.11, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్ – II), తేదీ 11.02.2020

₹1.27 కోట్ల పరిహారం మొత్తం[79] కూడా విధించలేదు. ధరను తప్పుగా తీసుకోవడం వల్ల మొత్తం ₹5.73 కోట్ల[80] జరిమానా విధించబడలేదు.

ఆడిట్ పరిశీలనను ఆమోదించి 10 మంది ఎగవేతదారులకు సంబంధించి డిమాండ్ నోటీసులు ప్రభుత్వం జారీ చేసింది (2024 జనవరి).

### 3.1.6 విలువ కట్టని డీఎమ్ఎఫ్ మరియు మెరిట్

ప్రభుత్వం 2016లో డీఎమ్ఎఫ్ నిబంధనలను[81] ప్రవేశపెట్టింది, దీనిలో వేలం లేకుండా మంజూరు చేయబడిన లీజుల నుండి సేకరించిన ఖనిజాలకు 30 శాతం చొప్పున, వేలం ద్వారా మంజూరు చేయబడిన లీజుల నుండి 10 శాతం చొప్పున సీనరేజి రుసుము/రాయల్టీ పై విధించి, డీఎమ్ఎఫ్ కోసం వసూలు చేయాలని పేర్కొనబడింది. ఇంకా, ఆడిట్ కాలవ్యవధిలో[82] గ్రానైట్ పై సీనరేజి రుసుముపై 12.5 శాతం డీఎమ్ఎఫ్‌గా, రెండు శాతం మెరిట్‌గాను విధించాల్సి ఉంది.

నాలుగు ఏడీఎమ్‌జీలలో[83], వివిధ నేరాలకు సంబంధించి (వివిధ ఖనిజాల కోసం) 71 జరిమానా విధించిన కేసుల్లో డీఎమ్ఎఫ్ మరియు సాధారణ సీనరేజి రుసుము, జరిమానాగా విధించబడి వసూలు చేసినట్లు (***అనుబంధం XVII*** లో వివరించినట్లు) ఆడిట్ గమనించింది. అయినప్పటికీ, జరిమానాల ద్వారా వసూలు చేసిన సాధారణ సీనరేజి రుసుముపై విధించబడని డీఎమ్ఎఫ్, మెరిట్ రుసుములు వరుసగా ₹86.13 లక్షలు, ₹6.05 లక్షలుగా ఉన్నాయి.

పైన పేర్కొన్నవి కాకుండా, ఖనిజాల వారీ, సంవత్సర వారీ విధించిన మొత్తం జరిమానా, అనధికార కార్యకలాపాలు జరిగిన ప్రదేశం, జరిమానాలకు సంబంధించిన సీనరేజి రుసుమును, సేకరించిన ఖాతా పద్దుల సమాచారాన్ని శాఖ నిర్వహించలేదని ఆడిట్ గమనించింది. పై సమాచారం లేనందున, ఖనిజ రాబడి వసూళ్ళు, జమ యొక్క వాస్తవికతను నిర్ధారించడం సాధ్యం కాలేదు.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం, ఈ విషయమై డీఎమ్ఎఫ్, మెరిట్‌ను మదింపు వేయడానికి తాజా ఆజ్ఞలను జారీ చేస్తామని పేర్కొంది.

### 3.1.7 అనధికార తవ్వకాలపై జరిమానా విధింపు

ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలు, 1966 నిబంధనలోని 26(1) & (2) ప్రకారం, ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించిన ఏదైనా చిన్న తరహా ఖనిజాలను సేకరించినప్పుడు, తరలించేటప్పుడు, ఆ ఖనిజానికి డీఎమ్‌జీ నియమించిన అధికారిచే పెంచిన సీనరేజి మరియు తదనుగుణ జరిమానా చెల్లించవలసి ఉంటుంది. గనులు మరియు భూగర్భ శాఖ (డీఎమ్‌జీ) నియమించిన అధికారిచే విధించబడే జరిమానాతో పాటు, అటువంటి ఖనిజాలను స్వాధీనం చేసుకోవచ్చు.

#### (ఎ) తప్పుగా అవలంబించిన నిబంధన

ఆ వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా ఐదు లక్షల వరకు జరిమానాతో పాటుగా ఖనిజం యొక్క మార్కెట్ విలువకు రెట్టింపు లేదా రెండూ (ప్రభుత్వ ఉత్తర్వు 2016 మార్చి ద్వారా సవరించిన విధంగా) విధించవచ్చు.

ఏడీఎమ్‌జీ, బనగానపల్లెలో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఖనిజాలను రవాణా చేసిన రెండు కేసుల్లో[84] (2020 ఫిబ్రవరి), జరిమానా(*ఒక కేసులో జరిమానా మాఫీ చేయబడిన పేరా **4.2** చూడండి*), పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విధించలేదని ఆడిట్ గమనించింది. డిమాండ్ నోటీసులలో నిబంధనల్ని ప్రస్తావించినప్పటికీ, మార్కెట్ విలువకు రెట్టింపు

---

[79] 2021 జూన్ నుండి అమలులోకి వచ్చే ఉత్తర్వుల ప్రకారం గ్రానైట్ పై 50 శాతం సీనరేజి రుసుము మరియు మిగిలిన చిన్న తరహా ఖనిజాలకు 100 శాతం సీనరేజి రుసుము తక్కువ విధించబడుతుంది

[80] (₹4.43 + ₹1.27 + ₹0.006 + ₹0.03) కోట్లు

[81] జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.36, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.II), తేదీ 14.03.2016

[82] జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.30, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్.II), తేదీ 16.02.2017

[83] కర్నూలు, కడప, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

[84] శ్రీ గౌరా బాబు మరియు శ్రీ మహమ్మద్ గౌస్ అలియాస్ సైమా

విధించబడలేదు, బదులుగా మార్కెట్ విలువ మాత్రమే విధించబడింది. దీని ఫలితంగా, దిగువ **పట్టిక 3.3**లో వివరించిన విధంగా ₹1.94 కోట్ల జరిమానా[85] తక్కువగా విధించబడింది.

**పట్టిక 3.3: తక్కువగా విధించబడిన జరిమానా**

**(₹ కోట్లలో)**

| ఏడీఎమ్‌జీ పేరు | పరిమాణం (చదరపు మీటర్లలో) | జరిమానా | | తక్కువ విధింపు# | |
|---|---|---|---|---|---|
| | | వసూలు చేయాల్సినవి* | విధించబడినవి | జరిమానాతో | జరిమానా లేకుండా |
| బనగానపల్లె | 5,10,830 | 4.39 | 2.45 | 1.99 | 1.94 |

*మూలం: శాఖ అందించిన సమాచారం*

* మార్కెట్ విలువ చదరపు మీటరుకు ₹43 కు రెట్టింపు

# జరిమానా మొత్తం ఐదు లక్షల రూపాయలు వరకు అధికారి/అభీష్టానుసారం విధించవచ్చు

ఫలితంగా, ***అనుబంధం XVIII (ఎ )***లో వివరించిన విధంగా సాధారణ సీనరేజి రుసుము పై తక్కువ జరిమానా విధించడం వలన డీఎమ్ఎఫ్, మెరిట్ వరుసగా ₹2.61 లక్షలు, ₹0.51 లక్షల తక్కువ విధింపుకి దారితీసింది.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను ఆమోదించి, వ్యత్యాసాన్ని వసూలు చేస్తామని, సంబంధిత ఏడీఎమ్‌జీలకు సూచనలను జారీ చేస్తామని పేర్కొంది.

### (బి) తప్పుగా అవలంబించిన ధర మరియు నిబంధన

2020 జూలైలో సవరించిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఖనిజాన్ని అక్రమంగా తవ్వి, తరలించిన వ్యక్తి ఆ ఖనిజ పరిమాణంపై సాధారణ సీనరేజి రుసుము, డీఎమ్ఎఫ్, మెరిట్‌లతో పాటు జరిమానాగా సాధారణ సీనరేజి రుసుముకు అదనంగా 10 రెట్లు చెల్లించాలి.

ఏడీఎమ్‌జీ, బనగానపల్లెలో ఐదుగురు వ్యక్తులకు, మరో లీజుదారుడి లీజు స్థలం నుండి చిన్న తరహా ఖనిజాల (ఎల్‌ఎస్ఎస్ బ్లాక్) తవ్వకాలు జరుపుతున్నందుకు డిమాండ్ నోటీసులు జారీచేసినట్లు (2020 అక్టోబర్) ఆడిట్ గుర్తించింది. లీజుకు తీసుకున్న ప్రాంతాల్లో అనధికార వ్యక్తులు తవ్వకాలు జరుపుతున్నందున, సీనరేజి రుసుముకు 10 రెట్లు జరిమానా విధించాలి. అయినప్పటికీ, ఏడీఎమ్‌జీ సీనరేజి రుసుముకు ఐదు రెట్లు జరిమానా విధించారు. ఫలితంగా తక్కువ జరిమానా విధించబడింది.

ఇంకా, సీనరేజి రుసుము మెట్రిక్ టన్ను లేదా చదరపు మీటర్లలో ఏది ఎక్కువైతే అది వసూలు చేసి ఉండాలి. అయినప్పటికీ, ఏడీఎమ్‌జీ ఖనిజంపై కొలత యూనిట్‌ని సీనరేజి రుసుము యొక్క అధిక విలువకు మార్చలేదు. ఫలితంగా ₹9.22 కోట్ల (***అనుబంధం XVIII(బి)*** లో వివరించినట్లు) తక్కువ జరిమానా విధించబడింది. పర్యవసానంగా, డీఎమ్ఎఫ్ మరియు మెరిట్, సాధారణ సీనరేజి రుసుము పై మొత్తం ₹13.71 లక్షలు మరియు ₹2.74 లక్షలు (***అనుబంధం XVIII(సి)*** లో పేర్కొన్నట్లు) తక్కువగా విధించబడింది.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏడీఎమ్‌జీలను ఆదేశించనున్నట్లు పేర్కొంది.

## 3.2 ఇతర ఆదాయ వనరులు

అనుమతుల జారీ సమయంలో విధించబడి, వసూలు చేసిన రాయల్టీ/ఎస్ఎఫ్ కాకుండా, మైనింగ్ లీజుదారుల నుండి పూచీకత్తు ధరావతులు మరియు ఇతర రాబడులను[86] కూడా శాఖ సేకరిస్తుంది. జిల్లాలో వివిధ లీజుదారులు రవాణా చేసిన లేదా వినియోగించే పెద్ద, చిన్న తరహా ఖనిజాలు రెండింటికీ సంబంధించి, ఖనిజ ఆదాయాన్ని సంబంధిత ఏడీఎమ్‌జీ ద్వారా

85 కనీస జరిమానాని పరిగణనలోకి తీసుకుని లెక్కించబడింది, అంటే మొత్తం ఐదు లక్షల రూపాయిలు మిగిలిపోయింది

86 తప్పనిసరి అద్దె, వార్షిక పరిహార రుసుము, పూచీకత్తు ధరావతు, ఆర్థిక హామీ, ఆలస్యమైన చెల్లింపులపై వడ్డీ, వివిధ అనుమతులు, లైసెన్స్‌ల కోసం దరఖాస్తు రుసుము, ఉపరితల అద్దె, ఉపరితల అద్దెపై సెస్, జరిమానాలు మొదలైనవి

ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఖనిజ ఆదాయ మదింపు[87] (ఎమ్ఆర్ఏ) ద్వారా అంచనా వేయాలి. ఎమ్ఆర్ఏ సంవత్సరానికి వెలికితీసేందుకు అనుమతించబడిన ఖనిజ పరిమాణంతో పాటు బకాయిలను పరిగణనలోకి తీసుకున్న రాబడి యొక్క డిమాండ్, సేకరణ, బకాయిలు కలిగి ఉంటుంది.

### 3.2.1 ఖనిజ ఆదాయ మదింపు, డిమాండ్, సేకరణ, బకాయిల రికార్డుల నిర్వహణ

గనులు మరియు భూగర్భ శాఖ, శాఖ జారీ చేసిన (2020 మార్చి) ఆజ్ఞా పత్రం (సర్క్యులర్), గనుల మాన్యువల్ ప్రకారం, ఏడీఎమ్‌జీ పెద్ద, చిన్న తరహా ఖనిజాలకు సంబంధించిన ఎమ్ఆర్ఏని సిద్ధం చేసి, మునుపటి సంవత్సరం ఆమోదించబడిన ఎమ్ఆర్ఏ కాపీతో పాటు సంబంధిత డీడీఎమ్‌జీకి సమర్పించాలి. ఎమ్ఆర్ఏలు వ్యక్తిగత లీజుదారు ఖాతాలను ధ్రువీకరించడానికి, లీజుదారు నుండి రుసుములు, ఆదాయాల సేకరణను నిర్ధారించడానికి సిద్ధంగా ఉండాలి. పరిశీలన తర్వాత డీడీఎమ్‌జీలు లేదా డీఎమ్‌జీలు, ఎమ్ఆర్ఏలను[88] ఆమోదించాలి. డీడీఎమ్‌జీ/డీఎమ్‌జీ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా ఆమోదించబడిన ఎమ్ఆర్ఏల నకళ్ళు ఖనిజాదాయ బకాయిల తీర్పువేత ధ్రువపత్రాల నకలుతో పాటు ఇప్పటికే ఉన్న/గడువుముగిసిన/రద్దుచేసిన లీజులు/ పెండింగ్‌లో ఉన్న కోర్టు/విజిలెన్స్ కేసులు మొదలైన వాటిపై ఖనిజ ఆదాయ బకాయిల స్థితిపై నివేదిక కోసం సంబంధిత ఏడీఎమ్‌జీకి పంపబడాలి.

ఏడీఎమ్‌జీలు ఎమ్ఆర్ఏలను ఖరారు చేసిన తర్వాత, అంచనాలు డిమాండ్, సేకరణ మరియు బకాయిలు (డీసీబీ[89]) అనే రిజిస్టర్‌లో నమోదు చేయబడతాయి. ఇది ప్రతి ఏడీఎమ్‌జీ క్రింద ఉన్న అన్ని ఎమ్ఆర్ఏలకు సంబంధించిన వివరాలను చూపుతుంది. వసూలు చేయవలసిన బకాయిలను విశ్లేషిస్తూ డీసీబీ నివేదికను తదుపరి సంవత్సరం 15 ఏప్రిల్ నాటికి డీఎమ్‌జీకి సమర్పించాలి.

మొత్తం ఎనిమిది మచ్చుకు తనిఖీ చేసిన ఏడీఎమ్‌జీలలో ఎమ్ఆర్ఏ, డీసీబీ క్రమం తప్పకుండా తయారు చేయబడలేదని ఆడిట్ గుర్తించింది. ఎమ్ఆర్ఏ, డీసీబీ సక్రమంగా లేనప్పుడు, నిర్దేశించిన విధానాల ప్రకారం ఎమ్‌డీసీసీ సిద్ధం చేయబడిందా, డీఎమ్‌జీకి రిటర్న్‌లు సమర్పించబడినవా లేదా అనేది ఆడిట్ ధ్రువీకరించలేకపోయింది.

ఎంపిక చేసిన కార్యాలయాల్లోని డీసీబీ రిజిస్టర్ల పరిశీలనలో గత సంవత్సరం ముగింపు నిల్వ ప్రస్తుత సంవత్సరం ప్రారంభ నిల్వగా చూపడంలో భారీ వ్యత్యాసాలు కనిపించాయి. ఇంత భారీ వ్యత్యాసాలతో ఉన్న డీసీబీ రిజిస్టర్ల ప్రామాణికత, వాస్తవికత నిర్ధారించబడలేదు.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను ఆమోదించి, ఎమ్ఆర్ఏల తయారీని పూర్తి చేసి డీసీబీలను ఖరారు చేయమని అన్ని జిల్లా కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది (2024 జనవరి). ఇంకా, డీసీబీలు 2018-19 నుండి 2022-23 వరకు ఎటువంటి లోపాలు లేకుండా సవరించబడతాయని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

ఎమ్ఆర్ఏలు, డీసీబీలు భౌతికంగా గానీ, ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ ద్వారా గానీ రూపొందించబడలేదు.

### 3.2.2 తక్కువగా వసూలు చేసిన తప్పనిసరి అద్దె, వడ్డీ

ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలు 1966లోని సెక్షన్ 10 ప్రకారం, గని లీజు మంజూరు చేయబడినప్పుడు, లీజు ప్రాంతం నుండి రవాణా చేయబడిన లేదా వినియోగించబడే అన్ని చిన్న తరహా ఖనిజాలపై వివిధ ఖనిజాల కోసం నిర్దేశిత ధరలకు అనుగుణంగా, సీనరేజి రుసుము (ఎస్ఎఫ్) లేదా తప్పనిసరి అద్దె ఏది ఎక్కువైతే అది రుసుముగా విధించబడుతుంది. లీజు ఒప్పంద సమయంలో తదుపరి లీజు సంవత్సరాలకు ముందస్తుగానూ, మొదటి సంవత్సరానికి తప్పనిసరి అద్దె లీజుదారు ద్వారా చెల్లించబడుతుంది. లీజు ప్రాంతం నుండి ఖనిజాల వెలికితీత జరగకపోయినా, కనీస ఆదాయాన్ని పొందేందుకు తప్పనిసరి అద్దెను సేకరిస్తారు. పర్మిట్ల సమయంలో విధించదగిన ఎస్ఎఫ్, లీజుదారు ఇప్పటికే చెల్లించిన తప్పనిసరి అద్దెతో సర్దుబాటు చేయబడుతుంది.

87 13.03.2020 నాటి ఆజ్ఞా పత్రం (సర్క్యులర్) మెమో నెం. 1290/ఎమ్ఆర్/2020తో చదివిన మైన్స్ మాన్యువల్ పేరా 16.8 ప్రకారం
88 రాయల్టీ/సీనరేజి రుసుము డిమాండ్ ₹50 లక్షల పరిమితిలోపు ఉంటే డీడీఎంజీ మరియు ₹50 లక్షలు కంటే ఎక్కువ ఉంటే డీఎమ్‌జీ
89 శాఖ యొక్క మైన్స్ మాన్యువల్‌లోని పారా 16.10 ప్రకారం

### (ఎ) సుద్ద గడ్డ (వైట్ షేల్) తప్పు వర్గీకరణ కారణంగా ఆదాయ నష్టం

భారత ప్రభుత్వం (జీఓఐ) 'సుద్దగడ్డ (వైట్ షేల్)'తో సహా 31 పెద్ద తరహా ఖనిజాలను చిన్న తరహా ఖనిజాలుగా ప్రకటించింది[90] (2015 ఫిబ్రవరి). తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2020 ఫిబ్రవరి 10 వరకు, ఆ ఖనిజాల[91]కు ఒక హెక్టారుకు సంవత్సరానికి ₹15,000 చొప్పున తప్పనిసరి అద్దెను నిర్ణయించింది (2015 నవంబర్). 2020 ఫిబ్రవరి 11 నుండి ఆ ధరను హెక్టారుకు ₹65,000కి సవరించింది.

ఏడీఎమ్‌జీ, యర్రగుంట్ల రికార్డుల పరిశీలనలో ఒక లీజుదారుడు[92] 20 సంవత్సరాల వరకు (2003 నుంచి 2023 వరకు) 83.79 హెక్టార్లలో రెండు మైనింగ్ లీజులు[93] తీసుకున్నట్లు తేలింది. తవ్విన ఖనిజాలలో సుద్దగడ్డ (వైట్ షేల్)తో పాటు అనుబంధ చిన్న ఖనిజాలు ఉన్నాయి. ఏడీఎమ్‌జీ సుద్దగడ్డ (వైట్ షేల్)ను చిన్న తరహా ఖనిజంగా వర్గీకరించడానికి బదులుగా, దానిని పెద్ద తరహా ఖనిజంగా పరిగణించింది. ఖనిజాలను తప్పుగా వర్గీకరించడం వల్ల 2016-22 మధ్యకాలంలో ₹1.13 కోట్ల (***అనుబంధం XIX*** లో వివరించిన విధంగా) తప్పనిసరి అద్దె తక్కువగా వసూలు చేయబడింది.

సుద్దగడ్డ (వైట్ షేల్)ను పెద్ద లేదా చిన్న తరహా ఖనిజంగా వర్గీకరించడానికి సంబంధించి స్పష్టత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలస్యంగా (2022 జూన్) భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు ఆడిట్ గమనించింది. దీనిని చిన్న తరహా ఖనిజంగా మాత్రమే పరిగణించాలని భారత ప్రభుత్వం (2022 ఆగస్టు) స్పష్టం[94] చేసింది.

కేంద్ర ప్రభుత్వం (2022 ఆగస్టు) ఇచ్చిన స్పష్టీకరణ ఆధారంగా, రాష్ట్ర ప్రభుత్వం (2023 ఫిబ్రవరి) సుద్దగడ్డ (వైట్ షేల్) మరియు వైట్‌క్లే చిన్న తరహా ఖనిజాలుగా ప్రకటించింది[95] టన్నుకు సీనరేజి రుసుము ₹180తో పాటు సంవత్సరానికి హెక్టారుకు ₹20,000 చొప్పున తప్పనిసరి అద్దె నిర్ణయించిందని ప్రభుత్వం ప్రత్యుత్తరం ఇచ్చింది (2024 జనవరి). ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం తక్కువగా పొందిన ఆదాయాన్ని వసూలు చేయడం కోసం సంబంధిత లీజుదారునికి డిమాండ్ నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొంది.

ఈ విధంగా, 2016-2022 కాలానికి సుద్దగడ్డ (వైట్ షేల్)ను పెద్ద తరహా ఖనిజంగా తప్పుగా వర్గీకరించడం వల్ల ప్రభుత్వానికి దఖలు కావలసిన ₹1.13 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది.

### (బి) పెంచిన ధరలతో పెద్ద తరహా ఖనిజాలపై తప్పనిసరి అద్దె విధించకపోవడం

ఎమ్ఎమ్‌డీఆర్ చట్టం, 2015 ప్రకారం, ఇనుప ఖనిజం మరియు సున్నపురాయి కోసం తప్పనిసరి అద్దె ధరలు 2019 సెప్టెంబరు నుండి దిగువ వివరించిన విధంగా నిర్ణయించబడ్డాయి:

(సంవత్సరానికి హెక్టారుకు ₹లలో)

| ఖనిజం పేరు | తప్పనిసరి అద్దె ధర | | |
|---|---|---|---|
| | 4వ సంవత్సరం లీజు నుండి # | 5వ మరియు 6వ సంవత్సరం లీజు | 7వ సంవత్సర లీజు |
| సున్నపు రాయి | 800 | 2,000 | 4,000 |
| ఇనుప ఖనిజం | 1,600 | 4,000 | 8,000 |

*# జనవరి 2015 నుండి అమలులోకి వచ్చిన వేలం విధానంలో కాకుండా మంజూరు చేయబడిన లీజులకు తప్పనిసరి అద్దె వర్తిస్తుంది. అన్ని పెద్ద తరహా మైనింగ్ ఖనిజ లీజులు 2015 జనవరి నుండి వేలం ద్వారా మంజూరు చేయబడ్డాయి. 2015కి ముందు మూడేళ్లు పూర్తి అయ్యే లీజులకు సంబంధించి పైన పేర్కొన్న త్పనిసరి అద్దె ధరలు 2019 నుండి వర్తిస్తాయి.*

[90] గెజిట్ సంఖ్య. 423(ఇ) తేదీ 2015 ఫిబ్రవరి 10

[91] మైకా, బరైటీస్, లేటరైట్, అగేట్, డయాస్పోర్, కొరండం తప్ప

[92] మెస్సర్స్ మంగళూరు మినరల్ ట్రేడర్స్

[93] మంగపట్నం గ్రామంలోని పట్టా సర్వే నెంబర్ 730లో 40.469 హెక్టార్ల విస్తీర్ణంలో ఒక లీజు, 08.04.2003 నుండి 07.04.2023 వరకు మరొక లీజు ముద్దనూరు మండలం చింతకుంట గ్రామం సర్వే నెం.425లో 43.320 హెక్టార్ల విస్తీర్ణంలో కలవు

[94] లేఖ సంఖ్య. 16/60/2022-గనులు VI, తేదీ 26.08.2022

[95] జీ.ఓ.ఎమ్ఎస్. నెం.6, తేదీ 10.02.2023

మూడు ఏడీఎమ్‌జీలలో[96], 1972 జూలై నుండి 2012 జనవరి మధ్య కాలంలో మంజూరు చేయబడిన 10 లీజుల కోసం 2019-20 మరియు 2020-21లో రెండు పెద్ద తరహా ఖనిజాలైన సున్నపురాయి, ఇనుప ధాతువులకు సంబంధించి పెంచిన ధరల్లో తప్పనిసరి అద్దె విధించలేదని ఆడిట్ గమనించింది. పెంచిన ధర విధించకపోవటం వల్ల తప్పనిసరి అద్దె ₹28.17 లక్షలు (***అనుబంధం XX*** లో వివరించినట్లు) తక్కువ వసూళ్ళకు దారితీసింది.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం ఈ సమస్యను భారత ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసిందని, అయినప్పటికీ, డిమాండ్ నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది.

## (సి) చిన్న తరహా ఖనిజాలకు సంబంధించి తప్పనిసరి అద్దె యొక్క తక్కువ వసూళ్ళు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ నిబంధనలు, 1966లోని నిబంధన 10ని సవరించి[97] అన్ని చిన్న తరహా ఖనిజాలకు తప్పనిసరి అద్దె ధరను పెంచింది (2020 ఫిబ్రవరి).

ఏడీఎమ్‌జీ కర్నూలు, అనకాపల్లిలలో లీజు దస్తావేజులు, చలాన్ల పరిశీలనలో లీజు ఒప్పంద సమయంలో పెంచిన ధరల ప్రకారం తప్పనిసరి అద్దెను వసూలు చేయలేదని తేలింది. క్రింది **పట్టిక 3.4**లో వివరించిన విధంగా 2020-21 సంవత్సరానికి తప్పనిసరి అద్దె మొత్తం ₹9.22 లక్షలు తక్కువగా వసూలైంది.

**పట్టిక 3.4: చిన్న తరహా ఖనిజాలపై తక్కువగా వసూలైన తప్పనిసరి అద్దె**

(₹ లక్షల్లో)

| కార్యాలయం పేరు | ఖనిజం పేరు | లీజు అమలు తేది | పరిధి (హెక్టారులో) | హెక్టారుకు తప్పనిసరి అద్దె (₹లలో) | విధించవలసిన తప్పనిసరి అద్దె | సేకరించిన తప్పనిసరి అద్దె | తక్కువ విధింపు /వసూలు |
|---|---|---|---|---|---|---|---|
| కర్నూలు[98] | డోలమైట్ | 30.07.2021 | 73.11 | 20,000 | 14.62 | 10.97 | 3.65 |
| | రోడ్డు మెటల్ | 24.02.2020 | 3.93 | 65,000 | 2.55 | 1.96 | 0.59 |
| అనకాపల్లి[99] | రంగు గ్రానైట్ | 11.09.2015 | 13.58 | 1,30, 000 | 17.65 | 12.67 | 4.98 |
| మొత్తం | | | | | | | **9.22** |

*మూలం: శాఖ నుండి సేకరించిన సమాచారం*

ఏడీఎమ్‌జీ, కర్నూలు బదులిస్తూ (2022 డిసెంబర్), పెరిగిన ధరలతో తప్పనిసరి అద్దె వసూలు చేయబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని అనకాపల్లి ఏడీఎమ్‌జీ సమాధానమిచ్చారు. ఇలాంటి లోపాలను సరిదిద్దడానికి అన్ని యూనిట్ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేస్తామని డీఎమ్‌జీ బదులిచ్చారు.

## (డి) తక్కువగా లెక్కించిన వడ్డీ

ఖనిజ రాయితీ నియమాలు 2016 యొక్క నియమం 49 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం చట్టంలో ఉన్న నిబంధనల్లోనూ, దాని ప్రకారం రూపొందించిన నిబంధనలకు ఎటువంటి పక్షపాతం లేకుండా అద్దె, రాయల్టీ లేదా రుసుములలో ఏదైనా ఆలస్యంగా చెల్లించినందుకుగాను సంవత్సరానికి 24 శాతం చొప్పున సాధారణ వడ్డీని, ప్రభుత్వం నిర్ణయించిన గడువు ముగిసిన 60వ రోజు నుండి వసూలు చేయవచ్చు.

[96] బనగానపల్లె: రెండు లీజులు, కడప: ఆరు లీజులు, యర్రగుంట్ల: రెండు లీజులు

[97] జీ.ఓ.ఎమ్.ఎస్. నెం. 11 పరిశ్రమలు మరియు వాణిజ్య (ఎమ్-II) శాఖ), తేది 11.02.2020

[98] శ్రీ బాలాజీ వర్క్స్, శ్రీ కె.ఇ. ప్రతాప్

[99] మెస్సర్స్ తులిప్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్

రెండు ఏడీఎమ్‌జీలలో (బనగానపల్లె మరియు యర్రగుంట్ల), **పట్టిక 3.5**లో వివరించిన విధంగా తప్పనిసరి అద్దెను ఆలస్యంగా జమచేసినందుకు ఇద్దరు లీజుదారులకు[100] సంబంధించిన వడ్డీ ₹1.21 కోట్లు తక్కువగా విధించినట్లు ఆడిట్ గమనించింది.

**పట్టిక 3.5: వివిధ ఛార్జీలు ఆలస్యంగా చెల్లించినందుకు తక్కువగా విధించిన వడ్డీ**

**(₹ కోట్లలో)**

| ఏడీఎమ్‌జీ కార్యాలయాలు | సంవత్సరం | ప్రారంభమైన తప్పనిసరి అద్దె బకాయిలు | సేకరణలు | తప్పనిసరి అద్దె బకాయిల ముగింపు నిల్వ | 24 శాతంగా విధించాల్సిన వడ్డీ | విధించిన వడ్డీ | తక్కువగా విధించిన వడ్డీ |
|---|---|---|---|---|---|---|---|
| బనగానపల్లె | 2017-18 | 6.18 | లేదు | 6.18 | 1.48 | 0.71 | 0.78 |
| యర్రగుంట్ల | 2020-21 | 2.19 | లేదు | 2.19 | 0.52 | 0.09 | 0.43 |
| **మొత్తం** | | **8.37** | **-** | **8.37** | **2.00** | **0.80** | **1.21** |

*మూలం: ఏడీఎమ్‌జీలు అందించిన సమాచారం*

2020 మే నాటికి, ఒక సంస్థ[101] ₹41.60 కోట్ల బకాయి చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2024 జనవరి). సంస్థ కేవలం ₹0.17 కోట్లు మాత్రమే జమ చేసి ఖాయిలా పడిందని పేర్కొంది (2018 డిసెంబర్‌లో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముందు దరఖాస్తు దాఖలు చేసింది). డీడీఎమ్‌జీ యర్రగుంట్లలో మరో లీజుదారుకు[102] సంబంధించి, తప్పనిసరి అద్దె బకాయిలను వేర్వేరు కాలాల్లో చెల్లించారు. లీజుదారుల ఎమ్ఆర్ఏలు సవరించబడి తదనుగుణంగా లీజుదారు చేసిన చెల్లింపు ఆధారంగా వడ్డీ వసూలు చేయబడిందని, అందువల్ల, తక్కువ వడ్డీ వసూలు చేయలేదని తెలియచేశారు.

ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందుకంటే సంవత్సరం మొత్తంలో శాఖ ఎటువంటి బకాయిలు వసూలు చేయలేదు, కాబట్టి, 24 శాతం వడ్డీని విధించి వసూలు చేయాలి.

### 3.2.3 పూచీకత్తు ధరావతుల తక్కువ సేకరణ, జప్తు చేయకపోవడం

ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలు, 1966లోని నిబంధన 14 ప్రకారం, ఒప్పందం చేయడానికి ముందు, గని లీజు కోసం దరఖాస్తుదారు ఒక సంవత్సరకాలపు తప్పనిసరి అద్దె మొత్తాన్ని పూచీకత్తు ధరావతుగా లీజు నిబంధనలు, షరతుల పాటింపుకై చెల్లించాలి. ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలు, 1966లోని నిబంధన 12 (5)(హెచ్)(xii) ప్రకారం, లీజుదారు లేదా వేలందారు నిర్ణీత వ్యవధిలోపు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన ఏదైనా డబ్బును చెల్లించడంలో విఫలమైతే లేదా పూచీకత్తు ధరావతును అందించడంలో నిర్లక్ష్యం చేస్తే లేదా అవసరమైనప్పుడు లీజు ఒప్పందం చేసుకోని పక్షంలో, చెల్లించిన మొత్తాలను జప్తు చేస్తూ, గని లీజును రద్దు చేస్తూ డీడీఎమ్‌జీ ఉత్తర్వు జారీ చేయవచ్చు.

#### (ఎ) తక్కువగా సేకరించిన పూచీకత్తు ధరావతు

ప్రస్తుతం పూచీకత్తు ధరావతు ద్వారా తీసుకుంటున్న ఒకసారి తప్పనిసరి అద్దెని మూడు రెట్లు పెంచుతూ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ గెజిట్[103] నోటిఫికేషన్‌ను జారీ చేసింది (2022 ఫిబ్రవరి). కొత్తవారికి, ఇప్పటికే ఉన్న లీజుదారులందరికీ ఇది వర్తింపజేయబడింది. నోటిఫికేషన్ తేదీ నుండి మూడు నెలల్లోపు ప్రస్తుత లీజుదారుల నుండి వ్యత్యాస మొత్తాన్ని వసూలు చేయాలి.

---

100 ఏడీఎమ్‌జీ బనగానపల్లిలో మెస్సర్స్ పాణ్యం సిమెంట్ ఇండియా లిమిటెడ్ మరియు ఏడీఎమ్‌జీ యర్రగుంట్లలో మెస్సర్స్ ఇండియా సిమెంట్

101 మెస్సర్స్ ఇండియా సిమెంట్స్

102 మెస్సర్స్ పాణ్యం సిమెంట్ ఇండియా లిమిటెడ్

103 జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.8, పరిశ్రమలు & వాణిజ్య శాఖ (ఎమ్-III శాఖ) తేదీ 16.02.2022

ఏడు ఏడీఎమ్‌జీలలో[104], 224 లీజులకు సంబంధించి పూచీకత్తు ధరావతు యొక్క వ్యత్యాస మొత్తాన్ని సేకరించలేదని ఆడిట్ గమనించింది. దీని ఫలితంగా ₹17.88 కోట్ల (***అనుబంధం XXI*** లో వివరించిన విధంగా) తక్కువ వసూలు జరిగింది.

నలుగురు ఏడీఎమ్‌జీలు [105] (2022 ఆగస్టు/డిసెంబర్) పూచీకత్తు ధరావతుకి సంబంధించిన వ్యత్యాస మొత్తాన్ని సేకరిస్తామని బదులిచ్చారు. లీజుదారులందరూ వ్యత్యాసపు పూచీకత్తు ధరావతును జమ చేయాల్సి ఉంటుందని విజయవాడ ఏడీఎమ్‌జీ బదులిచ్చారు. మిగిలిన ఇద్దరు ఏడీఎమ్‌జీలు (అనకాపల్లి, విశాఖపట్నం) విషయాన్ని పరిశీలిస్తామని సమాధానమిచ్చారు (2022 ఆగస్టు). ఆడిట్ గుర్తించిన అటువంటి లోపాలను సరిదిద్దాలని అన్ని యూనిట్ కార్యాలయాలను ఆదేశించామని డీఎమ్‌జీ బదులిచ్చారు.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, పూచీకత్తు ధరావతు సేకరణపై కోర్టు స్టే ఆర్డర్ ఉందని ప్రభుత్వం పేర్కొంది.

సంబంధిత ఏడీఎమ్‌జీలు ఆడిట్ పరిశీలనను అంగీకరించి బకాయి మొత్తాన్ని వసూలు చేస్తామని హామీ ఇచ్చారు. వారు ఈ సమస్యపై కోర్టు ఉత్తర్వుల గురించి ప్రస్తావించనందున ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాకుండా, కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ వివరాలను ప్రభుత్వం ఆడిట్‌కు సమర్పించలేదు.

### (బి) పూచీకత్తు ధరావతు జప్తు చేయకపోవడం

ఆరు[106] ఏడీఎమ్‌జీలలో, 44 లీజుల నుండి పొందిన ₹19.21 లక్షల పూచీకత్తు ధరావతుల మొత్తం, 2006 నవంబర్ నుండి 2022 మార్చి మధ్యలో కాలం చెల్లినప్పటికీ లీజుదారుల (***అనుబంధం XXII*** లో వివరించిన విధంగా) ద్వారా ఉల్లంఘనలకు[107] వాటిని జప్తు చేయలేదని ఆడిట్ గుర్తించింది.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలను ఆమోదించి, పరిపాలనా కారణాల వల్ల పూచీకత్తు ధరావతు జప్తు చేయడంలో జాప్యం జరిగిందనీ గడువు ముగిసిన/మూసివేసిన లీజులకు సంబంధించి, పూచీకత్తు ధరావతు జప్తు చేయడానికి ఆదేశాలు జారీ చేశామని తెలిపింది (2024 జనవరి).

### 3.2.4 మంజూరు చేయబడిన లీజులకు వార్షిక పరిహారంపై నిర్ణయం

ఖనిజ రాయితీ నియమాలు, 2016 (2016 మార్చి నుండి అమలైన) లోని సెక్షన్ 52 ప్రకారం, ఖనిజ రాయితీని కలిగి ఉన్న వ్యక్తి భూమి యజమాని (రాష్ట్ర ప్రభుత్వం)కి వార్షిక పరిహారం చెల్లించవలసి ఉంటుంది. అటువంటి వార్షిక పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారి, నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించవచ్చు. వార్షిక పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న తేదీలోగా లేదా అంతకంటే ముందు చెల్లించాలి.

నిబంధనలను ప్రారంభించి ఏడేళ్లు గడుస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వార్షిక పరిహారం నిర్ణయించేందుకు అధికారిని నియమించలేదని ఆడిట్ గుర్తించింది. ఆడిట్ వ్యవధిలో, 7,649 హెక్టార్ల విస్తీర్ణంలో (***అనుబంధం XXIII*** లో వివరించినట్లు) 144 పెద్ద తరహా ఖనిజ లీజులకు సంబంధించి వార్షిక పరిహారం నిర్ణయించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక పరిహారాన్ని ఖరారు చేయకపోవడంతో వార్షిక పరిహారం రూపంలో వచ్చే ఆదాయాన్ని అంచనా వేయలేకపోయాము.

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం రాయల్టీ మరియు ఉపరితల అద్దెను వసూలు చేస్తోందని, కానీ వార్షిక పరిహార రుసుము వసూలు చేయడంలేదని అంగీకరించింది. అయితే దీనిపై సవివరమైన సమాధానం అందజేస్తామని ప్రభుత్వం తెలిపింది.

[104] అనకాపల్లి, బనగానపల్లె, కడప, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

[105] బనగానపల్లె, కడప, కర్నూలు, యర్రగుంట్ల

[106] అనకాపల్లి, బనగానపల్లె, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

[107] రెండు సంవత్సరాలకు పైగా మైనింగ్ కార్యకలాపాలు నిలిపివేయడం, సరిహద్దు స్తంభాల నిర్మాణం ఏర్పాటు చేయకపోవడం, ఖనిజాలు బకాయిలను కలిగి ఉండటం, పద్దులను సమర్పించకపోవడం, ఈసీ, సీఎఫ్ఈ మరియు సీఎఫ్ఓ మొదలైనవి.

ఈ విధంగా, రూపొందించిన నిబంధనలలో ఖనిజ రాయితీలు కలిగి ఉన్న వారికి ఇచ్చిన భూమిపై వార్షిక పరిహారం పొందే నిబంధన చేర్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పరిహార పరిమాణం నిర్ణయించే అధికారిని నియమించలేదు. అందువల్ల చట్టబద్ధమైన ఆదాయాన్ని పొందే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయింది.

***సిఫార్సు 3.2: ఎమ్ఆర్ఏలు, డీసీబీ మరియు డిమాండ్ నోటీసులు రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించడం కానీ లేదా ఇప్పటికే ఉన్న ఆన్‌లైన్ మినరల్ ఈ-పర్మిట్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఖజానాకు ఎటువంటి నష్టం జరగకుండా తగిన విధంగా వసూలును నిర్ధారించడానికి మానవ ప్రమేయం లేకుండా స్వయంచాలకంగా డిమాండ్ నోటీసులు సంబంధిత ఆదాయాలపై చట్టాలు, నిబంధనల్లో సూచించిన విధంగా వసూలు చేయాలి.***

# అధ్యాయం IV

# అనధికారిక మైనింగ్ కార్యకలాపాలను గుర్తించడం మరియు నివారించడం

పేజీలు 45 –59



# అధ్యాయం IV

## అనధికారిక మైనింగ్ కార్యకలాపాలను గుర్తించడం మరియు నివారించడం

గనులు మరియు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు గనులు/లీజుల తనిఖీ తక్కువగా చేశారు మరియు గనులు మరియు భూగర్భ శాఖ డైరెక్టర్‌కు సందర్శన డైరీలను తెప్పించుకొని, చూడటానికి, పర్యవేక్షించడానికి మరియు గనుల తనిఖీలపై ప్రభుత్వానికి సమీక్ష నివేదికను సమర్పించడానికి పర్యవేక్షణ విధానం లేదు. అక్రమ మైనింగ్ మరియు ఖనిజాల అక్రమ రవాణాను అరికట్టడానికి సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్య దళం పనిచేయకుండా ఉంది. రాష్ట్ర స్థాయి కార్య దళాన్ని ఏర్పాటు చేయలేదు. లీజుల రద్దు/సస్పెన్షన్ కోసం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్/డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ సిఫార్సులపై శాఖ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఏడీఎమ్‌జీ ద్వారా విధించబడిన/ప్రతిపాదించబడిన మరియు డీఎమ్‌జీచే ఆమోదించబడినటువంటి జరిమానాలను ఏ సరైన కారణాలు లేకుండా (కొన్ని సందర్భాల్లో సీనరేజి రుసుములతో సహా) ప్రభుత్వం రద్దు చేసింది. రాష్ట్రంలోని 40 శాతం లీజులకు సంబంధించిన డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ సర్వే పూర్తి కాలేదు. ఖనిజాల రవాణాలో పాల్గొన్న అనేక నమోదిత వాహనాలకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)ను మరియు జీపీఎస్ అనుసందించని/అమర్చని, వాహనాలకు పర్మిట్లు జారీ చేయబడ్డాయి. చాలా తక్కువ సంఖ్యలో క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలను అమర్చడం మరియు అవన్నీ పనిచేయకపోవడం, రాష్ట్రవ్యాప్తంగా రవాణా చేయబడిన ఖనిజాల పరిమాణాన్ని కొలవడానికి వేబ్రిడ్జిలను ఏర్పాటు చేయకపోవడం అనేవి శాఖ అక్రమ మైనింగ్ కార్యకలపాలను నియంత్రణ/అరికట్టడంలో అసమర్థతని తెలియజేస్తుంది. సాంకేతిక సలహాదారు ఐఐఎస్‌సీ సేకరించిన పరిమాణానికి శాఖ నమోదు చేసిన పరిమాణానికి భిన్నంగా ఉంది మరియు ఎంచుకున్న రెండు మండలల్లోని చాలా గనులలో పర్యావరణ నిర్వహణ లేదు.

గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం 1957, అక్రమ మైనింగ్, రవాణా మరియు ఖనిజాల నిల్వను నిరోధించడానికి, దానికి సంబంధించిన ప్రయోజనాల కోసం అధికారిక ప్రకటన ద్వారా నియమాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వంకు అధికారం ఇస్తుంది. ఈ నిబంధనలు రవాణాలో ఉన్న ఖనిజాలను తనిఖీ చేయడానికి చెక్-పోస్టుల ఏర్పాటు, రవాణా చేయబడిన ఖనిజాల పరిమాణాన్ని కొలవడానికి తూనిక సాధనాల ఏర్పాటు వంటి వాటికి అవకాశం కల్పిస్తాయి. ఈ చట్టం, తవ్వకం లేదా నిల్వ స్థలం లేదా రవాణా సమయంలో ఖనిజాలను తనిఖీ చేయడం, దర్యాప్తు చేయడం, కనుగొనడం కోసం నిబంధనల్ని కల్పిస్తుంది.

పర్మిట్ సిస్టమ్, కార్మిక నిబంధనలు, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన తనిఖీలు వివిధ సంస్థలచే నిర్వహించబడుతున్నాయి. గనులు మరియు భూగర్భ శాఖ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఏజెన్సీలు[108] వంటి సంస్థలు తనిఖీలో పాల్గొంటున్నాయి.

### 4.1 ఖనిజాలు, వాటి లీజుల తనిఖీ

గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం 1957లోని సెక్షన్ 24 ప్రకారం, ఏదైనా గని లేదా వదలివేయబడిన గని యొక్క వాస్తవ లేదా సంభావ్య పని స్థితిని నిర్ధారించడం కోసం లేదా ఈ చట్టంతో సంబంధం ఉన్న ఏదైనా ఇతర ప్రయోజనం కోసం లేదా దాని కింద రూపొందించిన నిబంధనల కోసం, సాధారణ ఉత్తర్వు ద్వారా, కేంద్ర

108 ఎమ్ఓఈఎఫ్ & సీసీ, ఎస్ఈఐఏఏ మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

లేదా రాష్ట్ర ప్రభుత్వాలచే అధికారం పొందిన ఏ వ్యక్తి అయినా, ఏదైనా గనిలోకి ప్రవేశించి, తనిఖీ/సర్వేలు చేయవచ్చు, కొలతలు తీసుకోవచ్చు. ఏదైనా గనిలో ఉన్న ఖనిజాల నిల్వలను తూకం వేయవచ్చు లేదా కొలవవచ్చు.

### 4.1.1 శాఖ ద్వారా తనిఖీల నిర్వహణ

శాఖా మాన్యువల్ 1983 లోని నిబంధన 8.5 ప్రకారం, గనులు మరియు భూగర్భ శాఖ అధికార పరిధిలో ఉన్న అన్ని గనులు/క్వారీలను (పని జరుగుతున్నవి మరియు పని జరగని రెండూ) ఒక సంవత్సరం వ్యవధిలో తనిఖీ చేయాలి. ఏ గని/క్వారీని తనిఖీ చేయకుండా వదిలివేయకూడదు. ఇంకా, నిబంధన 8.7 మరియు 8.8 ప్రకారం, ఒక నెలలో నిర్వహించిన తనిఖీల కోసం తనిఖీ చేసే అధికారుల (ఏడీఎమ్‌జీ/డీడీఎమ్‌జీ/ఏడీ (విజిలెన్స్)) యొక్క టూర్ డెయిరీలు ఏకీకృతం చేయబడి/చేసి, సమీక్ష నివేదికను ఆమోదం కోసం తదుపరి నెల 10వ తేదీలోపు డీఎమ్‌జీకి సమర్పించాలి. ఆమోదం పొందిన తర్వాత, దాని తదుపరి నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి సమర్పించాలి. టూర్ డైరీలు ప్రతి నెల తనిఖీ చేసిన పని జరుగు మరియు పని జరగని గనులకు సంబంధించిన వివరణాత్మక నివేదికల సారాంశాన్ని కలిగి ఉండాలి.

2017-22లో గనులు/లీజుల తనిఖీ ఎనిమిది ఏడీఎమ్‌జీలలో[109] అయిదింటిలో లీజుల తనిఖీలు తక్కువ జరిగినట్లు ఆడిట్ గమనించింది. 2017-22లో 8,939 తనిఖీలు నిర్వహించవలసి ఉండగా, 5,953 మాత్రమే జరిగాయి. అందువల్ల (***అనుబంధం XXIV*** లో వివరించిన విధంగా) తనిఖీలో మొత్తం 33 శాతం కొరత ఏర్పడింది. ఇద్దరు ఏడీఎమ్‌జీలు (కడప మరియు నందిగామ) సమాచారాన్ని అందించలేదు. ఏడీఎమ్‌జీ విజయవాడకు సంబంధించి లీజుల కంటే తనిఖీలు ఎక్కువగా జరిగాయి.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా 2020-21 మరియు 2021-22 సంవత్సరాలలో తనిఖీలు తక్కువగా జరిగినట్లు ప్రభుత్వం (2024 జనవరి) సమాధానం ఇచ్చింది. శాఖా మాన్యువల్‌ను సవరించి తదుపరి సూచనలు జారీ చేసినట్లు (2019 ఫిబ్రవరి) ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

2017-20 సమయంలో తనిఖీలు నిర్వహించకపోవడానికి గల కారణాలను ప్రభుత్వం అందించలేదు.

కాబట్టి, శాఖా మాన్యువల్‌లో నిర్దేశించినటువంటి గనులు/క్వారీలపై ఎప్పటికప్పుడు తనిఖీ చేపట్టలేదని స్పష్టమవుతోంది.

### 4.1.2 జిల్లా మరియు రాష్ట్ర స్థాయి కార్య దళం పనితీరు

రాష్ట్రంలో 'గనుల అక్రమ తవ్వకాలు మరియు ఖనిజాల రవాణా'ను అరికట్టేందుకు సమర్థవంతమైన నిఘా కోసం రాష్ట్రస్థాయి కార్య దళం (ఎస్ఎల్‌టీఎఫ్) మరియు జిల్లాస్థాయి కార్య దళం (డీఎల్‌టీఎఫ్) ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (2006 మార్చి) ఆదేశించింది [110] ఎస్ఎల్‌టీఎఫ్ మరియు డీఎల్‌టీఎఫ్‌లకు వరుసగా త్రైమాసికానికి మరియు నెలకు ఒకసారి ఆవర్తన సమావేశాలు నిర్వహించాలి.

డీఎల్‌టీఎఫ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం తమ అధికార పరిధిలోని అక్రమ మైనింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సమీక్షించడం మరియు ఎస్ఎల్‌టీఎఫ్ ఛైర్మన్‌కు[111] తీసుకున్న చర్యలను తెలియజేయడం. అక్రమ మైనింగ్ కార్యకలాపాలను తనిఖీ చేయడం, సమన్వయం చేయడం కోసం డీడీఎమ్‌జీలు/ఏడీఎమ్‌జీలు/అటవీ అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించడానికి, సభ్యులతో[112] పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమన్వయం చేయడానికి మరియు చర్చించడానికి ఎస్ఎల్‌టీఎఫ్‌ని ఏర్పాటు చేయాలి. ఎస్ఎల్‌టీఎఫ్ తీసుకున్న చర్యలు మరియు సిఫార్సులను త్రైమాసిక ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వానికి ఎస్ఎల్‌టీఎఫ్ తెలియజేయాలి.

ఎస్ఎల్‌టీఎఫ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా 17 సంవత్సరాలు తర్వాత కూడా ఎస్ఎల్‌టీఎఫ్ ఏర్పాటు కాలేదు. మచ్చుకు తనిఖీ చేయబడిన జిల్లాలలో డీఎల్‌టీఎఫ్ చాలావరకు పని చేయనిదిగా మిగిలింది. డీఎల్‌టీఎఫ్ ఉనికిలో

---

[109] అనకాపల్లి, బనగానపల్లె, కర్నూలు, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల

[110] జీ.ఓ.ఎమ్ఎస్.నెం.69, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ, తేదీ 08.03.2006

[111] ఎస్ఎల్‌టీఎఫ్ మరియు డీఎల్‌టీఎఫ్‌లకు వరుసగా ప్రభుత్వ కార్యదర్శి మరియు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్నారు

[112] కార్య దళంలో సభ్యులుగా ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ, అటవీ మరియు పోలీసు శాఖ, ఏపీపీసీబీ, డీజీఎమ్ఎస్, ఐబీఎమ్ అధికారులు ఉంటారు. డీఎమ్‌జీ మరియు డీడీఎమ్‌జీ వరుసగా ఎస్ఎల్‌టీఎఫ్ మరియు డీఎల్‌టీఎఫ్‌లకు సభ్య కార్యదర్శులు/కన్వీనర్‌లు

లేకపోవడం అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అరికట్టడానికి మరియు నిరోధించడానికి ఇప్పటికే ఉన్న నిబంధనలను ఉపయోగించుకోవడంలో శాఖ నిష్క్రియా తత్వాన్ని ఎత్తిచూపుతుంది.

డీడీఎమ్‌జీ, కర్నూలులో డీఎల్‌టీఎఫ్ సమావేశం 2018 ఆగస్టులో ఒకసారి మాత్రమే నిర్వహించబడింది మరియు డీడీఎమ్‌జీ, కడపలో ఎటువంటి సమావేశాలు నిర్వహించలేదు. రాష్ట్రంలో ఎస్ఎల్‌టీఎఫ్ ఉనికిలో లేదని డీఎమ్‌జీ (2022 జూన్) బదులిచ్చారు.

ముగింపు సమావేశం సందర్భంగా, రాష్ట్రంలో జిల్లా స్థాయి కార్య దళం పని చేస్తోందని ప్రభుత్వం (2024 మార్చి) పేర్కొంది. అయితే దీనిపై సవివరమైన సమాధానం అందజేస్తామని ప్రభుత్వం తెలిపింది.

సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందుకంటే మచ్చుకు తనిఖీ చేయబడిన జిల్లాల్లోని డీఎల్‌టీఎఫ్ ఆడిట్ వ్యవధిలో ఎక్కువగా పనిచేయలేదు.

ఎస్ఎల్‌టీఎఫ్ లేనప్పుడు మరియు క్రియాత్మకంగా లేని డీఎల్‌టీఎఫ్‌తో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అరికట్టడానికి ఇతర శాఖలతో సమన్వయం, ఇతర శాఖలు జారీ చేసిన నిర్దేశాలను అమలు చేయడం వంటివి నిర్ధారించలేము.

### 4.1.3 నియంత్రణ సంస్థల నిర్దేశాలను అమలు చేయకపోవడం

ఇతర నియంత్రణ సంస్థలు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబీఎమ్) ఇవి పెద్ద తరహా ఖనిజ లీజులను తనిఖీ చేస్తుంది: పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజాల లీజులలో కార్మిక నియమాలు, భద్రతా సమస్యలను పర్యవేక్షించేది గనుల భద్రతా మహాసంచాలకుల (డీజీఎమ్ఎస్) కార్యాలయం; పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఈఎఫ్ & సీసీ) మరియు దాని అధీన కార్యాలయాలు (ఎస్ఈఐఏఏ), ఈసీ మరియు ఇతర కాలుష్య సంబంధిత క్లియరెన్స్‌లలో పేర్కొన్న షరతులకు అనుగుణంగా లీజులను తనిఖీ చేస్తాయి. ఎస్ఈఐఏఏ మరియు డీఈఐఏఏ ద్వారా మంజూరు చేయబడిన పర్యావరణ అనుమతుల నిబంధనలు మరియు షరతులకు సంబంధించిన గనుల తనిఖీ చేసే అధికారాన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి (2018 నవంబర్ నుండి) అప్పగించబడింది.

#### (ఏ) ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా రద్దు ఆదేశాలు ఉన్నప్పటికీ లీజుల కొనసాగింపు

గనులు మరియు ఖనిజాలు (నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం, 1957లోని సెక్షన్ 24, ఏదైనా గని లేదా వదిలివేయబడిన గని యొక్క వాస్తవ లేదా సంభావ్య పని స్థితిని నిర్ధారించడం కోసం ఏదైనా గనిలో ప్రవేశించడానికి మరియు తనిఖీ చేయడానికి ఐబీఎమ్‌కి అధికారం ఇస్తుంది. అటువంటి గనిని సర్వే చేయడానికి మరియు కొలతలు తీసుకోవడానికి, ఏదైనా గని వద్ద ఉన్న ఖనిజాల నిల్వలను తూకం వేయడానికి, కొలవడానికి లేదా కొలతలు తీసుకోవడానికి ఈ చట్టం ఐబీఎమ్‌ని అనుమతిస్తుంది.

గనుల తనిఖీ కోసం ఐబీఎమ్ మాన్యువల్, 2017 ప్రకారం ఐబీఎమ్ పెద్ద తరహా ఖనిజ లీజుల తనిఖీని మైనింగ్ ప్రణాళికలో పేర్కొన్న నిబంధనలకు కట్టుబడి లేదా విధించిన ఏవైనా ఇతర షరతులకు అనుగుణంగా నిర్వహిస్తుంది. ఐబీఎమ్ ఉల్లంఘన స్వభావాన్ని తెలియజేస్తూ, లీజుదారునికి నోటీసులు అందజేసే ప్రక్రియను అనుసరించిన తర్వాత, జరిమానా విధించడం లేదా లీజు రద్దు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఐబీఎమ్ సిఫార్సులపై రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలి.

ప్రాంతీయ కార్యాలయం, ఐబీఎమ్, హైదరాబాద్ నుండి పొందిన సమాచారం యొక్క పరిశీలనలో, రాష్ట్ర వ్యాప్తంగా 196 లీజులను రద్దు చేయాలని ఐబీఎమ్ సిఫార్సు చేసినట్లు వెల్లడించింది (2022 అక్టోబర్). కానీ, గనులు మరియు భూగర్భ శాఖ అందించిన ఓఎమ్ఈపీఎస్ పోర్టల్‌లో ప్రదర్శించబడిన లీజుల జాబితా ప్రకారం 13 లీజులు (***అనుబంధం XXV*** లో వివరించినట్లు) ఇప్పటికీ అమలులో ఉన్న లీజులుగా చూపబడినట్లు ఆడిట్ గుర్తించింది (2022 సెప్టెంబర్).

ఒక సందర్భంలో[113], ఓఎమ్ఈపీఎస్ పోర్టల్ నుండి లీజు ఇప్పటికే తొలగించబడిందనీ, అయితే మరొక సందర్భంలో[114], ప్రభుత్వం మైనింగ్ లీజును రద్దు చేసిందనీ ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2024 జనవరి). మిగిలిన సందర్భాల్లో, మైనింగ్ లీజుల రద్దు ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

ఇంకా, పైన పేర్కొన్న 13 లీజుల యొక్క వివరణాత్మక పరిశీలనలో, దిగువ **పట్టిక 4.1**లో చూపిన విధంగా ఐబీఎమ్ ద్వారా రద్దు చేయడానికి సిఫార్సు చేసినప్పటికీ (2013 అక్టోబర్ నుండి 2021 అక్టోబర్ మధ్య) 13 లీజులలో నాలుగింటిలో అనుమతులు ఇవ్వబడ్డాయని తేలింది.

**పట్టిక 4.1: రద్దు కోసం సిఫార్సు చేసినప్పటికీ లీజులకు మంజూరు చేసిన అనుమతుల వివరాలు**

| క్రమ సంఖ్య | లీజుదారుని ఐడీ | లీజుదారు పేరు | ఐబీఎమ్ సిఫార్సు వివరాలు | తాజా అనుమతి వివరాలు | | |
|---|---|---|---|---|---|---|
| | | | | అనుమతి సంఖ్య | ఆమోదించిన పరిమాణం (క్యూ.మీ లో) | ప్రారంభించిన తేదీ |
| 1. | 722030291 | బి. శారద | ముగింపు కోసం సిఫార్సు చేయబడింది 14.10.2013 | పీఆర్0722030 2910005 | 900 | 9/13/2019 11:55:25 ఏఎమ్ |
| 2. | 912870514 | మెస్సర్స్. దుగర్ ఇన్సులేషన్ ప్రైవేట్ లిమిటెడ్ | రద్దు చేయడానికి సిఫార్సు చేయబడింది 07.06.2019 | పీఆర్0912870 5140014 | 900 | 8/29/2022 5:07:24 పీఎమ్ |
| 3. | 1212070095 | సాయి బాలాజీ మినరల్స్ | | పీఆర్1212070 0950084 | 500 | 1/26/2022 12:18:17 పీఎమ్ |
| 4. | 1312060109 | మెస్సర్స్ శివ లక్ష్మి మినరల్స్ | | పీఆర్1312060 1090034 | 2000 | 12/14/2021 2:04:09 పీఎమ్ |

*మూలం: ఐబీఎమ్ అందించిన సమాచారం*

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను ఆమోదించింది (2024 జనవరి) మరియు డీఎమ్‌జీచే చర్యను విరమించుకునే ముందు అనుమతుల జారీ భవిష్యత్తులో పునరావృతం కాదని పేర్కొంది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కార్యాలయాలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

### (బి) డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీచే అనుమతులను నిలుపువేయుటకు ఆదేశాలను ఇచ్చినప్పటికీ, అనుమతులు జారీ చేయడం

మెటాలిఫెరస్ (లోహ యుక్త) గనుల నిబంధనలు, 1961లోని నియంత్రణ 34 ప్రకారం, గని మేనేజర్‌ని[115] నియమించనంత వరకు ఏ గనిని తెరవకూడదు, పని చేయకూడదు లేదా తిరిగి తెరవకూడదు.

డీజీఎమ్ఎస్ నుండి పొందిన సమాచారాన్ని డీఎమ్‌జీ సమాచారంతో సరిపోల్చి చూసినప్పుడు, మైనింగ్ లీజులకు మేనేజర్‌లను నియమించనందుకు డీజీఎమ్ఎస్ బళ్లారి ప్రాంతం ద్వారా 11 మైనింగ్ లీజులను నిలిపి వేయుటకు ఆదేశాలను జారీ చేసినట్లు వెల్లడైంది (***అనుబంధం XXVI*** లో వివరించబడింది). అయితే, శాఖ 11 మంది లీజుదారులను మైనింగ్ కార్యకలాపాలకు అనుమతించింది.

నిలిపి వేయుటకు ఆదేశాల కోసం సిఫార్సులు నేరుగా డీఎమ్‌జీకి పంపబడిందని డీజీఎమ్ఎస్ (2022 డిసెంబర్) పేర్కొంది. డీజీఎమ్ఎస్ గుర్తించిన ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని ఏడీఎమ్‌జీలందరికీ ఆదేశించినట్లు డీఎమ్‌జీ తెలిపారు.

113 శ్రీ కె. ఆంజనేయులు

114 శ్రీ మహమ్మద్ హుస్సేన్

115 సక్రమంగా నియమించబడిన వ్యక్తి మరియు ఈ నిబంధనల ప్రకారం అవసరమైన అర్హతలు కలిగి ఉండటం

ఏడీఎమ్‌జీ, చిత్తూరు మరియు పలమనేరుకు డీజీఎమ్ఎస్, బళ్లారి ప్రాంతం నుండి ఎటువంటి సమాచారం అందలేదని ప్రభుత్వం (2024 జనవరి) సమాధానం ఇచ్చింది. ఇంకా, ఏడీఎమ్‌జీ చిత్తూరు మరియు పలమనేరు డీజీఎమ్ఎస్, చెన్నై అధికార పరిధిలోకి వస్తాయి కాని బళ్లారి ప్రాంత అధికార పరిధిలోకి కాదు. డీజీఎమ్ఎస్ నుండి నిలిపివేయుటకు ఆదేశాలు రాకపోవడంతో స్టాప్ ఆర్డర్ (ఆపివేయుటకు ఆదేశాలు) జారీ కాలేదు.

డీఎమ్‌జీ నేరుగా డీజీఎమ్ఎస్ నుండి నిలిపివేయుటకు ఆదేశాలను పొందినందున మరియు డీఎమ్‌జీ ద్వారా గుర్తించబడిన ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారాన్ని అందించడానికి అన్ని ఏడీఎమ్‌జీలకు తెలియజేయబడినందున ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు.

### (సి) ఏకీకృత రిటర్న్‌లు సమర్పించకపోవడం

ఎమ్‌సీఆర్, 2016 యొక్క నియమం 59 ప్రకారం, చట్టం క్రింద మంజూరు చేయబడిన లేదా పునరుద్ధరించబడిన అన్ని ఖనిజ రాయితీల యొక్క ఏకీకృత వార్షిక రిటర్న్‌లు మరియు దాని క్రింద రూపొందించబడిన నిబంధనలను అటువంటి మంజూరు లేదా పునరుద్ధరణ తర్వాత రెండు నెలలలోపు రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌కు సమర్పించాలి మరియు డీజీఎమ్ఎస్‌కు సంబంధిత రిటర్న్‌ను తర్వాత సంవత్సరం జూన్ 30వ తేదీలోపు సమర్పించాలి. అన్ని గనుల్లో పనిచేసే ఉద్యోగులు/కార్మికుల భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించడం డీజీఎమ్ఎస్ పాత్ర.

ఆడిట్ వ్యవధిలో మంజూరు చేయబడిన లేదా పునరుద్ధరించబడిన అన్ని ఖనిజ రాయితీల యొక్క ఏకీకృత రిటర్న్‌లను డీజీఎమ్ఎస్‌కి సమర్పించలేదని ఆడిట్ గుర్తించింది.

ఆడిట్ పరిశీలనను డీఎమ్‌జీ అంగీకరించారు మరియు సంబంధిత ఏడీఎమ్‌జీల నుండి సమాచారాన్ని పొందుతానని సమాధానం ఇచ్చారు.

ప్రభుత్వం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు.

ఇది డీఎమ్‌జీ నిబంధనలను పాటించకపోవడాన్ని చూపుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన లేదా పునరుద్ధరించిన లీజుల సమాచారం లేనప్పుడు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ లీజులను విశ్లేషించి, తనిఖీ చేసే స్థితిలో డీజీఎమ్ఎస్ ఉండదు.

***సిఫార్సు 4.1:** ఖనిజాల అక్రమ మైనింగ్ మరియు రవాణాను అరికట్టేందుకు సమర్థవంతమైన, నిఘా కోసం జిల్లా/రాష్ట్ర స్థాయి కార్య దళాన్ని క్రియాశీలం చేయడం ద్వారా మైనింగ్ లీజుల తనిఖీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిఫార్సు చేయబడింది. అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ఐబీఎమ్/డీజీఎమ్ఎస్ చేసిన సిఫార్సులను తక్షణం సమర్ధవంతంగా అమలు చేయాలి.*

## 4.2 సరైన వివరణ లేకుండా జరిమానాల సవరణ

గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు (2015) తన తీర్పులో[116] ఏదైనా నియమం ద్వారా ప్రభుత్వానికి ఉన్న పునఃసమీక్ష అధికారాన్ని న్యాయపరమైన పరిశీలన పరీక్షలో నిలబడటానికి వీలుగా సమర్ధవంతంగా ఉపయోగించాలని స్పష్టంగా పేర్కొంది. కేవలం నమోదు చేయబడిన కారణాలు మాత్రమే అటువంటి అధికారాన్ని ఉపయోగించడం యొక్క సమర్థనీయతను వెల్లడిస్తాయి. ఎందుకంటే అటువంటి ఆదేశాలలో కారణాన్ని నమోదు చేసినప్పుడు మాత్రమే ఆ సమయంలో అధికారి యొక్క అభిప్రాయం బహిర్గతం అవుతుంది.

పరిశీలించిన ఎనిమిది నమూనా ఏడీఎమ్‌జీ[117]లలో ఏడింటిలోని 31 కేసుల్లో ₹84.18 కోట్ల జరిమానాను ప్రభుత్వం ₹9.85 కోట్లకు తగ్గించిందని ఆడిట్ గమనించింది. తద్వారా ఎలాంటి నమోదు చేయబడిన కారణం లేదా సమర్థన లేకుండా జరిమానాను 88.30 శాతం (***అనుబంధం XXVII*** లో వివరించినట్లు) తగ్గించింది. కారణాలు లేదా సమర్థన లేకుండా జరిమానా తగ్గించినందుకు సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి.

[116] రిట్ పిటిషన్ నెం.40621 యొక్క 2015

[117] అనకాపల్లి, బనగానపల్లె, కడప, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం మరియు యర్రగుంట్ల. ఏడీఎమ్‌జీ నందిగామ సమాచారం అందించలేదు

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం మొత్తాలను మాఫీ చేయడానికి ముందు ఖచ్చితత్వాన్ని అంచనా వేయడానికి తిరిగి సర్వేలు నిర్వహించబడుతాయని పేర్కొంది.

సమాధానం ఆమోదయోగ్యం కాదు, ప్రభుత్వం ద్వారా పునఃసమీక్ష ఉత్తర్వులు జారీ చేయబడిన కేసులలో ఆడిట్‌కు కోసం సమర్పించిన పత్రాలలో ఎటువంటి కారణాలు లేదా సమర్థన నమోదు చేయబడలేదు. ఆడిట్ అటువంటి రెండు కేసులను పరిశీలించింది మరియు ఆమోదించిన పునర్విమర్శ ఉత్తర్వులు సమర్థించదగినదిగా లేవు. ఇంకా, సవరణ కేసులకు సంబంధించి వివరణాత్మక ఉత్తర్వులకు లేక రీసర్వే రిపోర్టులకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం ఆడిట్‌కు అందించలేదు.

| సందర్భ పరిశీలన 5 |
|---|
| ఒక లీజుదారు విషయంలో[118], నియమం 26 (1) ఏపీఎమ్ఎమ్‌సీ నియమాలు,1966 ప్రకారం ఏపీఎమ్‌డీసీ మైనింగ్ లీజు ప్రాంతం నుండి 54,655 మెట్రిక్ టన్నుల బరైటీస్‌ను అక్రమ మైనింగ్/రవాణా చేసినందుకుగానూ ₹26.34 కోట్ల సీనరేజి రుసుము, జరిమానా మరియు అదనపు జరిమానాను వసూలు చేయాలని విజిలెన్స్ విభాగం శాఖకి సిఫార్సు చేసింది. దీని ప్రకారం ఏడీఎమ్‌జీ (2019 అక్టోబర్), పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ నోటీసును జారీ చేసింది. లీజుదారుడు పునర్విమర్శ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అంటే, సవరణ/పునర్విమర్శ అధికారం ఉన్న ప్రభుత్వం సవరణ దరఖాస్తును సరైన కారణాలను రికార్డు చేయకుండానే ఆమోదించి, డిమాండ్ నోటిసులను రద్దు చేసింది. |
| ఏడీఎమ్‌జీ కడపలో, ఒక లీజుదారు విషయంలో[119], విజిలెన్స్ విభాగం (2018 జూలై) చక్రాయపేటలోని యూనిట్‌ను తనిఖీ చేసింది మరియు ఆవరణలో 8,485 క్యూబిక్ మీటర్ల రోడ్ మెటల్ స్టాక్‌ను కనుగొన్నారు. డీలర్ లైసెన్స్‌తో పాటు సీనరేజి రుసుము చెల్లింపు రుజువును యూనిట్ సమర్పించలేదు. అందువల్ల, లైసెన్స్ లేని కారణంగా ₹10,000 అదనపు జరిమానాతో పాటు సీనరేజి రుసుము, జరిమానాతో పాటు ₹37.86 లక్షల మొత్తాన్ని వసూలు చేయాలని విజిలెన్స్ విభాగం ఏడీఎమ్‌జీని అభ్యర్థించింది. ఏడీఎమ్‌జీ తదనుగుణంగా ₹37.86 లక్షల చెల్లింపు కోసం నోటీసు (2019 మార్చి) జారీ చేసింది. లీజుదారు ఆలస్యంగా 2018 ఆగస్టులో డీలర్ లైసెన్స్‌ని పొందాడు మరియు 2019 ఏప్రిల్‌లో గని లీజును పొందాడు. ఇంకా, విజిలెన్స్ విభాగం తనిఖీ చేసిన తేదీ తర్వాత (2019 ఏప్రిల్) ప్రభుత్వానికి సవరణ దరఖాస్తు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. పునర్విమర్శ అధికారం కల సిబ్బంది (2019 జూలై) పునర్విమర్శ దరఖాస్తును అనుమతించింది మరియు ఎటువంటి రికార్డ్ చేయబడిన కారణాలు లేకుండా డిమాండ్ నోటీసును రద్దు చేసింది.<br><br>పై వాటిని బట్టి ప్రభుత్వం ఎలాంటి సమర్థన లేకుండా శాఖ విధించిన జరిమానాను మినహాయించడమే కాకుండా, మొత్తం సీనరేజి రుసుమును కూడా మాఫీ చేసిందని, తద్వారా ఆదాయానికి నష్టం వాటిల్లిందని స్పష్టమవుతోంది. ఇంకా, అటువంటి ప్రాధాన్యతను సృష్టించడం భవిష్యత్తులో జరిమానా యొక్క సారూప్యత లేని సవరణల డిమాండ్లకు దారితీయవచ్చు. |

## 4.3 సాంకేతికత ఉపయోగం ద్వారా శాఖ పనితీరును బలోపేతం చేయడం

ఏ రంగం అభివృద్ధిలోనైనా సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుంది. మైనింగ్ రంగంలో, ఖనిజాల అన్వేషణ నుండి ఖనిజాలను తవ్వడం, ఆదాయాన్ని సకాలంలో లెక్కించడం, వాహనాల కదలికలపై ఖచ్చిత పర్యవేక్షణ మరియు అక్రమ మైనింగ్‌ను అరికట్టడం వరకు సాంకేతికత చాలా ముఖ్యమైన పాత్ర కలిగి ఉంటుంది.

కాలక్రమేణా, మైనింగ్ కార్యకలాపాలు విపరీతంగా పెరిగాయి మరియు సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించడంలో సాంకేతికతతో పాటు తగిన మానవశక్తి లభ్యత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

118 మెస్సర్స్ ప్రగతి మినరల్స్

119 మెస్సర్స్ షిర్డీ సాయి క్రషర్స్

### 4.3.1 మానవశక్తి లభ్యత

గనులు మరియు భూగర్భ శాఖలో, వివిధ స్థాయిలలోని అధికారులకు పరిపాలనాపరమైన పనులు, మైనింగ్ లీజులను మంజూరు చేయడం, మైనింగ్ ప్రణాళికలను ఆమోదించడం, తనిఖీలు నిర్వహించడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం, డిమాండ్ నోటీసులు జారీ చేయడం మొదలైనవి, ఇంకా ఏమ్‌సీఏలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అదుపు చేయుట ఇతర శాఖలతో సమన్వయం చేయడం వంటి నిర్దేశిత పనులు అప్పగిస్తారు.

జిల్లా కార్యాలయాల్లో 421 మంజూరైన పోస్టులకుగాను 104 పోస్టులు (24 శాతం), డీఎమ్‌జీ కార్యాలయంలో 187 మంజూరైన పోస్టులకు గాను 99 పోస్టులు (53 శాతం) ఖాళీగా ఉన్నాయని, జిల్లా, డీఎమ్‌జీ కార్యాలయాల్లో అసిస్టెంట్ డైరెక్టర్ (గనులు), అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే), అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టులకు ఎవరినీ నియమించలేదని, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల్లో (26 శాతం) కొరత ఉందని ఆడిట్ గమనించింది. ఇంకా, డీఎమ్‌జీ కార్యాలయంలో అసిస్టెంట్ మైన్స్ ఆఫీసర్ పోస్టులో ఎవరినీ నియమించలేదని ఆడిట్ గుర్తించింది.

వివిధ కేడర్‌లలో 131 అదనపు పోస్టుల మంజూరు కోసం శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు (2017 డిసెంబర్) సమర్పించామని, అయితే ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు రాలేదని డీఎమ్‌జీ బదులిచ్చారు.

ముగింపు సమావేశం సందర్భంగా, ప్రభుత్వం (2024 మార్చి) సమస్య పరిశీలనలో ఉందని మరియు పరిష్కరించబడుతుందని పేర్కొంది.

అందువల్ల, మైనింగ్ కార్యకలాపాలను నియంత్రించే బాధ్యతను అప్పగించినప్పటికీ, శాఖ తక్కువ సిబ్బందితో పని చేయాల్సి వస్తోంది. పోస్టుల మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆరేళ్లకు పైగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

తగినంత మంది సిబ్బంది లేని దృష్ట్యా, సాంకేతికతను అమలు చేయడం చాలా అవసరం. ఎమ్ఆర్ఏలు, డీసీబీలు మరియు ఇతర ముఖ్యమైన రిజిష్టరులు కనీస లేదా మానవ ప్రమేయం లేకుండా సజావుగా రూపొందించబడేలా, సమాచార ప్రవాహంతో సహా రోజువారీ పరిపాలనా పనిని సాధ్యమైనంత వరకు కంప్యూటరీకరించాలి.

### 4.3.2 అక్రమ మైనింగ్ కార్యకలాపాల నివారణకు సాంకేతికత ఉపయోగం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మైనింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించవచ్చు. ఇందులో మైనింగ్ పర్యవేక్షణ వ్యవస్థ (ఎమ్ఎస్ఎస్), భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) యొక్క ఉపయోగం, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డీజీపీఎస్) సర్వే, వెహికల్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (వీటీఎమ్ఎస్), క్లోజ్డ్–సర్క్యూట్ (సీసీ) కెమెరాల ఏర్పాటు, మొదలైనవి. రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగం అమలు స్థితి క్రింది పేరాల్లో చర్చించబడింది.

#### (ఏ) డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ సర్వేలను నిర్వహించడం

ఖనిజాల వేలం నియమాలు 2015 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు డీజీపీఎస్‌ని ఉపయోగించి వేలం ద్వారా మైనింగ్ లీజును మంజూరు చేయడానికి ప్రతిపాదించబడిన ప్రాంతాన్ని గుర్తించి, దానిని అటవీ భూమిగా, రాష్ట్ర ప్రభుత్వం సొంత భూమిగా లేదా ఆధీనంలో లేని భూమిగా వర్గీకరించాలి. మైనింగ్ ప్రణాళిక, మైనింగ్ పథకం మొదలైన వాటి తయారీకి డీజీపీఎస్ అవసరం. ఇది లీజు సరిహద్దు స్తంభాల సరైన స్థానాన్ని తెలుసుకోవడంలో మరియు మైనింగ్ కార్యకలాపాలు లీజు సరిహద్దులో జరుగుతున్నాయో లేదా వెలుపల జరుగుతున్నాయో గుర్తించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

ఏదైనా గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్[120] డేటాబేస్‌లోకి దిగుమతి చేసుకోగలిగే జియో–రిఫరెన్స్డ్ మైనింగ్ లీజు మ్యాప్‌ను సిద్ధం చేయడానికి మరియు రిమోట్ సెన్సింగ్, డ్రోన్ టెక్నాలజీ మొదలైన వాటి ద్వారా ఖచ్చిత సమాచారాన్ని వినియోగదారు/శాఖ విశ్లేషించేందుకుగాను డీజీపీఎస్ సర్వేను ఉపయోగించాలని ఐబీఎమ్ (2010 ఏప్రిల్) నిర్దేశించింది.

[120] జీఐఎస్ అనేది ఇంటరాక్టివ్ ప్రశ్నలను సృష్టించడానికి, ప్రాదేశిక సమాచారాన్ని విశ్లేషించడానికి, డేటా, మ్యాప్‌లను సవరించడానికి మరియు ఈ అన్ని కార్యకలాపాల ఫలితాలను ప్రదర్శించడానికి వినియోగదారులను అనుమతించే సాఫ్ట్‌వేర్ సాధనం. జీఐఎస్ సాంకేతికత అనేది వివిధ నమూనాలను సిద్ధం చేయడానికి, వివిధ మ్యాప్‌లు మరియు రిమోట్ సెన్సింగ్ సమాచారాన్ని కలిపే ఒక సాధనం, వీటిని ఖచ్చిత సమయ వాతావరణంలో ఉపయోగిస్తారు

పెద్ద తరహా ఖనిజాల కొరకు, ఇప్పటికే ఉన్న మైనింగ్ లీజుల యొక్క డీజీపీఎస్ సర్వేను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (2017 జూన్) ఆదేశించింది. ఇంకా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (2018 మార్చి) ఏపీఎమ్ఎమ్‌సీ నిబంధనలను సవరించింది మరియు చిన్న తరహా ఖనిజ లీజుల కోసం మంజూరు చేయబడిన ప్రాంతాల సర్వే మరియు సరిహద్దుల నిర్ధారణ కోసం డీజీపీఎస్ తప్పనిసరి అని పేర్కొంది.

రాష్ట్రంలోని లీజుల డీజీపీఎస్ సర్వే పూర్తి స్థాయి స్థితిపై శాఖ అందించిన సమాచారాన్ని పరిశీలిస్తే, 2022 సెప్టెంబర్ నాటికి మొత్తం 174 పెద్ద తరహా ఖనిజాల లీజుల్లో 100 లీజులకు (57 శాతం) డీజీపీఎస్ సర్వే పూర్తయిందని వెల్లడైంది. చిన్న తరహా ఖనిజాలకు సంబంధించి, 4,290 లీజులలో 2,836 లీజులకు (66 శాతం) డీజీపీఎస్ సర్వే పూర్తయింది.

ముగింపు సమావేశం సందర్భంగా, ప్రభుత్వం (2024 మార్చి) 80 శాతానికి పైగా లీజులు డీజీపీఎస్ సర్వే కింద కవర్ చేయబడిందని మరియు జియో-ట్యాగింగ్ కూడా జరిగిందని పేర్కొంది. డీజీపీఎస్ సర్వే మరియు జియో-ట్యాగింగ్‌కు సంబంధించిన సమాచారం ఆడిట్‌కు సమర్పించబడుతుంది.

జియో ట్యాగింగ్‌తో పాటు పూర్తి చేసిన డీజీపీఎస్ సర్వే వివరాలను ప్రభుత్వం అందించనందున, సమాధానం ఆమోదయోగ్యం కాదు.

పెద్ద మరియు చిన్న తరహా ఖనిజాల లీజుల కోసం డీజీపీఎస్ సర్వే పూర్తి చేయడంలో లోపం డీజీపీఎస్ సర్వే లక్ష్యాలను నెరవేర్చడంలో శాఖ వెనుకబడి ఉందని చూపిస్తుంది. డీజీపీఎస్ సర్వే పూర్తికాకపోవడం చిన్న తరహా ఖనిజాల లీజుల వేలానికి ప్రధాన అటంకం/అడ్డంకిగా ఉంటుంది, అందువల్ల చిన్నతరహా ఖనిజ లీజుల వేలం విధానం ఫలించకపోవచ్చు. ఇంకా, డీజీపీఎస్ సర్వే పూర్తి చేయడం రిమోట్ సెన్సింగ్, డ్రోన్ టెక్నాలజీ మొదలైన వాటి ద్వారా స్వయంచాలిత హెచ్చరికలు అందుకోవటానికి ఆధారం.

### (బి) వెహికల్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ అమలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో వెహికల్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (వీటీఎమ్ఎస్) అమలుపై మార్గదర్శకాలను (2017 నవంబర్) జారీ చేసింది. ఇది ఖనిజాలను రవాణా చేసే వాహనాలన్నీ గనులు మరియు భూగర్భ శాఖలో నమోదు చేయబడాలని నిర్దేశించింది. వాహనాల యజమానులు ఖనిజ రవాణా వాహనాల కోసం జీపీఎస్ ఆధారిత వీటీఎమ్ఎస్ రూపకల్పన, అభివృద్ధి, వ్యవస్థాపన మరియు నిర్వహణ చేసే విధంగా చూడాలి. ఇంకా, శాఖలో రిజిస్టర్ చేయబడిన జీపీఎస్ ప్రారంభించిన వాహనాలకు మాత్రమే ఈ-పర్మిట్‌లు జారీ చేయబడతాయని నిర్ధారించడానికి వీటీఎమ్ఎస్‌ను శాఖ యొక్క ప్రస్తుత ఈ-పర్మిట్ వ్యవస్థతో ఏకీకృతం చేయబడాలి.

ఇంకా, అక్రమంగా జరిగే మైనింగ్, నిల్వ మరియు ఖనిజాల రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం (2017 నవంబర్) శాఖకు నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 120 రోజులలోపు శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేయబడిన అన్ని ఖనిజ రవాణా వాహనాలను జీపీఎస్ ఇన్‌స్టాల్‌ను తప్పనిసరి చేస్తూ, తగిన చర్యలు[121] తీసుకోవాలని ఆదేశించింది.

శాఖ ద్వారా వీటీఎమ్ఎస్ (2018 ఆగస్టు) ప్రారంభించబడింది. ఇంకా, 2022 సెప్టెంబర్ నాటికి, ఖనిజాల రవాణా కోసం శాఖలో 1.03 లక్షల వాహనాలు నమోదు చేయబడ్డాయి. అయితే, 2018-22 మధ్య కాలంలో కేవలం 0.64 లక్షల (62 శాతం) వాహనాల్లో మాత్రమే జీపీఎస్‌ను అమర్చారు. ఇంకా, 2018 ఆగస్టు నుండి 2022 మార్చి మధ్య జారీ చేసిన 66.83 లక్షల పర్మిట్లలో, 27.30 లక్షల (40 శాతం) పర్మిట్లు జీపీఎస్ లేని వాహనాలకు జారీ చేయబడ్డాయి.

ముగింపు సమావేశం సందర్భంగా, ప్రభుత్వం (2024 మార్చి) నిధుల కొరత కారణంగా శాఖ వెహికల్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్‌ను పూర్తిగా అమలు చేయలేకపోయిందని పేర్కొంది.

### (సి) ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ నుండి అందుకున్న హెచ్చరికల సమీక్ష

గనుల మంత్రిత్వ శాఖ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా, అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అరికట్టడానికి అంతరిక్ష సాంకేతికతను ఉపయోగించేందుకు ఉపగ్రహ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ (2016 అక్టోబర్) మైనింగ్ నిఘా వ్యవస్థ

121 జీ.ఓ.ఎమ్ఎస్.నెం.149 పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (ఎమ్-II), తేదీ 01.11.2017 ప్రకారం

(ఎమ్ఎస్ఎస్)ను, అభివృద్ధి[122] చేసింది. ఎమ్ఎస్ఎస్ అనేది ఉపగ్రహ అధికార పర్యవేక్షణ వ్యవస్థ[123]. ఇది చట్టవిరుద్ధమైన మైనింగ్ కార్యకలాపాలను అరికట్టడానికి మరియు ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రతిస్పందించే ఖనిజ పాలనను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎమ్ఎస్ఎస్ అనేది పారదర్శక & పక్షపాత రహిత వ్యవస్థ, ఇది త్వరిత ప్రతిస్పందన సమయం మరియు సమర్థవంతమైన నిఘా సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అక్రమ మైనింగ్ సంఘటనలను అరికట్టడంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సౌలభ్యం కల్పించడంలో 'ఆకాశం నుండి చూస్తున్న కళ్లు' యొక్క నిరోధక ప్రభావం చాలా ఉపయోగకరంగా ఉంది. ఎమ్ఎస్ఎస్ ఏదైనా అసాధారణ కార్యాకలపాలను కనుగొనడానికి మైనింగ్ లీజు సరిహద్దు చుట్టూ 500 మీటర్ల ప్రాంతాన్ని తనిఖీ చేస్తుంది. ఏదైనా వ్యత్యాసం కనుగొనబడితే వెంటానే సూచన అందిస్తుంది. అక్రమ మైనింగ్‌ను గుర్తించేందుకు వీలుగా మొబైల్ యాప్‌ను కూడా అభివృద్ధి చేసి ప్రారంభించడం జరిగింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లోని చిన్నతరహా ఖనిజాల కోసం ఎమ్ఎస్ఎస్‌ని అమలు చేయాలని సూచించబడ్డాయి.

ఒక రాష్ట్రానికి సంబంధించి ఐబీఎమ్ ద్వారా రూపొందించిన హెచ్చరికలు/సూచినలు డీఎమ్‌జీకి సిఫార్సు చేయబడతాయి. పొందిన సిఫార్సును డీఎమ్‌జీ, ఎవరి అధికార పరిధిలో కలదో, సంబంధిత ఏడీఎమ్‌జీలకు సిఫార్సు చేస్తారు. సంబంధిత ఏడీఎమ్‌జీలు ప్రదేశాన్ని పరిశీలించిన తర్వాత చర్య తీసుకున్న నివేదికను డీఎమ్‌జీ ద్వారా ఐబీఎమ్‌కి సమర్పిస్తారు.

2020-21 మరియు 2021-22 మధ్య కాలంలో అందుకున్న హెచ్చరికల/సూచనల సంఖ్య, తనిఖీ చేసిన ప్రదేశాలు మరియు అక్రమ మైనింగ్ కేసులు సంబంధించిన సమాచారం ఏడీఎమ్‌జీ కర్నూలు దగ్గర మాత్రమే ఉందని ఆడిట్ గుర్తించింది. అందుకున్న 24 సూచనలలో, తనిఖీ తర్వాత మూడు[124] అనధికార/అక్రమ మైనింగ్, ఘటనలు (***అనుబంధం XXVIII*** లో వివరించినట్లు) గుర్తించబడ్డాయి. ఏడీఎమ్‌జీ సీనరేజి రుసుము (ఎస్ఎఫ్)/జరిమానాల వసూలు కోసం సంబంధిత వారికి డిమాండ్ నోటీసులు జారీ చేసింది. ఇతర ఏ ఏడీఎమ్‌జీలు డేటాను నిర్వహించలేదు.

ఇంకా, డీఎమ్‌జీ మరియు ఐబీఎమ్ అందించిన హెచ్చరికల సమాచారం యొక్క ధ్రువీకరణ **పట్టిక 4.3**లో వివరించిన విధంగా క్రింది అసమతుల్యతలను వెల్లడించింది.

**పట్టిక 4.3: అందుకున్న హెచ్చరికల/సూచనల సంఖ్య మరియు తీసుకున్న చర్యల మధ్య అసమతుల్యతను చూపే పట్టిక**

| సంవత్సరం | ఐబీఎమ్ అందించిన సమాచారం | | శాఖ ఇచ్చిన సమాచారం | |
|---|---|---|---|---|
| | గుర్తించబడిన హెచ్చరికల/సూచనల సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వానికి పంపబడిన హెచ్చరికల/సూచన సమాచారం యొక్క సంఖ్య | అందుకున్న హెచ్చరికల/సూచన సంఖ్య | గుర్తించిన అక్రమ మైనింగ్‌ల సంఖ్య |
| 2017-18 | లేదు | లేదు | లేదు | లేదు |
| 2018-19 | 8 | 8 | 20 | లేదు |
| 2019-20 | లేదు | లేదు | 15 | లేదు |
| 2020-21 | లేదు | లేదు | లేదు | 2 |
| 2021-22 | 28 | 28 | లేదు | లేదు |
| మొత్తం | 36 | 36 | 35 | 2 |

*మూలం: శాఖ మరియు ఐబీఎమ్ అందించిన సమాచారం*

2018-22 మధ్య కాలంలో ఏ సంవత్సరాల్లో డేటా సరిపోలడం లేదని ఆడిట్ గమనించింది, ఇది ఈ సంస్థల మధ్య సమన్వయ లోపాన్ని చూపుతుంది. ఐబీఎమ్ ప్రకారం, 36 సూచనలలో 30పై చర్య తీసుకున్న నివేదికలు స్వీకరించబడ్డాయి మరియు డీఎమ్‌జీ ప్రకారం, 35 సూచనలపై చర్య తీసుకున్న నివేదికలు ఐబీఎమ్‌కి పంపబడ్డాయి.

122 ఐబీఎమ్ జారీ చేసిన అక్రమ మైనింగ్‌పై సిఫార్సు/నివేదికలోని సెక్షన్ 7 ప్రకారం

123 భాస్కరాచార్య ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్, గాంధీనగర్ మరియు మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సమన్వయంతో

124 సూచన సంఖ్య: ఏప్రిల్ (02-2020), ఏప్రిల్ (06-2020), మరియు ఏప్రిల్ (11-2020)

ఎమ్ఎస్ఎస్ ద్వారా ఉత్పత్తియైన సూచనలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేయబడతాయనీ ఐబీఎమ్ జవాబు ఇచ్చింది (2022 నవంబర్). ఇంకా, 30 సూచనలకు మాత్రమే చర్యలు తీసుకున్న నివేదికలు అందాయని ఐబీఎమ్ పేర్కొంది.

అందువల్ల, గుర్తించిన హెచ్చరికల/సూచనలను తక్షణమే తనిఖీ చేసి, ఐబీఎమ్ సూచించిన విధంగా అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకున్నట్లు నిర్ధారించడానికి సంస్థల మధ్య ఎలాంటి పంపబడిన/తగిన యంత్రాంగం లేదు.

ముగింపు సమావేశం సందర్భంగా, ప్రభుత్వం (2024 మార్చి) గుర్తించిన ట్రిగ్గర్/సూచనలపై చర్య తీసుకున్న నివేదికలు సమర్పించబడుతున్నాయని మరియు ఎక్కడ అక్రమ మైనింగ్ జరిగినట్లు గమనించబడిందో అక్కడ కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

### (డి) క్లోజ్-సర్క్యూట్ కెమెరాలు అమర్చడం మరియు వేబ్రిడ్జిలను ఏర్పాటు చేయడం

దశల వారీగా ప్రాధాన్యతా ప్రాతిపదికన క్లోజ్డ్ సర్క్యూట్ (సీసీ) కెమెరాలు, వేబ్రిడ్జిలను అమర్చడం/స్థాపనతో పాటు వాహనాల రాకపోకలను సమర్థవంతంగా పర్యవేక్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం[125] (2016 ఫిబ్రవరి) వాణిజ్య పన్నుల శాఖకు సూచించింది.

సీసీ కెమెరాలు మరియు వేబ్రిడ్జిలను తగిన ప్రదేశాల్లో అమర్చడానికి/స్థాపన చేయడము యొక్క ముఖ్య ఉద్దేశ్యం, వాహనాల రాకపోకలపై ఖచ్చిత నిఘా మరియు అక్రమ మైనింగ్ కార్యకలాపాలను ఖచ్చిత ప్రాతిపదికన ఆరికట్టడం.

(i) సీసీ కెమెరాల పనితీరుకు సంబంధించి, పది చెక్‌పోస్టుల[126] వద్ద సీసీ కెమెరాలను అమర్చాలని ప్రతిపాదించినట్లు శాఖ తెలియజేసింది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆరు[127] చెక్‌పోస్టులను ప్రతిపాదించారు. అయితే, కేవలం నాలుగు చెక్‌పోస్టుల[128] వద్ద మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి మరియు ఆడిట్ తేదీ నాటికి అవి పని చేయనివిగా మిగిలిపోయాయి (దుర్మార్గులచే ధ్వంసం చేయబడ్డాయి). ఇంకా, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం నియమించబడిన సంస్థ సంఘటనలు పునరావృతం కారణంగా వారంటీ వ్యవధి తర్వాత పనులు చేపట్టలేకపోయింది.

కావున, చాలా పరిమిత ప్రదేశాలలో అమర్చబడిన సీసీ కెమెరాలు కూడా పనిచేయట్లేదు మరియు అక్రమ మైనింగ్‌పై ఖచ్చిత సమయంలో తనిఖీ చేసే సాంకేతికత యొక్క ఈ విధానం విజయవంతం కాలేదు.

(ii) ప్రతి వాహనం ద్వారా ఖనిజాలను రవాణా చేయడానికి జారీ చేయబడిన పర్మిట్‌లు నింపబడిన/రవాణా చేయబడిన ఖనిజ బరువును పేర్కొనాలి. తనిఖీ సమయంలో, శాఖ పర్మిట్‌ల ప్రకారం వాహనాలు రవాణా చేసే ఖనిజాల పరిమాణం/బరువును నిర్ధారించాలి.

వేబ్రిడ్జ్‌ల స్థాపన మరియు పనితీరును అంచనా వేయడానికి, ఏర్పాటు చేయబడిన ప్రదేశం మరియు వేబ్రిడ్జ్‌ల యొక్క సామర్థ్యంపై సమాచారాన్ని అందించాలని ఆడిట్ అభ్యర్థించింది.

వేబ్రిడ్జ్‌ల ఏర్పాటు కోసం వేబ్రిడ్జ్‌ల ఎంపానెల్‌మెంట్ దరఖాస్తు అభివృద్ధి చేయబడిందని, అయితే రిజిస్ట్రేషన్ కోసం సంస్థలు ముందుకు రాకపోవడంతో దానిని నిలిపివేసినట్లు డీఎమ్‌జీ బదులిచ్చారు (2022 అక్టోబర్).

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, ప్రభుత్వం మొదట్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది, అయితే, గ్రామస్తుల నుండి వ్యతిరేకత కారణంగా అది అమలు చేయబడలేదు. ఇప్పుడు శాఖ బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా, వేబ్రిడ్జ్‌ల అవసరం లేని ఘనపరిమాణ కొలత విధానం అనుసరించబడుతోంది.

అనేక ఖనిజాలకు (ఉదాహరణ: సున్నపురాయి) సంబంధించి బరువు ఆధారంగా రాయల్టీని చెల్లిస్తారు కాబట్టి ఘనపరిమాణ వ్యవస్థ కొలత విధానాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడిస్తున్న ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు.

[125] మెమో నెం. 685/14.II(2)/2015 తేదీ 01.02.2016 ఇండియా & కామ్ (ఎమ్ II) శాఖ నుండి

[126] ఇచ్చాపురం, కొడికొండ, నరహరి పేట, నాగలాపురం, పలమనేరు, పొందుగల, తడుకుపేట, తానా, తుంగభద్ర వంతెన, తడ

[127] బేతంచెర్ల, బుగ్గ, ధోనే, ఇబ్రహీంపట్నం, పిడుగురాళ్ల మరియు తడ

[128] బేతంచెర్ల, బుగ్గ, ఇబ్రహీంపట్నం మరియు తడ

వేబ్రిడ్జ్‌లు లేనప్పుడు, రవాణా చేయబడిన ఖనిజాల పరిమాణాల ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి తనిఖీ అధికారులు నిర్వహించే తనిఖీల ప్రభావం ఉండదు. వేబ్రిడ్జ్‌లను ఏర్పాటు చేయకపోవడం అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు నమ్మకమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం పట్ల శాఖ యొక్క లోపభూయిష్ట వైఖరిని తెలియజేస్తోంది.

ఈ విధంగా, ఖనిజాల అక్రమ రవాణాపై నిరంతర భౌతిక పర్యవేక్షణను నిర్వహించడానికి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, శాఖ పెద్ద తరహా మరియు చిన్న తరహా ఖనిజాల కోసం డీజీపీఎస్ సర్వేను పూర్తి చేయలేదు, ఖనిజాలను రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ఆధారిత వీటీఎమ్ఎస్‌ను అమలు చేయలేదు. ఇంకా, అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి పరిమిత స్థానాల్లో అమర్చిన సీసీ కెమెరాలు కూడా పని చేయటం లేదు.

రాష్ట్రంలో మైనింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని శాఖ వినియోగించుకోలేదని దీన్ని బట్టి తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో గనులు, భూగర్భ శాఖ ఏర్పాటు చేసిన మానిటరింగ్ వ్యవస్థ సరిపోదని అర్థమవుతుంది.

***సిఫార్సు 4.2: అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై నిఘా ఉంచటానికి మరియు అరికట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని లీజులకు డీజీపీఎస్ సర్వేను నిర్వహించాలి, ఖనిజాలు రవాణా చేసే అన్ని వాహనాలు నమోదు చేయబడి అట్టి వాహనములు జీపీఎస్‌తో అనుసరించబడి, తగిన/నిర్దేశిక ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి.***

## 4.4 సందర్భ పరిశీలన

పనితీరు ఆడిట్‌లో భాగంగా, ఆడిట్ బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)కి చెందిన సాంకేతిక బృందంతో కలిసి పనిచేసింది మరియు ఏడీఎమ్‌జీల (నందిగామ, బనగానపల్లె) పరిధిలో రెండు మండలాలు అనగా జగ్గయ్యపేట మరియు కొలిమిగుండ్ల మైనింగ్ లీజుల నుండి సేకరించిన సున్నపురాయి ఖనిజ పరిమాణాన్ని రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించి అంచనా వేయడానికి సాంకేతిక సలహాదారుగా (2022 ఏప్రిల్) వారిని నియమించింది. గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి మైనింగ్ ప్రదేశాలల్లో క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టారు. సున్నపురాయి ఎంపిక క్రింది ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది:

| అధ్యయనం కోసం సున్నపురాయి ఎంపిక ఆధారంగా | |
|---|---|
| ఖనిజ మరియు దాని ఆర్థిక ప్రాముఖ్యత | పెద్ద తరహా ఖనిజాలకు సంబంధించి సున్నపురాయి అత్యధిక ఆదాయాన్ని అందించింది. ఆడిట్ సమయంలో మొత్తం పెద్ద తరహా ఖనిజ ఆదాయం ₹1,868.22 కోట్లకుగాను సున్నపురాయి ₹1,780.89 కోట్లు (95.30 శాతం) మేర ఆదాయాన్ని అందించింది. |
| గని సగటు పరిధి | గని యొక్క సగటు విస్తీర్ణంలో సున్నపురాయి లీజులు భారీ విస్తీర్ణమును కలిగి ఉన్నాయి. ప్రతి సున్నపురాయి లీజు సగటు పరిధి 180.85 హెక్టార్లు. |
| డీజీపీఎస్ సర్వే సంబంధిత పూర్తి | సున్నపురాయి లీజులకు సంబంధించి డీజీపీఎస్ సర్వే 72 శాతం వరకు పూర్తయింది. |

### (ఎ) సందర్భ పరిశీలన యొక్క లక్ష్యం

ఈ క్రింది వాటిని నిర్ధారించడం ఈ ప్రయత్నం యొక్క లక్ష్యాలు:

- ల్యాండ్ కవర్ డైనమిక్స్ : ల్యాండ్ కవర్‌లో ప్రాదేశిక-తాత్కాలిక మార్పులు[129] (టెంపోరల్ స్కేల్‌లో రిమోట్ సెన్సింగ్ డేటాను ఉపయోగించడం) మరియు ల్యాండ్ కవర్ యొక్క ప్యాచ్ డైనమిక్స్[130].

[129] స్థలం మరియు సమయం రెండింటిలోనూ డేటా సేకరించబడినప్పుడు డేటా విశ్లేషణలో స్పాటియోటెంపోరల్ లేదా స్పేషియల్ టెంపోరల్ ఉపయోగించబడుతుంది. ఇది ఒక నిర్దిష్ట ప్రదేశం మరియు సమయంలో జరిగిన సంఘటలను వివరిస్తుంది

[130] పాచ్ డైనమిక్స్, ఎకాలజీలో, పర్యావరణ వ్యవస్థ యొక్క నిర్మాణం, పనితీరు మరియు డైనమిక్స్ దాని చిన్న ఇంటరాక్టివ్ ప్రాదేశిక భాగాల (ప్యాచ్‌లు) యొక్క విశ్లేషణ నుండి అర్థం చేసుకోవచ్చని మరియు అంచనా వేయవచ్చని సూచించే సైద్ధాంతిక విధానం

➢ పేర్కొన్న మండలాల్లోని గని గుంతలను గుర్తించడం (ప్రాదేశిక పరిధి మరియు స్థానం).

➢ ఆమోదించబడిన గని ప్రణాళిక ప్రకారం (i) తవ్వకాల కార్యకలాపాల పరిధిని అంచనా వేయడానికి, (ii) అనధికారిక గని స్థానాలను గుర్తించడానికి మ్యాప్ చేయబడిన వివరాలతో అధీకృత తవ్వకాల డేటాను అతివ్యాప్తి చేయడం.

➢ పరిసర ప్రాంతంలో పెరుగుతున్న మానవజన్య[131] కార్యకలాపాల కారణంగా బెదిరింపుల అంచనా.

➢ గని లీజుదారులు చేపట్టిన పర్యావరణ పరిరక్షణ చర్యలపై సమృద్ధి.

**(బి) క్షేత్ర పరిశోధన కోసం ప్రమాణాలు**

ఖచ్చితత్వ జీపీఎస్[132] (ప్రీ-కాలిబ్రేటెడ్) మరియు కోణమాపకాన్ని[133] ఉపయోగించి క్షేత్ర పరిశోధనలు జరిగాయి. సంబంధిత అధ్యయన ప్రాంతాల రిమోట్ సెన్సింగ్ డేటా నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ), హైదరాబాద్. నుండి సేకరించబడింది. రిమోట్ సెన్సింగ్ డేటా నుండి వివిధ భూ వినియోగ రకాలను వివరించడంలో సహాయం చేయడానికి డేటా ఉపయోగించబడింది. టోపోగ్రాఫిక్ (స్థలాకృతి) మ్యాప్‌లు రిమోట్‌గా గ్రహించిన డేటాను సరిదిద్దడానికి భూమి నియంత్రణ పాయింట్‌లను అందించాయి. వివిధ ల్యాండ్ కవర్ రకాలను గుర్తించడానికి సర్వే ఆఫ్ ఇండియా (ఎస్ఓఐ) టోపో షీట్‌లు (1:50000 మరియు 1:250000 స్కేల్స్) డిజిటలైజ్ చేయబడ్డాయి. ఫీల్డ్ కొలతల కోసం ప్రీ-కాలిబ్రేటెడ్ జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్-గార్మిన్ జీపీఎస్ యూనిట్) ఉపయోగించబడింది. రిమోట్ సెన్సింగ్ డేటాను క్షేత్రపు కారకంగా సరిచేయడానికి మరియు వర్గీకృత భూ వినియోగ సమాచారాన్ని ధ్రువీకరించడానికి భూమి నియంత్రణ పాయింట్లు ఉపయోగించబడ్డాయి.






లోతు కొలత & ప్రాదేశిక సమాచార సేకరణ

క్షేత్ర పరిశోధన ఖనిజ దిబ్బలు, తవ్వగల పరిమాణాలు, డిప్‌లు, సున్నపురాయి నాణ్యత మరియు గొయ్యి యొక్క లోతు/మందము వంటి విలువైన సమాచారాన్ని అందించింది. సంకలనం చేయబడిన సమాచారం గని యొక్క రూపురేఖలను అభివృద్ధి చేయడంలో సహాయపడింది.

131 శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రజలు కలిగించే లేదా ప్రభావితం చేసే పర్యావరణ మార్పును సూచించడానికి "మానవజన్య" అనే పదాన్ని ఉపయోగిస్తారు

132 జీపీఎస్ స్థానాన్ని గుర్తించడానికి మరియు గని యొక్క ప్రాదేశిక పరిధిని మ్యాప్ చేయడానికి ఉపయోగించబడుతుంది

133 గని యొక్క స్థానాన్ని గుర్తించడానికి మరియు ప్రాదేశిక పరిధిని మ్యాప్ చేయడానికి జీపీఎస్ ఉపయోగించబడుతుంది స్థిరమైన స్టేషన్ (బేస్ స్టేషన్)కి సంబంధించిన సాపేక్ష ఎత్తులను కొలవడానికి కోణమాపకం ఉపయోగించబడుతుంది మరియు వివిధ లోతుల అంతటా కోణాలను కొలవడానికి ఉపయోగించబడుతుంది, ఇది వెలికితీసిన ప్రాంతం యొక్క ఎత్తు రేఖాసూచన చిత్రం (ఆకృతులు) ను రూపొందించడంలో సహాయపడుతుంది

### (సి) వెలికితీసిన సున్నపురాయి యొక్క పరిమాణం పై పరిమాణీకరణ

వెలికితీసిన సున్నపురాయి మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని (i) మొత్తం ఘనపరిమాణమును పొందడానికి వ్యత్యాస అకృతి ఘనపరిమాణమును లెక్కించడం మరియు సమగ్రపరచడం మరియు (ii) అసలు భూభాగంతో ప్రస్తుత భూభాగం (డీఈఎమ్ (డిజిటల్ ఎలివేషన్ మోడ్) ఫీల్డ్ కొలతల ఆకృతుల ఆధారంగా రూపొందించబడింది) యొక్క వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని లెక్కించబడుతుంది (టోపోగ్రాఫిక్ మ్యాప్ యొక్క ఆకృతుల ఆధారంగా). గని యొక్క ఘనపరిమాణం మరియు సాంద్రత (2600 కేజీ/సాంద్రత)ను పరిగణనలోకి తీసుకుని తవ్విన మొత్తం పదార్థం మొత్తం పరిమాణం లెక్కించబడింది. గని గుంటల యొక్క ప్రతి ప్రదేశంలో లెక్కించబడిన పరిమాణాన్ని సంబంధిత సంస్థ/ఏజెన్సీ నివేదించిన పరిమాణంతో పోల్చబడింది.

### 4.4.1 నమూనా మండలాల్లోని లీజుల నుండి సేకరించిన సున్నపురాయి అంచనా



గుంత సంఖ్య : 2

లోతు కొలత & ప్రాదేశిక సమాచార సేకరణ

టెంపోరల్ హై రిజల్యూషన్ స్పేషియల్ డేటా (తాత్కాలిక అధిక స్పష్టత ప్రాదేశిక సమాచారం) (గూగుల్ ఎర్త్) మరియు తాజా (2022 మే) రిమోట్ సెన్సింగ్ డేటా[134] మరియు సర్వే ఆఫ్ ఇండియా టోపోగ్రాఫిక్ షీట్‌లను ఉపయోగించి నమూనా మండలాల్లోని ఎంపిక చేసిన గనుల వద్ద వెలికితీసిన సున్నపురాయి పరిమాణీకరణ జరిగింది. సాంకేతిక సలహాదారు (ఐఐఎస్‌సీ బెంగళూరు) జగయ్యపేట[135] మరియు కొలిమగుండ్ల మండలాల్లో, వాస్తవ వెలికితీత మరియు నివేదించబడినవి 10 శాతం వరకు పరిమాణం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. సాంకేతిక సలహాదారు, వారు సేకరించిన పరిమాణంలో వ్యత్యాసమును ఐదు శాతం జోడించి లేదా తీసివేసి అంచనా వేయాలని సూచించారు. సాంకేతిక సలహాదారు సమర్పించిన నివేదిక నుండి ఆడిట్ గమనించింది ఏమనగా:

(ఎ) సాంకేతిక సలహాదారు ద్వారా లెక్కించిన పరిమాణం, రెండు మండలాల్లోని 11 సున్నపురాయి లీజులలో శాఖ పేర్కొన్న (ఐదు శాతం మార్జిన్ మినహా) సేకరించిన పరిమాణం నుండి మారుతూ ***అనుబంధం XXIX (ఎ)*** లో వివరించిన విధంగా ఉంది. ఆరు లీజులకు సంబంధించి, శాఖ ద్వారా చూపబడిన/రికార్డు చేయబడిన సేకరించిన పరిమాణం (11.06 కోట్ల మెట్రిక్ టన్నులు) కంటే ఐఐఎస్‌సీ వారు లెక్కించిన పరిమాణం అంచనా (11.31 కోట్ల మెట్రిక్ టన్నులు) ఎక్కువగా ఉంది. కాబట్టి, అక్కడ 25.73 లక్షల మెట్రిక్

134 సెంటినెల్ 2ఎ/బి, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కొనుగోలు చేసింది

135 బుద్వాడాలోని సర్వే నంబర్ 367/పి వద్ద రామ్‌కో సిమెంట్స్ కాకుండా

టన్నుల ఖనిజాల సేకరణ ఎక్కువగా జరిగింది. ఇది పరిమితి కన్నా ఎక్కువగా ఖనిజాల సేకరణ జరిపారని అనుమానాలకు దారి తీస్తుంది.

అటువంటి కేసుల కోసం, ఎమ్ఎమ్డీఆర్ చట్టం, 1957 యొక్క నియమం 21(5) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం అటువంటి వ్యక్తి నుండి సేకరించబడిన ఖనిజాలపై జరిమానాను వసూలు చేయవచ్చు, లేదా అటువంటి ఖనిజం ఇప్పటికే ఉపయోగించనట్లయితే, దాని ధర కూడా తిరిగి పొందవచ్చు. అటువంటి వ్యక్తి నుండి, అద్దె, రాయల్టీ లేదా పన్నును కూడా పొందవచ్చు.

పైన పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా, పైన పేర్కొన్న లీజులలోని ఆరు లీజులలో నుండి ఎక్కువగా సేకరించబడిన పరిమాణముకు విధింపబడే/జరిమానాను ₹104.98 కోట్లుగా ఆడిట్ లెక్కించింది. అదే విధంగా, ఖనిజాల యొక్క రాయల్టీ మొత్తం ₹20.58 కోట్లు, ఇంకా, డీఎమ్ఎఫ్ మరియు ఎన్ఎమ్ఈటీ వరుసగా ₹6.18 కోట్లు మరియు ₹0.41 కోట్లుగా నిర్ధారించబడ్డాయి (***అనుబంధం XXIX (బి)*** లో వివరించబడింది).

(బి) మైన్ స్పాయిల్ అని కూడా పిలువబడే అధిక భారం ఉండే[136] భారీ కుప్పలు, ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడం అధ్యయన ప్రదేశాలలో గమనించబడ్డాయి. ఇది పర్యావరణ వ్యవస్థను బాగా దెబ్బ తీసి, కోతకు చాలా అవకాశం కల్పిస్తుంది మరియు వర్షపు నీటి ద్వారా బయటకు వచ్చే పదార్థాలతో సమీపంలోని ఉన్న నదులు, ప్రవాహాలు మరియు వ్యవసాయ భూములను కలుషితం చేస్తుంది. చాలా గనులలో పర్యావరణ నిర్వహణ లేదు మరియు చేపట్టవలసిన అటవీకరణ కార్యక్రమాలు చాలా తక్కువగా ఉన్నట్లు గనుల వద్ద గమనించబడింది. సేకరించిన పూడిక మట్టిని ఏజెన్సీలు సక్రమంగా నిర్వహించలేదు.

ఐఐఎస్సీ నేల సారాన్ని మెరుగుపరచడానికి సేంద్రియ పదార్థాలతో మట్టిని సుసంపన్నం చేయాలని సిఫార్సు చేసింది. తవ్వకానాంతర గనుల మూసివేత మరియు భూ పునరుద్ధరణ ప్రతిపాదన ప్రకారం ఉండేలా నియంత్రణ సంస్థలు చర్యలు తీసుకోవాలి. అధిక భారం ఉండే మట్టి నిల్వ చేయడానికి సరైన చర్యలు అన్ని గనులలో అమలు చేయాలి.

ఐఐఎస్సీ చేసిన అంచనా సుమారుగా ఉందని మరియు అది ఖనిజాన్ని సేకరించిన ఖచ్చితమైన పరిమాణాన్ని అందించలేకపోయిందని, అందువల్ల ఈ పద్ధతి ఆచరణాత్మకంగా లేదని డీఎమ్జీ బదులిచ్చారు (2023 జూన్). ఇంకా, ఎమ్సీడీఆర్ 2017 యొక్క నియమం 34(ఎ)కి సవరణల ప్రకారం, పెద్ద తరహా ఖనిజ లీజుల యొక్క డ్రోన్ సర్వే (ఏప్రిల్ లేదా మే) ను లీజుదారు నిర్వహించి, సర్వే నివేదికను ఐబీఎమ్కి ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీకి ముందే అందించాలి. నాలుగు[137] కేసులకు సంబంధించి ఆడిట్ ద్వారా గమనించిన వాస్తవ మరియు అంచనా సేకరించిన పరిమాణాల మధ్య వ్యత్యాసం కేవలం 1.10 శాతం మాత్రమే అని శాఖ పేర్కొంది.

ఇంకా శాఖ సేకరించిన పరిమాణాన్ని అంచనా వేయడానికి సాంకేతిక సలహాదారు ఉపయోగించే పద్ధతి నిబంధనలలో సూచించబడలేదు మరియు సిఫార్సు చేసిన చర్యలు అవలంబించకపోవచ్చని తెలిపింది (2023 జూలై).

ముగింపు సమావేశం (2024 మార్చి) సందర్భంగా, సలహాదారు (ఐఐఎస్సీ) ద్వారా కనుగొనబడిన ఫలితాలు మరియు పద్ధతి ధ్రువీకరించబడుతుందని మరియు డేటాలో ఉన్న వ్యత్యాసమునకు వైవిధ్యం కోసం వివరణాత్మక సమాధానం సమర్పించబడుతుందని ప్రభుత్వం పేర్కొంది.

అక్రమ మైనింగ్ పరిస్థితిని అంచనా వేయడానికి సాంకేతిక నిపుణులచే రిమోట్ సెన్సింగ్ అధ్యయనాలు నిర్మాణాత్మక సాధనంగా నమ్మదగినవి అని ఆడిట్ ప్రతిస్పందన. ఈ సందర్భంలో, మైనింగ్ ప్రణాళిక ప్రకారం వెలికితీసిన ఖనిజాల పరిమాణం సుమారుగా ఉందో లేదో పరిశీలించడానికి మరియు అక్రమ మైనింగ్ కార్యకలాపాలను గుర్తించడానికి వీలుగా సేకరించిన సున్నపురాయి ఖనిజాన్ని అంచనా వేయడానికి ఈ అభ్యాసం ఉపయోగపడుతుంది. ఇంకా, శాఖ సాంకేతిక సలహాదారు యొక్క తీర్మానానికి విరుద్ధంగా ఎటువంటి డేటాను సమర్పించలేదు మరియు పరిమాణాన్ని నిర్ధారించడానికి ఉపయోగించబడిన పద్ధతి యొక్క వివరాలు లేదా అది సరైనది కాదనే కారణాలపై వ్యాఖ్యానించలేదు. ఇంకా, గని స్థలంలో సాంకేతిక సలహాదారు గుర్తించిన లోటుకు సంబంధించి శాఖ మౌనంగా ఉంది.

136 అధిక భారం భౌతికంగా, పౌష్టికాహారంగా మరియు సూక్ష్మజీవశాస్త్ర పరంగా క్షీణించిన నివాసం

137 అనుబంధం XXIX (బి) లో క్రమ సంఖ్యలు 2,4,5 మరియు 6

మైనింగ్ లీజుల నుండి సేకరించిన పరిమాణాన్ని గుర్తించడంలో సాంకేతికత చాలా సహాయపడుతుందని మరియు నియంత్రణ, గుర్తింపు, తనిఖీలను అవాంతరాలు లేకుండా చేయవచ్చని చూపించుట ఈ సందర్భ పరిశీలన ద్వారా తెలుపుట ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

***సిఫార్సు 4.3:** అక్రమ మైనింగ్ కార్యకలాపాలను గుర్తించడం కోసం, వెలికితీసిన ఖనిజాల వాస్తవ పరిమాణాన్ని అంచనా వేయడానికి రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలి మరియు నియంత్రణ సంస్థలు ఉత్పత్తి అనంతర గని ఉపసంహరణ మరియు భూ పునరుద్ధరణ కార్యకలాపాలను మైనింగ్ ప్రణాళిక ప్రకారం ఉండేలా చూడాలి.*

(శరత్ చతుర్వేది)
ప్రధాన మహాగణకులు (తనిఖీ)
ఆంధ్రప్రదేశ్

**విజయవాడ**
ది 03 మే 2025

**ధ్రువీకరించడమైనది**

(కె. సంజయ్ మూర్తి)
**భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్**

**కొత్త ఢిల్లీ**
ది 07 మే 2025

# అనుబంధాలు మరియు పదకోశం

పేజీలు 61 – 80

## అనుబంధం I

### (పేరా 2.1.2 మరియు పేజీ నెం.11)

### యూఎన్ఎఫ్‌సీ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా సాధ్యమయ్యే ఇతర ఖనిజ నిల్వల పరిశీలన

| క్రమ సంఖ్య | డీడీఎమ్‌జీ కార్యాలయం | లీజుదారుని పేరు | పరిధి (హెక్టార్లలో) | నిరూపించిన (క్యూబిక్ మీటరు) | సంభావ్యత (క్యూబిక్ మీటరు) | మొత్తం నిల్వ (ఈ+ఎఫ్) (క్యూబిక్ మీటరు) | సంభావ్యత మరియు నిరూపించిన (క్యూబిక్ మీటరు) కాకుండా | గనుల తవ్వకాల ప్రణాళికలో చూపిన ఖనిజ పరిమాణం (క్యూబిక్ మీటరు) |
|---|---|---|---|---|---|---|---|---|
| ఎ | బి | సి | డి | ఇ | ఎఫ్ | జి | హెచ్ | ఐ = జీ+హెచ్ |
| 1. | కర్నూలు | జి.నటరాజన్ | 1.00 | 4,410 | 4,191 | 8,601 | 4,191 | 12,792 |
| 2. | | మెస్సర్స్ ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేట్. లిమిటెడ్. | 2.00 | 12,008 | 5,761 | 17,769 | 5,761 | 23,530 |
| 3. | | మెస్సర్స్ సీటీపీ గ్రానైట్స్ & ఎగుమతులు | 4.60 | 12,89,964 | 2,75,112 | 15,65,076 | 2,97,748 | 18,62,824 |
| 4. | కడప | మెస్సర్స్ గెలాక్సీ ఎంటర్‌ప్రైజెస్ | 5.00 | 1,64,801 | 32,620 | 1,97,421 | 32,620 | 2,30,041 |
